మిస్టర్ స్పీకర్ :— సభనాయకులు సంజీవరెడ్డిగారు, ప్రతిపక్షనాయకులు సుందరయ్యగారు, యితర సభ్యులు వ్యక్తపరిచిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. వాసుదేవనాయక్ గారినభినందిస్తూ 1, 2 విషయాలు చెప్పదలచుకున్నాను. వారితో కలిసిమెలసివుండే అవకాశం యిదివరకు నాకు కలుగలేదు. నేను శాసన సభ్యునిగా వున్నప్పుడు వారుకూడ వుండేవారు. కాని వారితోకలిసే అవకాశం నాకు ఎప్పుడూ కలుగలేదు. కాని, నేను ఒక విధంగా గర్విస్తున్నాను. నేను కర్నూలు జిల్లాకు చెందినవాడను. వారు, వారి పూర్వీకులుకూడ కర్నూలు జిల్లాకు చెందినవారని వింటున్నాము. వారికిప్పటికీ కర్నూలు పట్టణంలో గృహం వున్నట్లు తెలుస్తోంది. వారి పూర్వీకులది ధోన్ తాలూకాఅని, వారికి అక్కడ కొద్ది ఆస్తిపాస్తులుకూడ వున్నట్లున్నాయి. నేనుకూడ కర్నూలు జిల్లాకు చెందిన వాడననే సంతోషంతో వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వారు నా భారాన్ని కొంతవరకు తగ్గిస్తారని ఆశిస్తున్నాను. ఇకమీదట వారు, నేను అన్యోన్యంగా, సన్నిహితంగా కలిసివుండే అవకాశం కల్గింది. నేను వారిని బాగా అర్థంచేసుకోడానికి ప్రయత్నించవచ్చు, వారు నన్ను అర్థంచేసుకోవచ్చు. శాసనసభా సాంప్రదాయాల ప్రకారం వారు తప్పకుండా నిర్వహిస్తారని నేను ఆశిస్తున్నాను. ఈ సభాగౌరవం యింకా ఇనుమడించేలా ప్రవర్తిస్తారనీ, న్యాయదృష్టితో అన్ని పార్టీలవారిని సమానంగా చూస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వాసుదేవ కృష్ణాజీనాయక్ (సుల్తాన్ బజార్) :—అధ్యక్షా, స్వపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకొన్నందుకు నేను నా కృతజ్ఞత వెలిబుచ్చుతున్నాను. నేను ఆంధ్రకు చెందినానా, తెలంగాణాకు చెందినానా, మహారాష్ట్రాకు చెందినానా అని ఒక్క నిమిషంకూడఅనుకోకుండా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఒక వ్యక్తిగా, యీ లెజిస్లేచర్ లోగాని, బయటగాని ఎక్కడ వున్నా, ఆంధ్రుడుగనే భావించుకొంటాను. ఆ అభిమానం నాకు వున్నది. నేను యీ పదవిని స్వీకరించేటప్పుడు నాకు కొంత సందేహంకలిగింది. ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు తెలుగులో జరిపించాలని చెప్పారు. నేను తెలుగు భాషలో అధికారవాణితో, సామరస్యంగా చెప్పడంలో కొంచెం లోపం వుంటుంది. నాలో యీ విషయంలో ఎంత లోపంవున్నా సభ్యులు నాలోట్లుచూడకుండా నా భావాలనే గ్రహించుతారనే ఉద్దేశంతో నేను యీ సాహసం చేస్తున్నాను, ఇంతే గాదు, తమ విజ్ఞానం, experience అన్నీకూడ నాకు కలుగుతాయి, కనుక నేను ఆ ఆశతో అంగీకరించాను. తమ guidance తీసుకొంటాను. నేను యీ August Body యొక్క dignity ని మీ అందరి సహకారంతో కాపాడగలనని ఆశిస్తున్నాను. సభ్యుల అందరి legitimate rights కాపాడడానికి మీరు నాకు శక్తి యివ్వాలి. మీ అందరి సహకారం యివ్వాలని కోరుతూ, నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు కృతజ్ఞత చెబుతూ విరమిస్తున్నాను. జైహింద్.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1962-63 VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XXI—FISHERIES Rs 40,75,800/-

DEMAND No. XXII—ANIMAL HUSBANDRY
Rs. 2,27,25,200/-

DEMAND No XXXVII—FOREST DEPARTMENT
Rs. 1,43,02,000/-

DEMAND No. L-CAPITAL OUT LAY ON FORESTS
Rs. 9,25,000/-

* పశుపోషణ, మత్స్య, పారిశ్రామిక శాఖలమంత్రి (శ్రీ యం. పళ్ళం రాజు) :—అధ్యక్షా, ఈ రోజున నాకు సంబంధించిన మూడు డిమాండులు, అటవీ శాఖ, మత్స్య శాఖ, పశుపోషణ శాఖ విషయంలో సభవారు ఇచ్చిన సలహాలు, వారు ఇచ్చిన విమర్శలను ఆధారం చేసుకుని మాట్లాడనై ఉన్నాను. ముఖ్యంగా అటవీ శాఖను గురించి మాట్లాడడం ప్రతిపక్ష సభ్యులు. స్వప-లు కూడా కొన్ని సూచనలు చేసారు, అందులో ఒక్కరొక్కరిని వేర్వేరుగా జవాబు చెప్తాను. మొదట శ్రీ దాట్లగారు మాట్లాడుతూ అటవీశాఖలో వుండే భూములను అడవి పెంచడానికి అక్కరకురాకపోయినా బలవంతంగా transfer చేసి పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం ప్రాంతంలోని భూములను పేద ప్రజలకు పంచడం లేదని చెప్పారు, అది ఒకప్పుడు political sufferers కు ఇచ్చారు. 1957 లో అందులో కొంచెం మెట్టగావుండే భాగం రివెన్యూడిపార్టుమెంటు exchange చేసి ఒక వెయ్యి ఎకరాలు రాజకీయబాధితులకు ఇవ్వడం జరిగింది. అదిచూచి మరొక రెండువేల ఎకరాలు వేరే క్రుమి cultivation కు కావాలనిచాలా ప్రాంతంలోని భూమిని కోరారు క్రుమి cultivation అంటే మొక్కనుపెంచి రెండు మూడు సంవత్సరాలు

(Mr. Deputy Speaker in the Chair)

వ్యవసాయం చేసుకుని మరల డిపార్టుమెంటుకు ఇవ్వాలనే పద్ధతి కాని అక్కడ మొక్క పెరుగలేదు. ఒక సహకార సంఘం form అయినది. దానిపై పోటీగా మరొక సహకార సంఘం వచ్చింది. రెండూ తగవులాడుతున్నాయి, మొక్క పెంచలేదు. డిపార్టుమెంటు మరల తీసుకోవాలని ప్రయత్నంచేసినది, మరల రెండు సంవత్సరాలు ఇవ్వాలని కోర్టువారు ఆర్డరు ఇచ్చారు. మరొక రెండు సంవత్సరాలు ఇవ్వడం జరిగింది మిగతా భూభాగం తుప్పలతో నిండిఉంది. మత్స్య పరిశ్రమకు పనికివస్తుందని మత్స్య శాఖవారు దానినికోరారు వ్యవసాయానికి లాయకీగా లేకపోవడంవల్ల మత్స్య పరిశ్రమకు transfer చేయాలని ఆలోచిస్తున్నాము. Director of Fisheries వారు చూచిన తరువాత అది ఎందుకు పనికివస్తుందో ఆలోచించబడుతుంది. గంగారెడ్డి గారు మాట్లడుతూ ఫారెస్టు ఏరియాలలో మనరాష్ట్రంలో గత రెండవ ప్రణాళికలో 450 మైళ్ళ రోడ్డు మాత్రమే వేయించారని తెలిపిచ్చారు. ఫారెస్టులలోని రోడ్లను మెయిన్ రోడ్లతో

కలపడానికి feeder road వేయించడానికి ఏర్పాట్లుచేసుకున్నాము. అందుచేత 450 మైళ్లు ఎక్కువగా వేసామని గర్విస్తున్నాము. వచ్చే ప్రణాళికలో తక్కిన భాగాలు కూడా మెయిన్ రోడ్లతో కలపడానికి ప్రయత్నంచేసి తక్కిన 192 మైళ్లు వేస్తామని మనవిచేస్తున్నాను. తరువాత శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుతూ కాఫీస్కీము గురించి మాట్లాడారు. వారు Chairman of the Coffee Board గా వున్నపుడు వారి ప్రోద్బలంతో మన రాష్ట్రంలోని అవకాశాలను బట్టి ఎర్పాటు చేసారు. అందుకు పదికోట్ల రూపాయలు కేంద్రం అప్పు ఇవ్వడానికి ఒప్పుకున్నది. 30 వేల ఎకరాలలో మనం సాగుచేయడానికి పనికివస్తుందని అనుకున్నాము. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు పోడు కల్టివేషన్ గిరిజనులతో మాన్పించ డానికై 400 ఎకరాలు కాఫీతోటలను వేయడానికి వారు ప్రోత్సాహంచేసారు. మనం అంతకు ముందే ఒక వంద ఎకరాలలో నాటడం జరిగింది. గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో మంచి వాతావరణం ఉంది. రెండు monsoons కు అవకాశం ఉంది. ఔన్నత్యం altitude ఉంది, అందుచేత ఈ భూభాగంలో పెంచ డానికి ఒకలక్ష ఎకరాలు ఉంటవి. అయినప్పటికి 30 వేల ఎకరాలకు పదికోట్లు అప్పుగా యిస్తామని కేంద్రప్రభుత్వం కాఫీ బోర్డుద్వారా చెప్పారు. అది మన మందరం ఆమోదించాము. ఆర్థిక మంత్రిగారు, నేను, అప్పటి ముఖ్యమంత్రి గారిని ఒప్పించి కేంద్రంతో correspond చేయించాము, చేసిన తరువాత వారు ఇవ్వ డానికి సిద్ధం అన్నారు. తరువాత విశ్వనాథంగారు ఆ పదవినుంచి విరమించారు. వారి అంత ఉత్సాహవంతులే శ్రీ సీతారామరెడ్డిగారు ఆ పదవిలోనికి రావడం జరిగింది. ఆయనకూడా ఈ స్కీము విషయమై చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఏ కారణము చేతనైనా సెంట్రల్ గవర్నమెంటు అప్పు యివ్వడానికి అవకాశం లేకపోయినా ప్రవేటు పార్టీలతో తోటలను పెంచుదాము, సంవత్సరానికి ఆరు కోట్లు ఆదాయం వస్తుందని ప్రోత్సాహం చేసారు. వారు ఇక్కడకువచ్చి రెండు మూడు మీటింగులు పెట్టారు. తరువాత రిజర్వుబ్యాంకుతో అప్పులు ఇప్పించ డానికై ఏర్పాట్లు చేసారు. ఈ లోపల ప్రపంచంలో కాఫీ మార్కెటు slump కావడం, అందుచేత పదికోట్లు అప్పుతో కాఫీ తోటలు పెంచితే మనం అనుకున్న ఎస్టిమేట్లు ప్రకారం సంవత్సర ఆదాయం ఆరు కోట్లు రాదేమో, అప్పు చెల్లించ లేమేమో అనే భయంతో కొంచెం తటపటాయించాము. ఇప్పుడు మార్కెటు బాగా ఉన్నట్లు తోస్తుంది. అయినప్పటికి 400 ఎకరాలు కాకుండా మరొక 550 ఎకరాలు మనం డిపార్టుమెంటుద్వారా పనిచేస్తున్నాము. మొత్తం 950 ఎకరాలలో మనం రెండు సంవత్సరాలలో నాటుతాము. ఇపుడు కాయలు మూడు సంవత్సరాలలోనే బాగా వస్తున్నట్లు వింటున్నాము. అందుచేత మన ముఖ్యమంత్రిగారికి ముఖ్య స్నేహితులు, బాంధవ్యం గలవారు, నాకు చాలా ముఖ్యులు అయిన సీతారామరెడ్డిగారిద్వారా మరల ప్రయత్నం చేస్తామనిమాత్రం విశ్వనాథం గారికి హామీ ఇస్తున్నాము. రాంగోపాలరెడ్డిగారు మాట్లాడుతూ ఫారెస్టులలో చాలా thefts ఉన్నవి, సరిగ్గా కాపాడడంలేదని మనవిచేస్తారు, అందుకోసమే ఆంధ్రలో విధంగానే అటవీరక్షణకోసం తెలంగాణా ప్రాంతంలో కూడా చాలా ఉద్యోగులను హెచ్చించి ఏర్పాటు చేయాలని ఆలోచనఉంది.

ధనాభావంచేత కొంచెం తడిపటా యిస్తున్నాము, కారణం ఏమంటే—ఆంధ్ర ప్రాంతంలో చూచుకున్నా ప్రతి చోటా ఉద్యోగులను వేయు లంటే మొత్తం పథకానికి 11 లక్షలు కావలసి వస్తుంది, సంవత్సరానికి ఒక కోటి రూపాయలు forest మాత్రం దొంగతనంగా పోతుందని మనవి చేస్తున్నాను. ఈ రోజున పరిస్థితి చూసి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు యిలా చెప్పారు. "Ways and means position బాగా ఉంది. ఇదివరకు 3,45,00,000 రూపాయలు మాత్రమే వస్తూ ఉండేది. ఫారెస్టు డిపార్టుమెంటులో మీరు ఈ బడ్జెటులో 380 లక్షలు తీసుకు వచ్చారు." వచ్చే సంవత్సరంలో కూడా ఏమైనా ధనం తీసుకువచ్చే సూచనలుంటే ఫారెస్టు ప్రొటెక్షన్‌కోసం వారుకూడా సహాయం చేస్తామన్నారు. అందుకోసం ఆవిధముగా ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. శ్రీ విఠల్ రెడ్డిగారు మాట్లాడుతూ ఫారెస్టు కంట్రాక్టర్లందరూ ధనికులు అయిపోతున్నారు వారు మన శాసన సభ్యులను పోషించే పరిస్థితిలో ఉన్నారన్నారు. శాసనసభ్యులు వారి పోషణలోకి వెళ్లడం న్యాయంకాదు. వారి పోషణలోకి వెళ్లవద్దు అని వినయ పూర్వకంగా మనవిచేస్తున్నాను. మల్లారెడ్డిగారు చెబుతూ ఫారెస్టులో మేకలు వగైరాలు తిరుగనీయడం లేదు. వ్యవసాయ పనిముట్లకు ఫారెస్టునుంచి రైతాంగం కలప తీసుకొని వెళ్లడానికి అవకాశం లేదనే పద్ధతిలో మాట్లాడారు. మేకలను వెళ్లనీయకపోవడం మేకలు చిగురు కొరికితే చెట్లు పెరగవనే కారణం చేత ఆ విధనుగా చేశారు. జరుగుతున్న విధానం యిది. ప్రతి గొర్రెల మందను నాలుగు మేకలు—వాటిని లీడర్సు అంటారు—అడవిలోకి తీసుకొని వెళ్లాలి. అందుచేత యిస్తున్నాం. 50 గొర్రెలున్న మందకైనా 200 గొర్రెలున్న మందకైనా నాలుగు మేకలను యిస్తున్నాం. వాటికి యింకొక నాలుగు కలిపి తీసుకొని వెళ్లడం జరుగుతోంది. అందుచేత యించుమించు రూ. 20 లక్షలు ఆదాయం పోతున్నమాట వాస్తవం. ఏ విధముగా మేకలను అడవిలోకి వెళ్లనిచ్చి ఆదాయం చేయడానికి అవకాశముంటుందని చీఫ్ కన్సర్వేటరుగారితో యిదివరకే సంప్రదించాను. వారుకూడా ఆలోచించి నాలుగు సంవత్సరాలు పెరిగిన మొక్కలు కలిగిన భూభాగంలో ఒకవేళ చేయడానికి వీలుంటుందేమో దాని గురించి ఆక్టు సవరించవలసి ఉంటుందేమో ఆలోచిస్తున్నామన్నారు. వారు ఆలోచించిన తరువాత అవకాశం ఉంటే మేకలను కూడా అడవిలోకి వెళ్లడానికి అవకాశం కలుగచేస్తామని మనవిచేస్తున్నాను. శ్రీ కాకుళం జిల్లాలో అడవులు చాల నిర్మూలం అవుతున్నాయని అక్కడనుంచి వచ్చిన గౌరవసభ్యులు చెప్పారు. శ్రీ కాకుళం జిల్లా శాసన సభ్యులను అభినందించాలి. కారణం ఏమంటే తక్కిన ప్రాంతముల కంటె ఫారెస్టులో ఏమాత్రం అవకతవకలు జరిగినప్పటికీ వెంటనే ప్రభుత్వ దృష్టికి C.C.F. దృష్టికి తీసుకువస్తున్నారు. దొంగతనాలు అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారి సలహాల ప్రకారంగా నడవదలచుకున్నాం. వారి సందేహం ఏమంటే దూడలను మేపుకోవడానికి అడవులలోనికి రానివ్వటం లేదని. అది పాలసీకాదు. అన్ని అడవులలోను పశువులను మేపడానికి అవకాశం యిచ్చారు. ఒక దూడకు రూ. 0–4–0 చీటి యిచ్చి రెండు

మాసాలు మూడుమాసాలో నాలుగుమాసాలో మేపుకొనడానికి అవకాశం యిస్తున్నారు. ఎందుకోసం శ్రీకాకుళం జిల్లాలో అమలుజరపడం లేదో తెలియదు. అది జరగడానికి ఏర్పాటు జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఫారెస్టు అయిన తరువాత యిక మత్స్యశాఖ గురించి కొంత ప్రసంగిస్తాను, అధ్యక్షా, శ్రీ దాట్లవారు మాటలాడుతూ కోఆపరేటివు సొసైటీలద్వారా చేపలను ఎగుమతులు చేయించడం లేదన్నారు. కోఆపరేటివు సొసైటీలకు చెరువులను యివ్వడం లేదన్నారు. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో జరుగుచున్నది. ప్రతిగ్రామంలో ఆకు మడి పెంచడానికి చెరువులుంటాయి. గ్రామంలో అందరికీ వ్యవసాయానికి అనుకూలమైన పెద్దచెరువులు ఉంటాయి. అందుచేత 40 మైళ్ల దూరంలో 30 మైళ్ల దూరంలో ఉన్నవారు సొసైటీగా form అయి కోఆపరేటివు డిపార్టు మెంటును ఆశ్రయించి రిజిస్టరు చేయించుకుంటారు. వారు వచ్చి ఏదో ఒక రాత్రి చేపలు పట్టుకొనడానికి చెరువులో నీరంతా కొట్టేస్తారు. అందువేత ఫిబ్రవరినుంచి పశువులు త్రాగడానికి నీరులేని అనవకాశ పరిస్థితి ఏర్పడుతూ ఉంటుంది. అందు చేత ఆ చెరువులన్నీ గ్రామస్థుల పంచాయతులకుగాని లేక పాత గ్రామంలో ఉండే పంచాయతీకిగాని యిచ్చేఏర్పాటు చేస్తున్నారు. అదేకాకుండా ఒక సంవత్సరం అయినట్లయితే పెద్దలోతు చెరువులున్నట్లయితే ఆ చెరువులో నీరు పడడానికి అవకాశం లేకపోతే ఆ సంవత్సరం నష్టంవస్తుంది అనేకారణంచేత వారుచెప్పినట్లున్నారు. మూడు సంవత్సరాలు అయిన విషయంలో యిదివరకే G. O. issue చేయబడినది అందుచేత మూడు సంవత్సరాల గడువుతోనే పాట ప్రారంభించి ఏర్పాటు చేస్తున్నామని మనవి చేస్తున్నాను. వారు చెప్పడంలో కొల్లేరులో ఉండే చేపలన్నీకూడా లారీలు లేక ఎగుమతి కావడం లేదన్నారు. కొల్లేరులో అంత చేప పడడంలేదు. ఒకలారీకికూడా పూర్తిగా అవకాశం లేదని వారు తెలుసుకోవలసినదని కోరుతున్నాను.

శ్రీ యస్. ఆర్. దాట్ల (అత్తిలి):—అధ్యక్షా, నేను చెప్పింది రోడ్డు అసలు బాగులేదని, ఆరోడ్డు మరమ్మతు చేయించాలని, లారీలు సరిగా పోవడం లేదనికాదు

శ్రీ యం. పళ్లంరాజు:—అది ఫారెస్టురోడ్డుకాదు. అది జనరల్ రోడ్డు. ఫారెస్టురోడ్డు వేసేది పల్లెగ్రామాల వారందరికే ఉపయోగపడేది క్రిందటి సంవత్సరం 16 లక్షలతో యీ సంవ్సరం 11 లక్షలతో రోడ్లు వేస్తున్నారు.

శ్రీ యస్. ఆర్. దాట్ల:—పల్లెల అవసరంగురించే చెప్పాను.

శ్రీ యం. పళ్లంరాజు:—I am not yielding, Sir. మత్స్య సంపదగురించి శ్రీ ఏసుపాదంగారుకూడా మాటలాడారు. వారుకూడా యివేచెప్పారు. శ్రీ గౌతులచ్చన్నగారు ఒకప్పుడు మత్స్యపరిశ్రమ శాఖామాత్యులుగా ఉన్నప్పటికీ ఆ విషయాలను కొన్ని మరచినట్లున్నారు.

నైలాను నూలు వల్లె వారికి అక్కర లేకపోయినా బలవంతంగా యిస్తున్నా రన్నారు. క్రిందటి సంవత్సరం ఆరువేల పౌనులు మాత్రమే యివ్వగలిగాము. ఈ సంవత్సరం 17 వేల పౌనులు యిచ్చాము. వచ్చే సంవత్సరం డిమాండును మీట్ కాని పరిస్థితిలో 30 వేలు పౌనులు సంపాదించాలని ప్రయత్నం చేస్తున్నాం. ప్రతి జిల్లాలోను నైలాన్ వలల కోసం వత్తిడి ఎక్కువగా ఉన్నది. మొన్న నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు ఈ శాఖకు సంబంధించిన మంత్రి శ్రీ పాటిల్ గారితో, తరువాత ఫైనాన్సు మినిస్టరు గారితో మాట్లాడితే, "మీ చేపల ఎగుమతివల్ల ఎంత foreign exchange సంపాదిస్తున్నామో case ను make out చేస్తే తరువాత తెచ్చు కోవడానికి అవకాశం యిస్తాం లేకపోతే ఒక పౌను నూలు కూడా దిగుమతి చేయడానికి అవకాశంలేదు" అని చెప్పారు. డైరక్టరుగారు ఒక నోటు పంపించారు. దాదాపు 15 లక్షల రూపాయలు exchange చేపలవల్ల యిస్తున్నాం అందుచేత లభిస్తుందని అనుకుంటున్నాం. అందుచేత వల్లెయులు అక్కరలేదన్నా వారి నెత్తి మీద వేస్తున్నామన్నది సరికాదు. ఇదివరకు వేయి పౌనులు యిచ్చే చోట 1500 పౌనులు యివ్వవలసినదిగా డైరక్టరు గారి పైన ఒత్తిడి చేస్తున్నారు. ఆవిధంగా ఆ జిల్లాలో వేయి పౌనులు యిస్తున్నప్పటికీ సరిపోని పరిస్థితులలో నైలాను డిమాండు ఉందని మనవి చేస్తున్నాను. అర్ధ్యాహ్నా చేపల విషయములో శ్రీ గంగిసెట్టి గారు మాటలాడుతూ యింకా యివ్వాలన్నారు. కోఆపరేటివ్స్ ద్వారా ఏర్పాటు చేయాలన్నారు. శ్రీ గౌతు లచ్చన్న గారు కూడా ఫిషరీ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. డైరక్టరు యీమధ్యనే రెండు లక్షల కేపిటల్‌లో రెండు మూడు చోట్ల రిజిస్టరు చేశారు కోఆపరేటివ్ డిపార్టుమెంటులో యిదివరకు రిజిస్ట్రేషను అధికారాలుండేవి. తరువాత కాన్ఫ రెన్సులో వారితో ఒప్పించి ఏ శాఖకు సంబంధించిన ఆ శాఖ యజమాని రిజిస్టరు చేస్తే వారు ఆ వృత్తిలోని వారై ఉన్నారో లేదో తెలుస్తుంది అనే కారణంచేత డైరెక్టరుకు రిజిస్ట్రేషను పవర్సు ట్రాన్స్‌ఫర్ చేయబడినవి. లక్షల పెట్టుబడితో ఉన్న చిన్నసొసైటీలు ఒక ఫెడరేషనుగా form అయి deep sea fishing నిమిత్తం foreign collaboration కోసం ప్రయత్నం చేస్తున్నారు.

డైరక్టరుగారు పనిచేస్తున్నారు. శ్రీ పి.వి.జి. రాజుగారి ద్వారాకొంతమంది అమెరికన్స్ వస్తున్నారు. Deep sea fishing కు కూడ collaboration ఏర్పాటు చేస్తున్నామని మనవిచేస్తున్నాను. చేపల storage కోసము cold storage plantను ఏర్పాటు చేసుకొన్నాము. ఎగుమతికోసము ఒక van కు order చేసివున్నాము. కాని అది చేసినట్లయితే గిట్టదేమో అనే అనుమానము వున్నది. Experimental గా ఒక van తెప్పించాలని order చేసి వున్నాము. తరువాత కోళ్ళను గురించి, పశుగణాభివృద్ధిని గురించి మాట్లాడినారు. Poultry Development ఎందుకు అని దాట్ల సూర్యనారాయణరాజు గారు మాట్లాడుతూ అన్నారు. ఇది అంతా నష్టము ఈ సంవత్సరములో ఒక చోట 10 లక్షలు, ఒక చోట 5 లక్షలు ఖర్చు పెట్టారు అని మనవిచేశారు. Recurring expenditure meet కావలసివున్నది. దానివల్ల

నష్టం లేదని మనవిచేస్తున్నాను. కారణమేమంటే West Godavari లోని ఏలూరు రైల్వేస్టేషను నుంచి కలకత్తాకు 25 లక్షల రూపాయల విలువగల బాతుగుడ్లు ఎగుమతి అవుతున్నవి. బొంబాయికి 20 లక్షల రూపాయల విలువగల బాతు గుడ్లు ఎగుమతి అవుతున్నవి. మనరాష్ట్రములో ఎక్కువగా బాతుగుడ్లు ఉపయోగించరు. అలాంటప్పుడు బాతుగుడ్లు ఎందుకు అని సందేహము రావచ్చు. దానివల్ల ఆంధ్రదేశానికి సొమ్ము వస్తోందని మనవిచేస్తున్నాను. పాలకేంద్రాలను గురించి మాట్లాడుతూ dairy farm వల్ల ఏమిలాభము, పెదవేగిలో 1,500 ఎకరాలలో farm పెట్టవలసి వచ్చింది. ఏమిలాభము అని దాట్లవారే కాబోలు ప్రశ్నించారు. నిరుడే ఆ farm ఏర్పాటుచేయబడినది. ప్రస్తుతము 400 పశువులుమాత్రమే ఉన్నవి. క్రమేపి 1000 పశువులు కానున్నవి. పెద్ద farms ను ఏర్పాటుచేసి, సరియైన breed ను రైతాంగానికి supply చేయవలసిన అవసరము వున్నది. రామగోపాల్ గారు మాట్లాడుతూ మాంసకృత్తుల ఆహారము కావాలి; సరిగా సప్లై అవుతున్నదా అని అడిగారు. అవుతున్నవనే అనుకొంటున్నాము. ప్రజల demand ను meet కాలేని పరిస్థితులలో కోళ్లను పెంచడము జరుగుతున్నది. ఇతర దేశాలవారు వచ్చి చెపుతున్నారు అంటే వారియొక్క breed ను ఇక్కడ introduce చేయాలని కాబట్టి వారిదే మంచిదని చెపుతున్నారు. అమెరికానుంచి experts వచ్చినా, ఇంకొకచోటనుంచి ఎవరు వచ్చినా మన State exchequer నుంచి ఒక్క దమ్మిడీ కూడ ఖర్చుకావడంలేదని మనవిచేస్తున్నాను. దామోదరరెడ్డిగారు మాట్లాడుతూ హైదరబాదు 30 మైళ్ల radius లో milk supply ని ఇంకా హెచ్చించాలని అన్నారు. హెచ్చించడానికే ప్రయత్నము చేస్తున్నాము. ఎక్కువదూరమునుంచి పాలు తీసుకొనిరావడములో handling బాగా లేకపోతే పాడైపోతాయేమో అనే భయం వున్నది. Department వారు sterilise చేసిన పాత్రలు ఇచ్చినప్పటికి మరల పాలవాళ్లు ఉప్పునీటితో కడిగి పాలు పోయడమువల్ల పాలు పాడైపోతున్నవి. Scientific method అలవాటు అయ్యేవరకు కొంచెము శ్రమపడుతుంది. అది అలవాటు అయినతరువాత 30 మైళ్ల విస్తీర్ణము supply చేయడానికి ప్రయత్నముచేస్తాము. గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ milk scheme పెట్టారు, పాలఖరీదు ఎక్కువయిపోయింది అని అన్నారు. వారు consumer producer కు ఖరీదు కావాలి. వారి జిల్లాలో శేరు రు. 0-8-0 లకు అమ్ముతున్నారు.

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య:—ఒకరూపాయిచొప్పున అమ్ముతున్నారు.

శ్రీ యం. పళ్లంరాజు:— అయితే బాధపడ నక్కరలేదు. అక్కడున్న పాల సప్లై సొసైటీవారు Directorate తో Contract కు enter కాదలచుకొన్నారు. వారు 9 అణాల చొప్పున కోరారు. 9½ అణాల చొప్పున ఇస్తాము అని అన్నాము. శేరు 9½ అణాలకు బెజవాడలో పాలు దొరుకుతున్నవని మనవిచేసుకొంటున్నాను. 9½ అణాలకు పాలు సరఫరా చేయడానికి డిపార్టుమెంటువారితో Contract కు enter కానున్నారని మనవిచేస్తున్నాను.

(*Mr. Speaker in the Chair*)

తరువాత ఆబోతుల విషయము మాట్లాడినారు. Climate కు సరిపోని చోట్ల పోతుగా పనికిరాదనే కారణముచేత artificial insemination introduce చేయడము జరుగుతోంది. జెర్సీ బుల్సు ఇతర దేశాలనుంచి ఇక్కడకు వచ్చినట్లయితే ఈ climate కు acclamatise కాక సరియైన పరిస్థితిలో వుండవు అనే కారణముచే artificial insemination పెట్టుకొన్నాము. Blocks కు ఇచ్చిన ఆబోతులను దుక్కుకు ఉపయోగిస్తున్నారని అన్నారు. వారు చెప్పిన స్థలాలకు Animal Husbandry శాఖ Director గారు Telegrams పంపించారు. ఇటువంటిది ఏమీ జరగడము లేదని మనవిచేస్తున్నాను. భద్రాచలం మెంబరుగారు forests విషయములో మాట్లాడుతూ కూలి ఎక్కువగా ముట్టడములేదని, complaint చేసుకోడానికి పెద్ద ఆఫీసర్సు దూరముగా వున్నారని అన్నారు. మునుపు forests divisions ను ఏర్పాటు చేయడములో ఆ ప్రాంతంలో నివాస యోగ్యముగా వుండకపోవుటచే పట్టణాలలో ఏర్పాటుచేయడము అయినది. రాజమండ్రిలో వున్న డివిజనును భద్రాచలం మార్చడానికి, ఆఫీసు భవనాలు నిర్మించడము అయినది. విజయనగరం ఫారెస్టు ఏరియాలోకి division మార్చాలి అని అంటే విజయనగరం సభ్యులు protest చేస్తున్నారు. 40, 50 మైళ్ళ దూరములో పెద్ద ఆఫీసర్లు వున్నట్లయితే చిన్న ఆఫీసర్సు కార్మికులకు సరియైన కూలి ఇవ్వక ఇబ్బందులు జరుగుతాయని మార్పుచేస్తున్నాము అని మనవిచేస్తున్నాను. సకాలములో కూలి ముట్టడానికి ఏర్పాటు జరుగుతోందని మనవిచేస్తున్నాను. చేపల పని వారికి బోట్లు సక్రమంగా ఖర్చు కావాటంలేదని కొంతమంది సభ్యులు చెప్పారు. వారికి తేలికగా వుండే వుడ్ కావాలి. ఆ కర్ర దొరికే ఏర్పాట్లు ఫారెస్ట్ డిపార్టుమెంటువారు చేస్తున్నారు. వారి ద్వారా సప్లయి చేస్తున్నాము. ఇంకా అది బరువుగా వుంటే వారు చెప్పిన చోట కొనటానికి రసీదు చూపే అవసరం లేకుండానే అఫీసర్ వారితో వెళ్లి కొనటానికి ఏర్పాట్లు చేస్తున్నాము. దానికోసం అప్పుగా తీసుకొని వారి వినియోగార్థం వుంచటానికి మాత్రమే ఈ ఏర్పాటు చేస్తున్నాము. కావాలంటే ఆవిధంగా 200 రూపాయలు ఇస్తున్నాము. మెకనైజ్డ్ బోట్స్ విషయంలో ఇదివరకు ఎక్స్ఛేంజ్ వున్నప్పుడు నావిగేషన్ ఇంజన్స్ వారికి సప్లయి అయినవి. ఇప్పుడు ఇంజన్స్ ఇంపోర్ట్ చాలా కష్టం కావటంచేత మన డైరెక్టర్ గారిని పంపించి ఈ సంవత్సరానికి 41 సాధించుకోగల్గాము. ఒక్కొక్క మెకనైజ్డ్ బోట్ వల్ల రోజు కొక్కంటికి 200 రూపాయల ఆదాయం వస్తున్నది. కాని వారు ఇప్పుడు మెకనైజ్డ్ బోట్స్ అడగటంలేదు. నైలాన్ నెట్స్ ఇవ్వమని అడుగుతున్నారు. అవి ఇస్తే 50 రూపాయలు వచ్చేది 100 రూపాయల వరకు వస్తుంది. అందుచేత వాటికి డిమాండు ఎక్కువగా వుంది. నైలాన్ ఫిలమెంట్ ఫ్యాక్టరి బొంబాయిలో పెట్టిస్తామని మొరార్జిదేశాయ్‌గారు చెప్పారు. ఇక్కడ మనకు ఫిలమెంట్ సప్లయిచేస్తే యారన్‌గా వడుకోవటానికి 2 లక్షలతో ఒక ఫ్యాక్టరి ఇస్తామని అన్నారు, దానికోసం మనకు వచ్చే డాలర్ ఎరనింగ్

కెపాసిటి, అన్నీ మేకొాట్ చేసుకొని మనకు రావలసిన ఎక్స్ఛేంజ్ ఇస్తామంటున్నారు, దానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ ఫారెస్టు డిపార్టుమెంటు ద్వారా సంవత్సరానికి 50 లక్షల రూపాయల అభివృద్ధి రాబడిని చూపించగలమనే ఆశ వున్నది. క్రిందటి సంవత్సరం 25 లక్షలని ఎస్టిమేషన్స్ వేసుకొంటే 61 లక్షలు వచ్చింది. ఈ సంవత్సరం బడ్జెటులో 3 కోట్ల 45 లక్షలు వేసుకొన్నాము. నిరుడు వచ్చిన అంచనాల మీద 86 లక్షలు వచ్చి యింకా 30 లక్షలు రావలసి వున్నది. అందుచేత అటవీ సంరక్షణ జాగ్రత్తగా చేయాలని అనుకొంటున్నాము. సభ్యులు కూడ ముందుకు వచ్చి సహకరిస్తారని నమ్ముతున్నాను. గౌరవసభ్యులు ఏ విధమైన అభ్యంతరములు పెట్టకుండా ఈ మూడు డిమాండులను ఏకగ్రీవంగా ఆమోదించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—గుంటూరులో పాలు 9 అణాలకు ఇప్పిస్తున్నారని మంత్రిగారు చెప్పారు. అది ఈ జన్మలోకాదు. ఎవరో పొరబాటుగా పంపించి వుంటారు. రూపాయకి తక్కువగా గుంటూరులో కన్స్యూమర్ కు పాలు దొరకటం లేదు. ఆ స్టేట్ మెంట్ తప్పనుకొంటాను.

శ్రీ యం. పళ్లంరాజు:— స్టేట్ మెంటు తప్పుకాదండి. మిల్క్ ఎసోసియేషన్ వారు 50 నయాపైసలు చాలా తక్కువ. అయినప్పటికి వారు రు. 0-9-6 చాలునని చెప్పారు. అప్పుడు డైరెక్టర్ గారు వున్నారు. కలెక్టర్ గారు వున్నారు. గుంటూరు పట్టణం నుండి 2 కోట్ల రూపాయల విలువగల్గిన నెయ్యి ఇతర ప్రాంతాలకు ఎగుమతి కావటంవల్ల అక్కడ గిరాకి వుండివుండవచ్చు. నవంబర్ మొదలు డిసెంబర్ చివరి వరకు మిల్క్ ఎయిడ్ ఎక్కువగా వుంటుంది. తరువాత డార్క్ సీజన్స్ వుంటాయి. రెంటిని సమన్వయం చేసుకోవాలి. మిల్క్ ప్రాజెక్టు ఆఫీసర్ ఇక్కడ వున్నారు. కావలసివస్తే కలెక్టర్ ను, మిల్క్ ప్రాజెక్టు ఆఫీసర్ ను కలుసుకొని చెక్ చేసుకోవలసినదని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. రాంగోపాలరెడ్డి (మైడారం):— ఒక కోటి రూపాయల కట్టె ప్రతి సంవత్సరము ఫారెస్ట్ నుండి దొంగతనం జరుగుతున్నదని, దానిని కాపాడటానికి 11 లక్షలు ఖర్చు అవుతుందని, అంత ఖర్చు పెట్టే స్థితిలో డిపార్టుమెంటు లేదని చెప్పారు. నేననేది స్టాఫ్ సరిగా పని చేయటంలేదని. సీనియర్ ఆఫీసర్స్ యొక్క డైరీస్ తెప్పించి చూస్తే తెలుస్తుంది. ఎవరెవరు ఏ ఏ ప్రాంతాలకు వెళ్లారో టేబుల్ మీద పెట్టిస్తారా ?

శ్రీ యం. పళ్లంరాజు:- తెలంగాణాలో 15 కూప్స్ఉన్నాయి. ఆ 15 కూప్స్కు కావలసిన స్టాఫ్ లేదు. ఏ కూప్ లో ఏ చెట్టును కొట్టాలో మార్కింగ్ డిపార్టుమెంటు ఆఫీసర్ చేయాలి. కాని కంట్రాక్టర్ కు పాటపెట్టి ఆ మార్కింగ్ చేసేపనిఇవ్వటంవల్ల అతడు 10 రూపాయలలో ఎంతో తీసుకొని మార్కింగ్ చేస్తాడు. అందువల్ల డిపార్టుమెంటుకు దొంగతనము జరిగినదో లేదో తెలియటం లేదు. మార్క్ చేసి వుండటంవల్ల కేస్ నిలవటంలేదు. ఆంధ్రలో మాదిరి కన్సర్వేటివ్ రేంజర్స్కు

హేమర్ మార్కింగ్ అధికారం ఇచ్చినట్లయితే ఇప్పుడు వున్న స్టాఫ్ సరిపోదు. కాబట్టి వారి క్రింద వుండే తాబేదార్లను వేస్తే 11 లక్షలు అవుతుందని ఎస్టిమేషన్స్ వేశారు. దానివల్ల దొంగతనాలు లేకుండా స్ట్రైటెన్ అవుతుందని మనవి చేస్తున్నాము.

శ్రీ మహమద్ తహసిల్ (భద్రాచలం):—అప్పర్ గోదావరి డివిజన్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీస్ రాజమండ్రిలో వుంది. బిల్డింగ్స్ భద్రాచలంలో తయారైనాయి. కాని అక్కడ నుండి మార్చటంలేదు. ఒక్క మంచి నీటి బావి లేదనే కారణంతో రెండు సంవత్సరాల నుండి అలా మార్చకుండా వుంచారు. అరఘర్లాంగులో మంచి నీరు దొరకుతుంది కనుక వెంటనే మార్చటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ యం. పళ్లంరాజు:— అందుచేతనే భవనాలు నిర్మించటం జరిగింది. ఆగస్టులో పోస్ట్ అవుతారని మనవి చేస్తున్నాను.

DEMAND—XXI—FISHERIES Rs. 40,75,800

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 40,75,800 for Fisheries by Rs. 100

రాష్ట్రములోని బెస్తవారి సహకార సంఘములకు, కేంద్ర బ్యాంకుల నుండి ఆర్థిక సహాయము ఇప్పించకపోవుచున్నందులకు ప్రభుత్వ విధానమును నిరశించుటకు.

To reduce the allotment of Rs. 40,75,800 for Fisheries by Rs. 100

రాష్ట్రములోని చెరువులలోని చాపల వేలమువల్ల వచ్చు వరుంబడిలో పంచాయతీలకు రావలసిన వాటాలను గత పది సంవత్సరములుగా ఇవ్వకుండా జాప్యము చేస్తూయున్న ప్రభుత్వ విధానమును నిరశించుటకు.

To reduce the allotment of Rs. 40,75,800 for Fisheries by Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరుతాలూకా, ఇడవలూరు గ్రామము బెస్తవారి సహకార సంఘమువారికి న్యాయముగా రావలసిన రూ. 1,842 లు రిఫండ్ ఇవ్వక నిరాకరించుతూ, సదరు పరపతి సంఘము సభ్యులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తూ, పరపతి సంఘములకు ప్రభుత్వ సహాయము విరివిగా లభించుచున్నదని చెప్పుకున్న ప్రభుత్వ విధానమును నిరశించుటకు.

The cut motions were negatived.

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 40,75,800 for Fisheries by Rs. 100

రాష్ట్రవ్యాపితంగా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల నెలకొల్పి వేలంవేయు పద్ధతికి స్వస్తి చెప్పుటలో ప్రభుత్వం విఫలత జెందినందులకు చర్చించుటకుగాను.

The cut motion was negatived

DEMAND—XXII-ANIMAL HUSBANDARY-Rs. 2,27,25,200

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 2,27,25,200 for Animal Husbandry by Rs. 100

To criticise the Government for not taking adequate steps to safeguard the wild animals and birds in Andhra State.

The cut motion was negatived.

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 2,27,25,200 for Animal Husbandry by Rs. 100

To improve the conditions and breeding methods of animals in the state on cheaper methods.

The cut motion was negatived.

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 2,27,25,200 for Animal Husbandry by Rs. 100

రెండవ పంచవర్ష ప్రణాళికలో పశువైద్యులను అధిక సంఖ్యలో తయారు చేయుటకై షార్టు టరమ్ కోర్సు ప్రారంభించి (Intermediate Emergency Veterinary Course) ప్రాస్పెక్టస్‌లో సూచించిన హామీలకు దీనిని అమలుజరప నందుకుగాను.

The cut motion was negatived.

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 2,27,25,200 for Animal Husbandry by Rs. 100

నల్లగొండ జిల్లా మూసీ ప్రాజెక్టు ప్రాంతంలో గత రెండు సంవత్సరాలు పశు వైద్యశాలలు ఏర్పాటుచేసి ఈ సంవత్సరం ఏ కారణం లేకుండా ఎత్తివేసిన పరిస్థితులను చర్చించుటకుగాను.

The cut motion was negatived.

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 2,27,25,200 for Animal Husbandry by Rs. 100

రాజేంద్రనగర్ డైరి ఫారము నుండి ఎమ్. ఎల్. ఎ. క్వార్టర్సుకు హైదరాబాదులోని వివిధ బస్తీలందు గల పాల కేంద్రాలకు పాలకుబదులు మిల్క్ పౌడర్ చే తయారు చేయబడిన పాలను సప్లైచేస్తున్నందుకు.

2. డైరీఫారాలపై ప్రభుత్వం పెట్టుచున్న అక్రమ ఖర్చుల గురించి చర్చించుటకుగాను.

3. రాష్ట్రములోని వివిధ ప్రాంతాలందు ప్రభుత్వం ఇస్తున్న ఆబోతు కోడెల, విత్తనపు పోతుల పథకం విఫలమగుట గురించి చర్చించుటకుగాను.

The cut motion was negatived.

DEMAND—XXXVII—FOREST DEPARTMENT Rs. 1,43,0?,000

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

To impress upon the Government to allot the Forest land to the poor Harijan and Vimukta Joti people at Pedavamalipuram and to the Bodanam labour Cooperative Societies Bodanam, Sattenapalli Taluk Guntur District.

The cut motion was negatived.

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

ఖమ్మం జిల్లా బూర్గుపాడు తాలూకా కొండపల్లి గ్రామానికి ఆనుకొని యున్న ఫారెస్టు లైనును దూరంగా జరుపవలెనని ఆ గ్రామస్థులు ఎన్నిసార్లు విన్నవించుకున్ననూ లైనును జరుపుటకు చర్యలు తీసుకొనని ప్రభుత్వ చర్యను చర్చించుటకు.

The cut motion was negatived.

Mr. Speaker:-The question is:

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

For the failure of the Government to implement Communal G.O. pertaining to the appointments and promotion of the scheduled castes, scheduled tribes and other Backward classes in the State in all cadres in the Forest Department.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

అనేక గ్రామములలో సాగుకు లాయకైన ఫారెస్టు బంజరులను పేదలు సాగు చేసుకొనమంటే సదరు భూములను ఫారెస్టునుండి విడగొట్టి పేదలకు సాగుచేసు

కొనుటకు పట్టాలకు యివ్వక, పేదలను భూముల నుండి తొలగించుటకు పూనుకొనుచున్న ప్రభుత్వ విధానమును విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

కొండ పొదులలో (అడవులు) ఎండిపోయిన కట్టె పుల్లలను పేద ప్రజలు వంట చెఱుకుకై తెచ్చుకొనుచుంటే పేదలపై బనాయించుచున్న తప్పుడు కేసులను ప్రభుత్వము అరికట్ట జాలనందుకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా సుళ్లూరు పేట తాలూకా కొత్తపల్లి గ్రామ హరిజనులు ప్రస్తుతము సాగుచేసుకొనుచున్న ఫారెస్టు బంజరును, ఫారెస్టునుండి తొలగించి సదరు భూమిని సదరు హరిజనులను పట్టాకు యివ్వమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా సుళ్లూరుపేట తాలూకా పువ్వుల తోట గ్రామములో షుమారు 100 ఎకరముల సాగుకులాయకి అయిన ఫారెస్టు బంజరును ఫారెస్టు నుండి తొలగించి సదరు భూమిని అచ్చటి హరిజనులకు పట్టాకు మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, రేబాలమజరా నాగాయగుంట టెనెంట్స్ కోఆపరేటివ్ సొసైటీకి అచ్చట సాగుకులాయకైన పవ్వేరు, యిస్కపాళెం, రేబాల గ్రామాలకు చెందిన ఫారెస్టు బంజరు 100 ఎకరములు ఫారెస్టు నుంచి విడగొట్టి సదరు భూమిని సొసైటీకి యిప్పించమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా కోటం బేడు గ్రామములో సాగుకు లాయకి నుండి విడగొట్టి అచ్చట వున్న 80 కుటుంబముల హరిజనులకు సాగుకు యివ్వమని కోరుటకు.

To reduce the allotment of Rs.1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా వెరిమిడి, తెల్లగుంట అను ప్రదేశములోవున్న షుమారు 100 ఎకరముల సాగుకు లాయకి అయిన ఫారెస్టు భూమిని ఫారెస్టు నుండి తొలగించి అచ్చటవున్న షుమారు 80 కుంటుంబముల వెనుకబడిన జాతులకు సాగుకు మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, వెంకటగిరి తాలూకా వడ్డిపల్లి గ్రామములోని (ఓటి చెరువు) (ఎస్. నెం. 29) లో సుమారు 300 యకరములను ఫారెస్టు నుంచి తొలగించి భూమిలేని పేదలకు పట్టాలకు యివ్వమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, తలమంచి మజరేగడి చెలిక సమీపములోవున్న సాగుకు లాయకు అయిన ఫారెస్టు బంజరు సుమారు 50 యకరములు, తలమంచి హరిజనులకు ఇప్పించమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా అమ్మవారి పాళెం గ్రామములోని 24 హరిజన కుటుంబములకు పోగువారి పల్లె గ్రామ సర్వే నెం. 1119 రు లో సుమారు 20 ఎకరముల భూమిని ఫారెస్టు నుండి విడగొట్టి సదరు భూమి సాగుకు యివ్వమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా గుంట గ్రామ సర్వే నెం. 40 రు లో సుమారు 80 ఎకరముల భూమిని అడవి నుండి విడగొట్టి సదరు భూమి అచ్చట వున్న భూమిలేని పేదలకు మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, రాపూరు తాలూకా, చింతలపాళెం గ్రామంలో హరిజనుల మీద పెట్టబడిన ఫారెస్టు బంజరును, ఫారెస్టు నుంచి విడగొట్టి వారికి సాగుకు మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, దగదర్తి గ్రాపు ఫారెస్టులో సాగుకు లాయకైన సుమారు 300 యకరముల భూమిని ఫారెస్టు నుండి విడగొట్టి సదరు భూమిని అచ్చట వున్న పేద హరిజనులకు తదితర యితర పేదలకు సాగు చేసుకొనుటకు మంజూరు చేయమని కోరుటకు.

The cut motions were negatived.

Mr. Speaker.—The question is :

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest Department by Rs. 100

ఖమ్మంజిల్లా అప్పర్ గోదావరి డివిజనులో గిరిజన స్త్రీలు అడవినుండి నెత్తి మోపులు ద్వారా ఎండు కట్టెలు తెచ్చి గ్రామాలలో అమ్ముకొని, వాటి ద్వారా

నాలుగణాలు నుండి ఆరణాలు వరకు డబ్బులతో ఆ రోజుకు సరిపోవు జీవితావసర వస్తువులు మంచినూనె, కిర్సనాయిలు, వుప్పు, మిర్చి కొనుక్కొని జీవించే మరి పై ఫారెస్టు డిపార్టుమెంటువారు కేసులు పెట్టుచూ, వారి జీవితాలను నాశనము చేస్తున్నందుకు.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 1,43,02,000 for Forest department by Rs. 100

To reduce the cost of forest administration.

The cut motion was negatived.

DEMAND—L—CAPITAL OUTLAY ON FORESTS Rs. 9,25,000,

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 9,25,000 for Capital Outlay on Forests by Rs. 100

To express dissatisfaction for the unnecessary expenditure incurred on new plantation in the State without achieving tangible results.

The cut motion was negatived.

Mr. Speaker :—I now put the motions in respect of Demands Nos. XXI, XXII, XXXVII and L to the vote of the House.

The question is :

" That the Government be granted a sum not exceeding Rs. 40,75,800 under Demand No. XXI—Fisheries."

The motion was adopted and the Grant made.

Mr. Speaker :—The question is :

" That the Government be granted a sum not exceeding Rs. 2,27,25,200 under Demand No. XXII—Animal Husbandry."

The motion was adopted and the Grant made.

Mr. Speaker :—The question is :

" That the Government be granted a sum not exceeding Rs. 1,43,02,000 under Demand No. XXXVII—Forest Department."

The motion was adopted and the Grant made.

Mr. Speaker : The question is :

" That the Government be granted a sum not exceeding Rs. 9,25,000 under Demand No. L—Capital Outlay on Forests."

The motion was adopted and the Grant made.

DEMAND No. XVII—EDUCATION—Rs. 22,29,96,000.

* The Minister for Education (*Sri P. V. G. Raju*) :—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 22,29,96,000 under Demand No. XVII—Education."

Mr. Speaker :—Motion moved.

Sri P. V. G. Raju:—With the permission of the Chair, I circulated a speech* of mine in a booklet form which contains some of the salient features regarding the Education Department and its activities during the past and also in regard to some of the proposed activities in the coming year. I don't want to worry the House with the details of the matter in my speech which has been already handed over to the hon. Members. I would just like to say that so far as this Department is concerned we not only deal with educational matters, but we deal with all matters in the sense in which we have to consider the effect of our actions on the various aspects of political, social and economic life of the country. Therefore I would say that we are trying to keep four objectives before our mind when formulating our policy and these 4 objectives, I think would be acceptable to all members of the House. The 4 objectivee are—Creation of national unity, development of national culture, development of a national social consciousness and the creation of national technical ability. These are the four guiding principles under which we are trying to develop the policy of the Education Department. You would notice, Sir, that we have stressed national unity above even national culture. Now this stressing has come about because, although education is today only a State subject really the effects and the impact of education are not only restricted to our own State. While education is a State subject and in effect each State in our opinion has got and can have a different or a separate educational policy, in effect we are all tied together by this concept of national unity and national culture. That means in practical terms for instance that our Universities, although we have control over them, are autonomous; they are linked together under the Inter-University Board; some of the monies coming to Universities are from the University Grants Commission in addition to what we give to them and therefore both from an organisational stand-point as well as from a theoretic stand-point education links itself up with the national organis ational factor. Now these two things, viz., national integration and national culture are there and the creation of national social consciousness of course I am introducing because to-day we have accepted the goal of socialism. When we accept the goal of socialism, we necessarily use not only economic methods for achieving socialism, but we also utilise t.e cultural method for achieving it. Therefore national social consciousness is sought to be created in our community for the first time by our education and I would like to stress this point also because in the past heat of debate in our country and also in the current heat sometimes members are not quite charitable to realise that in India while we deal with majorities in a legislative sense in which a particular political party may be a majority party and another

* Vide appendix.

a minority party, in effect when we go into the community we are dealing with a large minority question all the time—minority as well as majority. For instance we have the religious question—Hindus are much larger in majority than the Muslims, but in effect we are a heterogenous community as you know with various castes, caste interests and groups and so on. Therefore when we are trying to create a cultural consciousness and social consciousness we have to be careful to see that we do not in any manner disrupt the existing attitudes in the minds of the community and disrupt them in such a manner that these minorities cease to co-operate with the majorities and in this lack of co-operation, not merely the educational system but the whole cultural, political, economic and social life of our community would also collapse. Therefore lately there is an awareness in our community that we should treat with minorities in a very liberal manner; we should give educational facilities to all castes, creeds and communities without let or hindrance and we should allow people freedom to educate themselves in their own languages or in their own religions and so on. This is a purely secular attitude; yet at the same time, while we are stressing liberalism in our approach, as I pointed out, for socialism to evolve we require a national consciousness, if I may term it that way-and this national consciousness can only arise if we are able to use our legislatures as an instrument which is accept able to the whole community. The last point I would like to make Sir is national technical ability. By this I mean scientific training. Now if members would pause for a moment I am sure that in the process of the debate also we would analyse this at a later stage, I am only anticipating now—We will find that we are trying to achieve two objectives. At the same time both these objectives are somewhat incompatible to one another. On the one hand we are trying to achieve a cultural revolution and at the same time we are trying to achieve an economic revolution. Both the cultural revolution and economic revolution unfortunately do not quite mix well together these days. The reason is very simple. Culturally speaking the nation because of its unfortunate historical background of having been under the British administration, a foreign domination, for some hundreds of years has only since the last 15 or 16 years been conscious of creating a return to cultural freedom or cultural stability. Now this desire for re-assertion of Indian culture has created the linguistic states, has brought about the creation of development of a new political system, a self-governing political system and so on. But at the same time it is unfortunate and we have to accept it—that in the battle for political freedom we have found that as a nation we have become somewhat scientifically backward—that is an under-statement—we are really very backward scientifically when we compare ourselves with other countries. Now in our educational system we are trying to bring about a universal education, mass education; all classes of people are now becoming educated while previously only the upper castes we might say, the upper classes were educating themselves; to-day the Harijans, the backward communities, the whole population is educating itself, is thirsting for knowledge; but at the same time the capacity to provide this knowledge in an effective and useful manner to the average citizen is a problem. That is why I pointed out that this difficulty between a cultural revolution and economic

revolution is facing us. In our desire to provide universal education, we have to provide universllay useful education also; it is not merely a question of universal education, it is a question of useful education, *i.e.*, people educating themselves because they should be better agriculturists or better engineers, better doctors, better factory workers or better citizens not merely from the stand-point of law and order—after all as you know, Sir, everybody need not be aware of the Indian Penal Code or the Civil Procedure Code to be a good citizen—We need not really know those things at all. But when we are striving for this mass education we have to provide technical know-how to the common citizen and this provision of the technical know-how is our greatest problem to-day in the community and sometimes it must be admitted that Government is at a great disadvantage because of our inability to provide mass technical or scientific knowledge. I admit this and therefore I would just like to point out for the benefit of the House that in the process, if we are really to have a first class educational policy which can carry us into the future we must be able to lay the foundation in the years to come for a national technical ability being created, as I put it. That is a complete, scientifically-oriented educational system should be developed and I feel that,—with the permission of the House of course I am making general remarks—if the support of the House is behind us, behind the Government in its policies, then necessarily I can tell the House with confidence that if we are to progress during the Third Plan period and also in the coming plans, then necessarily we have to make a greater effort for laying stress on technical education than we are doing at the present moment I would just like to say that hon. Members here are essentially conscious of agriculture and the need to develop the agricultural industry and so on. Now this is not wrong but I would like to point out that any investment on education much more than what we are to-day investing, will ultimately pay us. Some of us are under the impression that expenditure on irrigation or expenditure on industry and so on gives us quicker returns than on education. That is not so because if you take the huge investments we are making—of course I am only saying it as a comparison—as on Nagarjunasagar and so on where we have already spent Rs. 51 crores and we are spending another Rs. 100 crores the benefits of such huge projects do not accrue to the State for 15 or 20 years at a time. If we spend a lot of money on education, then necessarily in a shorter period of time, I can assure you, you would have produced the necessary force where with the community could go forward. After all we want to produce a social revolution also I am not a conservative as you know. Here the hon. Members of the Opposition would also agree with me whole-heartedly because this is the basis on which countries like the Soviet Union have gone forward. The revolution was not achieved merely by politicians or by people capturing posts of Government; offices are not important. The real revolution in the Soviet Union or if you go back to the French Revolution in France,—was the policy to translate into concrete terms for the human being the consciousness and therefore in the French Revolution or in the Russian Revolution, it was the mass education that was able to sustain the revolution when it finally came. I do not want to go into a dispute whether we have gone through the revolution

or not. That is a matter of opinion. Even if we have not gone through a revolution, the only way of achieving the objective of the opposition is to have mass education. The quicker the people realise their rights, the quicker we will have both prosperity as well as true culture. Therefore, Sir, with these few words, I place before you our demand and I hope that I will be able to answer the various points that may be raised by the hon. Members, during the course of my reply to the debate.

Sri Ramachandrarao Deshpande :—I beg to move:

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

To discuss how there is a great lack of supervision in matters of university and degree examinations especially in matters of results.

Particularly to bring to the notice of the Government that recently in the M.B.,B.S., results ten students had failed according to the published results. But within a few days they were intimated as having passed although their results were not published.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

To discuss how the Government through its local bodies like the Panchayat Samithis is failing to provide education to the children in their medium of mother tongue till primary stage—Particularly to bring to the notice of the Government that in spite of repeated representations to the Government—no arragnement is being made to provide education to the children speaking Marathi and Kanarese through mother tongue in villages of Narayankhed taluk, Medak district.

Mr. Speaker :—Cut motions moved.

B. Dharma Bhiksham :—I beg to move:

To reduce the allotment of Rs. 22,29,96,000 for Educarion by .. .. Rs. 100

ఖమ్మం, నల్లగొండ, గుంటూరు కళాశాలలో కలిపి విజయపురిలో నాగార్జున విశ్వవిద్యాలయం తెరచుటకై చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

నల్లగొండ జిల్లా పోలిటెక్నిక్ విద్యాలయాన్ని, వ్యవసాయ స్కూలును తెరచకపోవటం గురించి చర్చించుటకు గాను తెలంగాణా ప్రాంతంలో టెక్నికల్ కళాశాలలను తెరుచుటలో విఫలత చెందినందులకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

రాష్ట్ర వ్యాపితంగ విద్యాలయాల్లో విద్యార్థులకు పై తరగతుల్లో ప్రవేశ గ్యారంటీ లేకపోవటంగురించి చర్చించుటకుగాను మెట్రిక్‌లేషన్ పి. యు. సి. పరీక్ష ఫలితాలు యీ సంవత్సరం సంతృప్తికరంగా లేకపోవటంగురించి చర్చించుటకుగాను విద్యాలయాల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్యనుబట్టి అధ్యాపకుల నియామకం చేయుటలో విఫలత పొందిన పరిస్థితిని చర్చించుటకుగాను హైస్కూల్సుఉన్న చోట హాస్టల్సు తప్పని సరిగ పెట్టకపోవటం గురించి, ఉన్నచోట్ల పేద విద్యార్థులకు ఉచిత భోజన వసతి గల్పించుటలో విఫలత చెందినందులకు చర్చించుటకుగాను.

Mr. Speaker:—Cut motions moved.

Sri Kudupudi Satyanarayana: I beg to move:

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

To press for the upgrading of the Government Middle School for girls at Amalapuram, East Godavary district and to open a training school for women at Amalapuram, East Godavari District.

Mr. Speaker:—Cut motion moved:

Sri Jinna Malla Reddy ;— I beg to move :

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

To discuss about school buildings and strength of pupils.

Mr. Speaker:—Cut motion moved :

Sri Swarna Vemayya : — I beg to move :

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా కేంద్రములో ఒక బాలిక కళాశాలను ఏర్పాటు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

To express dissatisfaction for the closing of the elementary school at Annareddipalem, Harijanapalem, Kovur Taluk, Nellore District.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

To urge on Government to sanction equipment to Korimerla High School, Atmakur taluk, Nellore district.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. .. Rs. 100

To urge on Government to open an Elementary School at Jammipalem and Inamadugu village, Kovur taluk, Nellore district.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. Rs. 100

To urge on Government to open a High School at Sangam village, Kovur taluk, Nellore district for the year 1962-63.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. Rs. 100

To urge on Government to open Elementary School at Woodhousepet, hamlet of Tarunavoyi village, Kovur taluk, Nellore district.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. Rs. 100

To express disagreement for the abnormal delay of the Government to accord recognition to Samithi Elementary School at Topugunta village, Atmakur taluk, Nellore district which resulted in closing down the school, after waiting for a period of 9 months.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. Rs. 100

జిల్లాపరిషత్తులునుండి సిఫార్సుతో వచ్చినటువంటి అన్ని ఉన్నత మాధ్యమిక పాఠశాలలను ప్రభుత్వము మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. Rs. 100

శిక్షణపొందిన ఉపాధ్యాయులు నిరుద్యోగముతో ఒకప్రక్కన బాధపడుతూ వుండగా అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతవల్ల విద్యావిధానము కుంటు పడుతున్నప్పటికి ప్రభుత్వము అవసరమైన ప్రతిచోట ఉపాధ్యాయుని నియమించుకోలేని ప్రభుత్వ అసమర్థతను విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. Rs. 100

గ్రామాదులలో వున్న ప్రాథమిక పాఠశాలలయందు హరిజన బాలబాలికల యెడ అంటరానితనం పాటిస్తామంటూ హిందువుల పిల్లలను దూరంలో హరిజన విద్యార్థుల్ని కూర్చోబెట్టి చదువు చెప్పించే అనాగరిక చర్యల్ని అరికట్టలేనందుకు.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. Rs. 100

నెల్లూరు జిల్లాపరిషత్తుచేత శిఫార్సు చేయబడిన అన్ని ఉన్నత, మాధ్యమిక పాఠశాలలను, మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by .. Rs. 100

రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో ఇరవయిమందికి మించి అరవయి మంది పిల్లలున్నప్పటికి ఆ పిల్లలందరికి ఏకోపాధ్యాయుని చేతనే చదువు చెప్పించు ప్రభుత్వ విధానమును విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs. 100

నిర్బంధ ప్రాథమిక విద్య అమలు పరచుటకు పాఠశాలలయందు పేద విద్యార్థి విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పించలేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు

To reduce the allotment of Rs, 22,29,96,000 for Education by Rs, 100

1960 సంవత్సరానికి 7 సంవత్సరములు మొదలు 14 సం.ల వరకు వయస్సుగల పిల్లలందరకు ఉచితంగ చదువుకునే ఏర్పాట్లు చేయమని ప్రభుత్వాన్ని రాజ్యాంగం ఆదేశించింది. కాని ఆ గడువు ఎప్పుడో దాటిపోయింది. ఇప్పట్లో ఆ లక్ష్యము నెరవేరలేదని 6 సం. 11 సం. మధ్యనున్న పిల్లలందరికీ మాత్రమే మూడవ ప్రణాళిక సాంతానికి చదుకునే అవకాశం వుంటుందని చెప్పుచున్న ప్రభుత్వ విధానమును విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs. 100

To impress on the Government not to shift the Nellore Polytechnic to other place.

Mr. Speaker:—Cut motions moved.

Sri Vanka Satyanarayana :— I beg to move.

To reduce the allotment of Rs, 22,29,96,000 for Education by Rs. 100

తణుకు తాలూకా మార్టేరు గ్రామంలోనున్న హైస్కూలు పరిపాలన అసమర్థంగా వుండి విద్యాబోధన కుంటుపడుతున్నప్పటికి ఆ హైస్కూలును ప్రభుత్వం స్వాధీన పరుచుకోనందున.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs. 100

ఫస్ట్ ఫారంలో చేరు వేలాది విద్యార్థులకు హైస్కూళ్ళలో ప్రవేశ అవకాశములు కలుగచేయలేక పోయినందులకు.

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs. 100

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి బ్లాకులో ఉపాధ్యాయులు ఆ బ్లాకు బి. డి. ఒ. అపాయంగా వసూలు చేసిన అదనపు సొమ్ము విషయంలో తమ వ్యతిరేకతను ప్రకటించినందులకు ముమ్మిడి ట్రాన్స్‌ఫర్స్ చేసినందులకు.

Mr. Speaker:--Cut motions moved :

Annual Financial Statement (Budget)
for the year 1962-63:
Voting of Demands for Grants.

Sri Vavilala Gopalakrishnayya:—I beg to move.

To reduce the allolment of Rs. 2,69,96,000 for Education by Rs. 100

to impress upon the Government to start Post Graduate Courses at Guntur College with art ass a beginning.

Mr. Speaker:—Cut motion moved.

Sri Md. Tahseel:—I beg to move:

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs. 100

భద్రాచలం పట్టణములో ప్రభుత్వముచే ఒక కాలేజీని యేర్పాటు చేయుట ద్వారా వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధిలోనికి తీసుకు రావచ్చును అను అభిప్రాయము యీ ప్రభుత్వానికి లేకపోయినందున

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs. 100

ఖమ్మంజిల్లా మాదూరు తాలూకా చంద్రపల్లి గ్రామంలో హయ్యరు ఎలిమింటరీ స్కూలు పెట్టవలసిందిగా మలయప్పన్ కమిటీ రిపోర్టులో వ్రాసినను ఇంతవరకు పెట్టనందుకు

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs 100

ఖమ్మం జిల్లా భద్రాచం తాలూకా బట్టి గ్రామంలో హయ్యర్ ఎలిమంటరీ స్కూలును పెట్టుటద్వారా హరిజన విద్యార్థులకు విద్యాభోధన జరుపుట సులభముగా జరుగునుగాన మలయప్పన్ కమిటీ రిపోర్టులో వున్నదానిని అమలు పర్చనందుకు

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs. 100

ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా వడ్డిగూడెం గ్రామంలో, వి. ఆర్. పురం గ్రామాలనుండి విద్యార్థులు మొదటి ఫారంనుండి కూనవరం హైస్కూలులో చదవనటువంటి మధ్యలోనున్న శభరినదిని దాటుట చాలా కష్టముగా నున్నది గాన వడ్డిగూడెంలో మిడిల్ స్కూలును ఏర్పాటుచేయక విద్యార్థుల తల్లి తండ్రులను అందోళనకు గురిచేస్తున్న ప్రభుత్వ విధానానికి

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs. 100

ఖమ్మం జిల్లా భద్రాచలం తాలూకా కూనవరం గ్రామం౹ో గవర్నమెంటు హైస్కూలు బిల్డింగులేక పోవుటచేత విద్యార్థులు అనేక కష్టములకు గురి అగుచున్నా చూస్తూ వూరకున్నందులకు

To reduce the allotment of Rs. 22,29,96,000 for Education by Rs. 100

ఖమ్మం జిల్లా కొత్తగూడెం కాలరీ పట్టణం 80 వేలకు పైగా జనాభాను 4 హైస్కూళ్లను కలిగియున్ననూ, యీ పట్టణం భద్రాచలం, బూర్గంపాడు యిల్లెందు పట్టణాల్లోని హైస్కూళ్లకు అందుబాటులో వుండుటయే కాక డివిజనల్ హెడ్ క్వార్టరు అయివున్ననూ యీ పట్టణంలో ఉన్నత విద్యకొరకుగాను కాలేజీని నిర్మించుటయందు శ్రద్ధచూపని ప్రభుత్వ చర్యను చర్చించుటకుగాను

Mr. Speaker:—Cut motions moved.

శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు—నేషనల్ యూనిటీ, జాతీయ ఐక్యత, జాతీయ విజ్ఞానం, జాతీయ చైతన్యం, జాతీయ సాంకేతిక శక్తిసామర్థ్యాలు కల్పించటమే విద్యకు ఆశయాలు; ఆ ఆశయాలు సాధించటానికి మా డిపార్టుమెంటు, ప్రభుత్వం కృషి చేస్తుంది—అని చెప్పారు. జాతీయ ఐక్యత, జాతీయ సంస్కృతి, జాతీయ విజ్ఞానము, జాతీయచైతన్యము వీటన్నింటిని సాధించటానికి విద్యయే ముఖ్యసాధనము. విద్య ఒకటే సాధనము కాక పోయినా, విద్యకూడ ప్రధాన సాధనము. అవి ఎట్లా సాధించాలన్న దాంట్లో అభిప్రాయభేధాలు ఉండవచ్చును. ఆ మహదాశయాలను సాధించాలనే ప్రభుత్వముయొక్క అభిలాష మాత్రం సంతోషకరమేగాని, వారు సాగిస్తున్న కార్యకలాపాలు మాత్రం చాల నిరాశాజనకంగా ఉంటున్నవి. గత పదేళ్ల లోను, రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలోను, విద్య ఎంత వరకు అభివృద్ధి చెందింది అన్నది చూస్తే, చాలా నత్తనడకన నడుస్తున్నట్లు బోధపడుతుంది. సామాన్యమైన విద్యకూడ ఎంతవరకు అభివృద్ధి చెందింది అన్నది చూస్తే, చాలా నత్తనడకన నడుస్తున్నట్లు తెలుస్తుంది. ఈ రకంగా వెళితే, మన జనానికి సామాన్య విద్య కల్పించటానికి కూడ కొన్ని శతాబ్దాలు పడుతుందన్నది మంత్రి గారు గుర్తుంచుకోవాలి. ఈ మహదాశయాలు ఉదహరించినంత మాత్రమున లాభం లేదు. వాటిని సాధించటానికి విద్యను ఏ రకంగా అభివృద్ధి చేయాలి అన్నది పరిశీలించి, అందుకు చర్యలు తీసుకోవలసి ఉంటుంది అన్నది వారు గుర్తు పెట్టుకోవాలి. మంత్రిగారు తమ ఉపన్యాసంలో గత సంవత్సరం 21 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే యీ సంవత్సరం 22 కోట్ల రూపాయలు తాము ఖర్చు పెడుతున్నామని చెప్పారు. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో సగటున సంవత్సరానికి 10 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో సగటున 21 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నామని గొప్పగా చెప్పారు. కాని వాస్తవంలో జరుగుతున్న ప్రయోజనా లేమిటి? యూనివర్శిటీ విద్యకుగాని సెకండరీ విద్యకుగాని, ప్రయిమరీ విద్యకుగాని 61-62 లో ఖర్చుపెట్ట దలచుకొన్నటువంటి రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ను, 62-63 లో— మూడవ ప్రణాళిక కాలంలో రెండవ సంవత్సరంలో— ఖర్చు పెట్టదలచుకొన్నటువంటి ఎస్టిమేట్స్‌ను చూసినప్పుడు—కొన్నింటిలో ఖర్చు పడిపోయింది. కొన్నింటిపై ఖర్చు గత సంవత్సరం రీతిగానే ఉంది కొన్నింటిలో కొన్ని లక్షలు మాత్రం అదనంగా ఖర్చు పెట్టబోతున్నారు. కాని— గత సంవత్సరం కన్నా మేము ఘనకార్యాలు సాధించబోతున్నామని గొప్పగా చెప్పుకోగలిగిన రీతిగా మాత్రం యీ బడ్జెటు

లేదు. విశ్వవిద్యాలయాలకు 2 కోట్ల 30 లక్షలు 61-62 బడ్జెటులో రివైజ్డ్ ఎస్టిమేషన్ ప్రకారం ఖర్చు పెట్టాలను కొన్నారు. ఉస్మానియా యూనివర్శిటీకి రిజర్వుఫండ్ క్రింద ఇచ్చినటువంటి 189 లక్షల రూపాయలు నేను దీంట్లో జమ కట్టకుండా మినహాయించి చూస్తే, 2 కోట్ల 30 లక్షలు ఉంది. రేపు 62-63 లో ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టదలచుకొన్నది? ప్రభుత్వం ఇవ్వదలచుకొన్న మూడు కోట్ల చిల్లరలో ఉస్మానియా యూనివర్శిటీకి ఒక కోటి 10 లక్షలు మినహాయిస్తే, 2 కోట్ల చిల్లర మాత్రమే విశ్వవిద్యాలయాలకు—అంటే కాలేజి ఎడ్యుకేషన్‌కు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది. అంటే—61-62 కన్నా, 62-63 లో ఒకటి రెండు లక్షలు తక్కువే యీ విశ్వవిద్యాలయాలకోసం, యీ కాలేజి ఎడ్యుకేషన్ కోసం ఖర్చు పెడుతున్నారుగాని, ఎక్కువ ఖర్చు పెట్టటం లేదు, అదే రీతిగా సెకండరీ విద్యా విషయం చూడండి. నాగరికతగల అన్ని దేశాలలోను ప్రతి స్త్రీ పురుషునికి పదిహేను, పదహారు సంవత్సరాల వయసు వచ్చేటప్పటికి సెకండరీ విద్యా విధానం సంపూర్ణంగా అమలు జరుపుతారు. ప్రతి స్త్రీ పురుషునికి పదిహేను, పదహారు సంవత్సరాల వయసు వచ్చేటప్పటికి సెకండరీ విద్య కలిగిస్తే నే—ఆ విధంగా కలిగించగలిగిన దేశాన్నే నాగరికత కలిగిన దేశ మని చెప్పుకోగలిగిన పరిస్థితి ఉన్నదనేది అందరూ అంగీకరించారు. మన ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రభుత్వం సెకండరీ ఎడ్యుకేషన్‌కు 61-62 రివైజ్డ్ బడ్జెటులో 5 కోట్ల 67 లక్షలు కేటాయిస్తే, అప్పుడు 6 కోట్ల 9 లక్షలు మాత్రమే కేటాయిస్తున్నారు. అంటే—42 లక్షలు మాత్రమే అదనంగా ఖర్చు పెడుతున్నారు. కాబట్టి తాము ఎక్కువగా కేటాయిస్తున్నామని వారు చెప్పటం న్యాయంగా లేదు. కనీసం అక్షరజ్ఞానం కలిగి, స్వయం కృషితో పుస్తకాలు చదువుకొని తెలివితేటలుతో జీవించటానికి; పరిపాలనలో ఏమి జరుగుతున్నదో పత్రికలు చదివి తెలుసుకొన టానికి కావలసిన జ్ఞానం రావటానికి అందరికి 8వ తరగతి వరకు (ప్రాథమిక విద్య) చదువు ఉచితంగా చెబుతామని ప్రభుత్వం ఇది వరకు చెప్పింది. మూడవ పంచవర్ష ప్రణాళికలో అది సాధ్యంకాదు కాబట్టి 11 ఏండ్ల వయస్సు వచ్చిన బాలబాలికల కందరికీ 5 వ తరగతి వరకు విద్య చెబుతూ ఉన్నారు. దానికికూడ ప్రభుత్వం ఖర్చుపెడుతున్న డబ్బు చూసినట్లయితే వారు ఉద్దేశించి నటువంటిది ఆమాత్రం కూడ అమలు జరపలేకపోతారు అని నిస్సందేహంగా చెప్పవచ్చును. రు. 9,27,00,000 61-62 revised budget లో ఉంటే, రు. 9,58,00,000 మాత్రమే 62-63 కు ఖర్చు పెట్టబోతున్నారు. అంటే 31 లక్షలు మాత్రమే అదనంగా ఖర్చుపెట్ట బోతున్నారు. Technical Schools, Special Schools యిటువంటి వాటికి చూసినట్లయితే రు. 2,09,00,000 యిదివరకు ఖర్చుబెడితే యిప్పుడు రు. 2,26,00,000 మాత్రమే ఖర్చు పెడుతున్నారు. ఇంకా అనేక యితర రకాలు చూసినట్లయితే 1961-62 లో రు. 92 లక్షలు ఉంటే, యిప్పుడు 98 లక్షలు ఉన్నది. ఈ Budget లోని కేటాయింపులు, కొన్నిటిలో తగ్గడం, మిగిలినవి నామమాత్రం పెరగడం జరిగింది. ఈ పెరుగుదలకు కార ణాలను Budget లోని వివరాలను చూసినట్లయితే యిప్పుడు ఉన్న ఉద్యోగస్థు లకు, ఉపాధ్యాయులకు కరువుభత్యం అదనంగా పెంచాము కాబట్టి వాటిని

చెల్లించడానికి అదనపు ఖర్చు అవుతున్నది తప్పితే ప్రత్యేకంగా విద్యా విధానాన్ని అభివృద్ధి చేసేదానికోసం, ఎక్కువ Schools పెట్టడానికి గాని, యింకా యితరంగా ఎక్కువ ఖర్చు అయినట్లుగా చెప్పుకోడానికిగాని Budget లో ఏమిలేదు. 80 Middle Schools పెడుతున్నాం అని, 8 Higher Secondary Schools ను పెంచబోతున్నాం అని యిటువంటివి నామమాత్రంగా, మునిగిపోయేవాడు గడ్డిపోచ దొరికినా పట్టుకొని ఊగులాడినట్లుగా ప్రభుత్వం ఏమి చేయకపోయినా 8 High Schools Higher Secondary Schools గా చేయబోతే అదిఒక గొప్ప కార్యంగా చేయబోతున్నాం అని యిటువంటివి చెప్పుకోవడం తప్పితే విద్యా విధానంలో పెద్ద మార్పు ఏమిలేదు. హరిజనులు, గిరిజనులు, యితర వెనుక బడిన తరగతులవారి విద్యా విధానంకోసం ప్రభుత్వం అదనంగా ఖర్చు పెడుతు న్నారా అంటే—1961-62 revised estimates లో దాదాపు రు. 36 లక్షలు కేటాయించడం జరిగింది. ఇప్పుడు కోటి 62 లక్షల రూపాయిలు కేటాయించ బోతున్నారు. అందుచేత 26 27 లక్షలు అదనంగా ఖర్చుపెడుతున్న మాట వాస్తవం. ఎందుకొరకు అదనంగా ఖర్చుపెడుతున్నారని వివరాలు చూసి నట్లయితే కరువుభత్యం పెరిగింది కాబట్టి ఈ అదనపు ఖర్చు దానికి అవుతున్నది తప్పితే యింకొకటి ఏమిలేదని చెప్పినారు. గిరిజనుల సంగతే చూడండి. రు. 15,77,00,600 లు 1961-62 revised estimation అయితే యిప్పుడు రు. 17,23,00,000 లు కేటాయించారు. అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులకు కరువు భత్యం యివ్వబట్టి పెరిగింది అని లెక్కలలో యిచ్చారు, వెనుకబడిన తరగతులవారి విద్యావసతులకోసం యిచ్చినది 3 కోట్ల 75 లక్షలు గత వర్షా యిర అయితేఇప్పుడు 3 కోట్ల 75 లక్షలు. Scheduled Tribes, Scheduled Castes కు రు. 84,49,000 లు యిదివరకు అయితే యిప్పుడు కోటి 6 లక్షలు అన్నారు. ఇదికూడ ప్రధానంగా కరువుభత్యం పెరగడంవల్లనే పెరిగింది అని ఇలాంటి budget......

Sri P. V. R. Gajapathi Raju:—The Hon'ble Member is talking about Scheduled Castes and Scheduled Tribes. They do not relate to my department. When that demand for Social Welfare comes, the Hon'ble Member may say that the provision for Harijans and so on is not so adequate and the answer would be forthcoming from another colleague of mine.

శ్రీ పి. సుందరయ్య:— ఏమైన మంత్రిగారు అంత తేలికగా తప్పించు కొనేదానికోసం—

Sri P. V. G. Raju:— I am not trying to get out of it.

Sri P. Sundarayya:— The Departme nt cannot escape. Department అంత తేలికగా ఈ బాధ్యతను తప్పించుకోవడం సాధ్యంకాదు. డబ్బు ఏ డిపార్టుమెంటు ఖర్చుపెడుతున్నదనేది వేరేసమస్య. విద్యావిధానం అంతా, గిరిజన పాఠశాలలుగాని, హరిజన schools గాని, backward class schools గాని manage చేసేది, Education Department, Director of public Instructions Deputy Inspedor of schools ఇవన్నీ మామూలుగానే

జరుగుతున్నాయి. అది కాదనడానికి ఎలా సాధ్యం అవుతుంది ? ఉన్న వాస్తవం యిది. Education యొక్క check up అంతా Education Department చేస్తున్నది. డబ్బు యితర డిపార్టుమెంటులు యిస్తే యివ్వవచ్చు. ఈ department ద్వారా ఖర్చుపెట్టేది 22 కోట్ల 44 లక్షలు రూపాయలు. గత సంవత్సరం revised budget; యిప్పుడు 22 కోట్ల 30 లక్షలు. కోటి 35 లక్షల రూపాయలు Welfare Department నుంచి revised estimates లో education కు కేటా యిస్తే ఈ సంవత్సరం 1. 61 లక్షలు కేటాయించారు. అంతా కలిపి మొత్తం రు. 23 కోట్ల 50 లక్షలు గతపర్యాయం revised estimates ప్రకారం అయితే యిప్పుడు రు. 24 కోట్లు మాత్రమే ఖర్చుపెడుతున్నారు. మంత్రిగారు జాతీయ ఐక్యత, జాతీయ సంస్కృతి, జాతీయ జాగృతి, జాతీయ శక్తిసామర్థ్యాలు, విజ్ఞానం అన్నప్పుడు; హరిజనులు గిరిజనులు, వెనుకబడిన తరగతులు 100 కి దాదాపు 38, 50 మందికి పైగా ఉన్నప్పుడు వారియొక్క విద్యావిధానాన్ని గురించి నాకు సంబంధంలేదు. అది యింకొక department కు సంబంధం అని, జనాభాలో దాదాపు సగంపైగా ఉన్న హరిజనుల గిరిజనుల, వెనుకబడిన తరగతుల గురించి ఏమిచేయకుండా ఆ department కోటి 31 లక్షలు ఖర్చుపెడుతున్నంత మాత్రాన ఈ జాతీయ ఐక్యత, జాతీయ సంస్కృతి, జాతీయ జాగృతి, జాతీయ శక్తిసామర్థ్యాలు అనేది ఎట్లా సాధ్యం అవుతుంది ? అందుచేత అదికూడ ఈ మంత్రిగారి బాధ్యతే అవుతుందని చెప్పాల్సివస్తుంది. ఏమైనప్పటికి ఆ వివరాల లోకి పోవడంలేదు. Schedule castes and tribes కు సంబంధించి డబ్బు ఈ రీతిగా ఖర్చుపెట్టారు. మంత్రిగారికి నేను యింకొకటికూడ చెపుతాను. కేంద్ర ప్రభుత్వంయొక్క grants అంతా వీటికి సంబంధించి, గిరిజనులకోసమే ఖర్చు పెట్టినది. ఈ రు. 24 కోట్లే కాకుండా మునిసిపాలిటీలు, పంచాయితీలు, జిల్లా బోర్డులు అవి కూడ అదనంగా ఖర్చుపెడుతున్నవి. Government యిచ్చే grants కాకుండా వాళ్ళువేసే పన్నునుంచి ఖర్చుపెడుతున్నవి. Government of India ప్రకటించిన review లో మన ఆంధ్రప్రదేశ్ లో 1958-59 అంచనాల ప్రకారం 5½ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు ఉన్నది. 61-62 లో యింకో 3, 4 కోట్లు అదనంగా ఖర్చుపెట్టారు అని అనుకొన్నప్పటికి, 30 కోట్లు, 34 కోట్లు ఖర్చుపెట్టామని సంతృప్తి పడవచ్చు. ఇదంతా విద్యార్థులదగ్గర వసూలుచేసిన జీతాలతో కలిపి లెక్క. అన్నికలిపి మొత్తం 34 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నామని సంతృప్తిపడితే లాభంలేదు. Review లోనే చెప్పారు. మన జాతీయ ఆదాయంలో 100 కి 2½ నుంచి 3 పాళ్ళు మాత్రమే విద్యకోసం ఖర్చుపెడుతున్నాం. నాగరికతగల దేశాలు 100 కి 6 పాళ్ళు పైగా ఖర్చుపెడుతున్నారు. సోవియట్ యూనియన్ 100 కి 8 పాళ్ళు 10 పాళ్ళు కూడ ఖర్చుపెడుతున్నారని యిందులో వ్రాయడం జరిగింది. ఇది Government of India ప్రకటించినటువంటి Education review. విద్యావిధానంలో డబ్బు ఖర్చుపెడుతున్నామని మంత్రిగారు ఏదోచెప్పారు. 1961-62 సంవత్సరంలో నిర్బంధ ప్రాథమికవిద్య ఆరంభించినాము 1,62,000 విద్యార్థులను ప్రాథమికదశలో చేర్పించినాము 1962-63 లో 1,70,000 మందిని చేర్పిస్తామని చెప్పారు. ఇంకా ఎక్కువకూడ

చేర్పించవచ్చు. నేను కాదనను. కొన్ని లెక్కలు మంత్రిగారిదృష్టికి తీసుకురావడం అవసరం. 51-52 లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమికవిద్య చదువుకుంటున్నవారు 1 వ తరగతినుంచి 5 వ తరగతివరకు, 5 ఏండ్లు నిండి, 11 ఏండ్లు పూర్తి అయిన వారు, 19 లక్షలు 86 వేలమంది ఉన్నట్లుగా ఉజ్జాయింపు లెక్కలు. నేను ప్రభుత్వం ప్రకటించిన వివిధ statistical publications నుంచి కొన్ని అంచనాలు తీసుకొని work out చేస్తే 19 లక్షల 86 వేలు వచ్చినది. 5 ఏండ్లనుంచి 11 ఏండ్లదాకా అని ఎందుకు అంటున్నానంటే—ప్రభుత్వం 6 ఏండ్లు నిండిన తరువాతనే పాఠశాలలో బిడ్డలు ఉన్నట్లు 6 నుంచి 11 ఏండ్లవరకు ఉన్నవాళ్ళనే ఒకటినుంచి 5 వ తరగతి చదువుతున్నట్లుగా లెక్కకట్టి శాతాలు తీస్తారు. అది సరైనదికాదు. ప్రభుత్వంయిచ్చిన లెక్కలనే పరిశీలించండి. మొదటి తరగతిలో అయిదారేళ్ల ఏజ్‌గ్రూప్‌లోవున్న పిల్లలు పదకొండు, పన్నెండు లక్షల వరకు వున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది జనాభాలో రెండున్నర శాతం కంటె ఎక్కువ లేదు. రెండవ తరగతిలోకి వచ్చేప్పటికి అయిదు లక్షల కంటే ఎక్కువగా లేరు. మూడవ తరగతికి వచ్చేప్పటికి ఇంకా తగ్గుతున్నది. అయిదవ తరగతికి వచ్చేప్పటికి, రెండులక్షల మూడువేలమందికంటే ఎక్కువలేదు. ఇలా విడివిడిగా ఆయా సంవత్సరాల వయస్సుగల బాలికాలికలు యింతమంది యీ క్లాసులకు హాజరు అవుతున్నారని ప్రభుత్వం చెప్పాలి. కాని, ప్రభుత్వం అయిదవ ఏడుగలిగిన వారిని కూడా లెక్కలోనికి తీసుకొని అందరినీ కలిపివేసి యింతమంది బడికి హాజరు అవుతున్నారు అని చెప్పడం వలన లెక్కలు సరిపెడితే సరిపెట్ట వచ్చునేమోకాని, వాస్తవం, సరియైన పద్ధతి మాత్రం కావని మనవి చేస్తున్నాను. అయిదు, పదకొండు సంవత్సరాల వయస్సుగల బాలబాలికలు 1951-52 వ సంవత్సరములో 19 లక్షల 86 వేల మంది చదువుకుంటున్నారు. 1955-56 సంవత్సరములో ఆ వయస్సులోని బాలబాలికలు నూటికి 48 మంది మాత్రమే చదువుకుంటున్నారు. 1960-61 లో 29 లక్షల 75 వేల మంది ఒకటి నుండి అయిదవ తరగతి చదువుకుంటున్నారు. ఇవి ప్రభుత్వ లెక్కలు. అంటే నూటికి 55 మంది ఆవిధంగా చదువుకుంటున్నారన్నమాట. అధ్యక్షా, నేను మీకు యీ సందర్భములో ఒక విషయం గుర్తుచేయదలచుకున్నాను. 1942 నుండి 1952 వరకు, 1951 నుండి 1961 వరకు చూస్తే ఆ వయస్సులోని వారు నూటికి 45 మంది మాత్రమే చదువుతున్నారు. పదేళ్లలోను పదమూడు శాతం మాత్రమే పెరిగింది. అదికూడ అయిదవ తరగతివరకు మాత్రమే మనం చూస్తున్నాం. ఈవిధంగా చూస్తే మన బాలబాలికలందరికీ అయిదవతరగతి వరకైనా చదువు చెప్పించగలగడానికి యింకా ఎన్ని దశాబ్దాలు పడుతుందో తమరు వూహించుకొనవచ్చు. నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని ప్రారంభిస్తున్నాం అంటున్నారు. కాని, దానికొరకు ఖర్చు పెడుతున్న విధానం మాత్రం చూస్తే అదేమీ ఆశాజనకంగా లేదు. దీనివలన అభివృద్ధి సాధించడం చాలా కష్టం. ఒకటవ తరగతిలో చదువుతున్న బాలబాలికలు పన్నెండు లక్షల మంది వుంటే అయిదవ తరగతిలో రెండు లక్షల ఎనభై వేలమంది వున్నారు. వచ్చిన కాస్త చదువు కూడా మరచిపోకుండా చేసుకొనడానికి కూడా అవకాశం లేదన్నమాట

కనీసం అయిదవ తరగతి వరకైనా అందరికీ చదువుకునే అవకాశం లేకపోతే యింక మన విద్యావిధానం ఎప్పటికి ముందుకు పోతుంది? ప్రాథమిక విద్యా విధానాన్నయినా త్వరితగతిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించండి. ఈనాడు అయిదవ తరగతిలో ఎంతమంది చదువుకుంటున్నారో ఒకసారి లెక్కలు గమనించండి. దీనివలన మన విద్యావిధానం ఏవిధంగా వుందో తెలుస్తుంది. 1956-57 లో అయిదవ తరగతిలో రెండు లక్షల యాభైఒక్క వెయ్యి ఆరువందల మంది బాలబాలికలు చదువుతున్నారు. ఇది మొత్తం జనాభాలో రెండున్నర శాతం అవుతుంది; నూటికి ముప్పైమంది మాత్రమే చదువుతున్నట్లు తెలుస్తుంది. ఇక, 1960-61 వ సంవత్సరము యొక్క లెక్కలుకూడ చూడండి. రెండు లక్షల ఎనభై అయిదు వేల అయిదు వందల బాలబాలికలు అయిదవ తరగతిలో చదువుతున్నారు. అంటే 31.7 అన్నమాట. నాలుగేళ్లలో మన అభివృద్ధి 1.7 అన్నమాట. అంటే .4 శాతం ప్రకారం మనం పెరుగుతున్నామన్నమాట. ఇంకా 68 శాతం మనం సాధించా అంటే నూటయిరవై సంవత్సరాలు పడుతుందన్నమాట. ఇది ఆ వయస్సులో నున్న వారందరూ అయిదవ తరగతిలోనికి రావడానికి మాత్రమే. తరువాత ఇంకొక విషయముకూడ యీ సందర్భములో నేను ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. మొదటి తరగతిలో చదువుకుంటున్నవారిలో నాలుగవ వంతు మంది అయిదవ తరగతిలో చదువుకుంటున్నవారు. తినడానికి తిండిలేక, చదువుకొనడానికి తగిన అవకాశాలు లేక పశువులను కాయడానికి ఏ ఆసామి దగ్గరనో కుదిరి బతుకుతున్నారు. అయితే మేము మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తున్నాముకదా అని ప్రభుత్వం అనవచ్చు. ఉదయం భోజనం, సాయంత్రం భోజనం ఎవరు పెడతారు? అందువలనే వారు ఏ ఆసామివద్దనో కుదిరి గేదల్ని, మిగతా పశువులను కాచుకుంటూ గంజి త్రాగి బ్రతుకుతున్నారు. ఇంక వారు ఎలా బడికి రాగలరు?

అయిదవ తరగతిలో రెండు లక్షల ఎనభై అయిదువేల అయిదువందల మంది చదువుతుంటే ఆరవ తరగతికి వచ్చేప్పటికి లక్షా డెభై మూడువేల మంది మాత్రమే చదువుతున్నారు. అంటే నూటికి అరవై శాతం వరకు పడిపోయిం దన్నమాట. ఇంక మిడిల్‌స్కూల్ వదిలి హైస్కూల్‌కువచ్చి తొమ్మిదవ తరగతిలో చూస్తే 1960-61 లెక్కల ప్రకారం, ఇరవై అయిదువేల మంది మాత్రమే చదువుతున్నారు. అంటే నూటికి ఇరవై ఆరుమంది మాత్రమే చదువుతున్నారన్నమాట. మంత్రిగారు 'మేము ప్రతి సంవత్సరమూ కొన్ని స్కూల్సు ప్రారంభిస్తున్నాము, రెండువేలమంది వరకు ఉపాధ్యాయులకు ఉద్యోగావకాశాలను చూపిస్తున్నాము' అని తృప్తిపడి వూరుకోకుండా అసలు మన విద్యావిధానం ఎంతవరకు అభివృద్ధి అవుతున్నదనేది ఎప్పటికప్పుడు చెక్ చేసే విధానం గూర్చి ఆలోచించ వలసిందిగా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంతవరకు మనం మొత్తం చదువుతున్న బాలబాలికలగూర్చి చూశాము. ఇంక స్త్రీ విద్య ఏ విధంగా అభివృద్ధి అవుతున్నదో చూడండి. ఈ విషయాన్ని

గమనించ దలచుకున్నప్పుడు బాలబాలికలను ఇద్దరినీ కలిపి ఆలోచించడంవలన ప్రయోజనం వుండదు. మరల అయిదవ తరగతినుండి విడివిడిగా చూడాలి. ఒకటి, రెండు, మూడు, నాలుగవ తరగతులు చూసినా ఏమీ లాభం లేదు. 1960-61లో అయిదవ తరగతిలో 94,806 మంది మాత్రమే బాలికలు చదువుతున్నారు. అంటే నూటికి యిరవై ఒక్కమంది మాత్రమే చదువుతున్నారన్నమాట. ఆరవ తరగతికి వచ్చేప్పటికి నూటికి తొమ్మిది మంది మాత్రమే చదువుతున్నారు. తొమ్మిదవ తరగతికి వచ్చేప్పటికి మూడున్నర శాతం మాత్రమే చదువుతున్నారు.

ఆరవతరగతిలో బాలబాలికలు యిద్దరినీ కలిపి చూసినప్పుడు నూటికి పందొమ్మిది, బాలికలు మాత్రమేచూస్తే నూటికి తొమ్మిదిమంది చదువుతున్నారు. తొమ్మిదవ తరగతిలో బాలబాలికలను ఇద్దరిని కలిపిచూస్తే 10.2 శాతం వుంటే, బాలికలు మాత్రం మూడున్నర శాతం చదువుతున్నారు. దీనిని బట్టి స్త్రీల విద్యావిధానం చాలా వెనకబడిందనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. దీనికి ఏమి చేయాలో మంత్రిగారు శ్రద్ధగా ఆలోచించవలసి వుంటుంది. చూస్తాం, చేస్తాం అని మహదాశయాలు వూరికే వల్లెవేసినందువలన ప్రయోజనమేమీ వుండదు. అంతేకాదు, ఇంతవరకు మనం ఆంధ్రప్రదేశ్ లెక్కలను చూశాము. ఇప్పుడు ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతపు వివరాలను కూడా పరిశీలించవలసి వుంది. తెలంగాణాలో విద్యావిధానం చాలా వెనుకబడి వుందని నేను ప్రత్యేకంగాచెప్పనక్కరలేదు.ఆవిషయంప్రభుత్వానికి కూడాతెలుసు. తెలంగాణాలోకూడా పదేళ్లుగా కాంగ్రెసు ప్రభుత్వం వుంది..ప్రజాస్వామ్యంఅములులో వుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి అయిదేళ్లయింది.కనుక వారిని కూడా ముందుకు తీసుకు వెళ్లవలసిన బాధ్యత యీ ప్రభుత్వంపైవున్నదని చెప్పకతప్పదు. ఆంధ్ర ప్రాంతంలో 5 వ తరగతిలో ఆ వయసువారు నూటికి 49 మంది బాలురు చదువుతూఉంటే, తెలంగాణాలో నూటికి 30 మంది మాత్రమే చదువుతున్నారు. 6 వ తరగతిలో ఆంధ్రప్రాంతంలో నూటికి $31\frac{1}{2}$ మంది చదువుతుంటే తెలంగాణాలో 25 మంది మాత్రమే చదువుతున్నారు. 9 వ తరగతిలో ఆంధ్రప్రాంతంలో 17.7 % చదువుతుంటే, తెలంగాణాలో 16.4% చదువుతున్నారు. తెలంగాణాలో- హైదరాబాదు సిటీలో higher standards చదివేవారు వున్నారు కాబట్టి average ఎక్కువగావుండి మిగిలిన జిల్లాలలోకూడ ఎక్కువగా చదువుతున్నట్లు కనుపిస్తోంది. హైదరాబాదు నగరం తీసేస్తే యిది పడిపోతుంది. ఇక బాలికల విషయం వుంది. ఆంధ్రప్రాంతములో 5 వ తరగతి — ఆ వయసు బాలికలు 27 % చదువుతుంటే తెలంగాణాలో 10 % మాత్రమే చదువుతున్నారు. తెలంగాణాలో నూటికి 90 మందికి 5 వ తరగతిలోకి రావడానికి అవకాశాలు లేవు. 6 వ తరగతిలో ఆంధ్రప్రాంతంలో నూటికి 10 మంది చదువుతుంటే, తెలంగాణాలో 7 % మాత్రమే చదువుతున్నారు. 9 వ తరగతిలో (హైదరాబాదుసిటీ కలిపిన మూలంగా) ఆంధ్రప్రాంతములో $3\frac{3}{4}$ చదువుతుంటే తెలంగాణాలో $3\frac{1}{2}$ చదువు

తున్నారు. ఈ లెక్కలు కొంచెం విసుగువుట్టిస్తే పుట్టించవచ్చు కాని, యీ లెక్కలు నేను తయారుచేసినవికావు, డిపార్టుమెంటువారిచ్చిన లెక్కలే. ఇదివరకు ఒక పర్యాయం చెప్పాను. అయినా మరొకపర్యాయం మంత్రిగారి దృష్టికి తేవడానికి యిప్పుడు మనవిచేశాను. విద్యా విషయంలో చాల వెనుకబడివున్నాము. స్త్రీల విద్య— ప్రాథమిక దశగాని, మాధ్యమికదశగాని, higher classes విషయంగాని చూస్తే చాలవెనుకబడిఉన్నట్లు స్పష్టమవుతోంది. దీనినభివృద్ది చేయడానికి ఆలోచించాలి. మనం ఎంత వేగంగా పోతున్నామో వారు యిదివరకేచెప్పారు. గ్రామసీమల్లో 5 వ తరగతి చదివినతరువాత పట్టణాలలో 6 వ తరగతిలో (first form) seats వుండడంలేదు. ఈ పర్యాయం బెజవాడలో ఫస్టుఫారంలో చేరడానికి 4 వేల అప్లికేషనులువస్తే రెండువేలకుమించి seats లేవు. ఈ విధంగానే ప్రతి పట్టణం నుంచి వార్తలు వస్తున్నాయి. మంత్రిగారికి దరఖాస్తులు పెట్టుకుంటున్నారు; పేపర్లలోవస్తోంది. ఈ పరిస్థితి దాదాపు అన్నిప్రాంతాలలోనూ వుంటే ప్రభుత్వం మమ్ములను ఏమిచేయమంటారు, డబ్బులేదు అని సమాధానం చెప్పడంతప్ప ఏమీ చేయడంలేదు. గ్రామసీమల్లో 5 వ తరగతి 2 లక్షల 85 వేల మంది చదువుతూవుంటే పట్టణాలలో 6 వ తరగతి చదివేవారి సంఖ్య లక్షా డెబ్బదివేలకు దిగిపోతోంది. స్త్రీల విషయంలో 90 వేలనుంచి 41 వేలకు తగ్గిపోవడానికి కారణం 6 వ తరగతిలో seats లేకపోవడమే. 1965-66 నాటికి ఆంధ్రప్రదేశ్ అంతటలోనూ 7 ఏండ్ల integrated course అమలు చేస్తామంటున్నారు. ఇప్పుడు 5 వ తరగతివున్న ప్రతి పాఠశాలలోను యీసంవత్సరం 6 వతరగతి, వచ్చేసంవత్సరం 7 వ తరగతి తెరిచినట్లయితే బాగుంటుంది. 1965-66నాటికి మనరాష్ట్రంలోని ప్రతిప్రాథమిక పాఠశాలలను 7ఏళ్లస్కూల్సుగా మారుస్తారాఅంటే ప్రభుత్వం ఏమీచెప్పలేదు. ఈనాడు ప్రాథమిక పాఠశాలల్లో వేయిమందికితక్కువలేని గ్రామాలలోఅయినా 7years integrated courseఏర్పాటు చేస్తాము, యిదిమా ప్రణాళిక, మా పద్ధతి, యిందుకుకావలసిన ఉపాధ్యాయులను తయారుచేస్తాము, తగువసతులుకలిగిస్తాము అనిప్రకటిస్తే, 5వతరగతి చదివియింటికి పోయిచదువుకున్నది కాస్తామరచిపోకుండా బాలబాలికలు 7వ తరగతి వరకైనా చదువుకోడానికి వీలుంటుంది. ప్రభుత్వం యీ విధంగాచేయాలనికోరుతున్నాను. తరువాత Higher elementry schools లో 4తరగతులు 4నుంచి 7వ ఫారము వరకు పెట్టుతున్నారు. Elementry schoolsలో ఒక దశపూర్తిఅయ్యేటట్లుగా అమలుచేసినట్లయితే ప్రభుత్వానికి ఒక ప్రణాళికవున్నదని చెప్పడానికి వీలుంటుంది. కానియింతవరకు ఇదమిద్ధమైన ప్రణాళికలేదు. ఉన్నతవిద్యావిధానంవున్నది. యూనివర్సిటీకోర్సు 3ఏండ్లుచేసిన తరువాత 1965దాకానే P.U.C. వుంటుందని మొట్టమొదటప్రకటించింది. P.U.C. లేకుండా 4,5,6,7 ఫారములువుండేకోర్సు ప్రవేశపెడతామనిముందు ప్రకటించారు. 1965-66నాటికి High schoolsలో నూటికి 50 మాత్రమే Higher Secondary Schools చేస్తాము, మిగిలినవాటిని ఏ 1970-75 నాటికిచేస్తాము అంటున్నారు. ఈ సంవత్సరంలో 8 స్కూల్సు మాత్రమే Higher Secondary Schoolsగా మార్చబోతున్నామని ప్రకటించిన

తరువాత, ఆంధ్రప్రదేశంలో 1300 హైస్కూల్సువుండగా సంవత్సరానికి 8 స్కూల్సుచొప్పునతీసుకుంటే ఎన్నిఏండ్లలో చేయగలుగుతారు ? చేసేదానికి ఒక అర్థంవుండాలి. ఈనాడు హైస్కూల్సునుపనడిపే విధానంలో కొన్నిలోపాలున్నాయి. ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనంచేసుకోడానికి ఒక చట్టం చేసింది. తెలంగాణాలో యిదివరకే ప్రభుత్వం క్రిందవున్నాయి. అయితే, మళ్లీచక్కగా management చేయబడుతున్న ప్రాథమిక పాఠశాలలను తీసుకోదలచుకోలేదు, మిగతావే తీసుకుంటాం అన్నారు. ముస్లిములునడుపుతున్నచోట్ల స్కూళ్లసంగతి నాకుతెలియదుగాని క్రిస్టియను మిషనరీవారునడిపే స్కూళ్లగాని, రోమన్ కేథలిక్‌స్కూల్సుగాని, వీటికంటే అద్వాన్నంగా management చేయబడే schools ప్రపంచంలో మరెక్కడా వుండవని నేను ఖచ్చితంగా చెప్పగలను. క్రిస్టియన్ మిషనరీ స్కూల్సు, రోమన్ కేథలిక్ స్కూల్స్ గాని చాల చక్కగా నడుపబడుతున్నాయి, వాటిని మేముతీసుకోము అంటున్నారు. High Schools విషయంలో మేనేజిమెంటు సక్రమంగా పని చేయకపోయినా వాటిని తీసుకోవడం మా విధానం కాదని ప్రభుత్వం ఊరుకుంటోంది. ప్రతి హైస్కూలులోను ప్రభుత్వం యిచ్చే గ్రాంట్సు తీసుకొని ఉపాధ్యాయులకు పూర్తిగా యివ్వకుండా, ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలిస్తున్నట్లు రశీదులు తీసుకొని నూటికి 10 పాళ్ళు, 20 పాళ్ళు కోతకోసి యివ్వడం జరుగుతోంది. అనేక పర్యాయాలు ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెచ్చాము. "ఏమి చేయమంటారు, రశీదులు ఇస్తే ఎట్లా కాదంటాము" అంటారు. ఈ నాడు ప్రత్యేక సంస్థలేవో విద్యా వ్యవహారాలు నడపగలవనుకోడములో అర్థం లేదు. అందువల్ల హైస్కూల్సులో కూడ ప్రభుత్వమే ప్రధానంగా గ్రాంటులిచ్చి నడుపుతోంది. కాబట్టి ప్రభుత్వమే బాధ్యత తీసుకొని, నిర్ణయించిన వేతనాలు ఉపాధ్యాయులకు సరిగా అందేటట్లు చూడాలి. మధ్యన ప్రయివేటు మేనేజిమెంటువారి ప్రమేయం లేకుండా చేయడానికి ప్రభుత్వం చూచుకోవలసివుంటుంది.

(*Mr. Deputy Speaker in the Chair*)

ఈ సందర్భములో హైదరాబాదు నగరంలోని మెథడిస్టు హైస్కూలు గురించి చెప్పాలి. నేను ఇదివరకే మంత్రిగారి దృష్టికి తెచ్చాను. ఇంతకు ముందుండె మంత్రివర్గం దృష్టికి తెచ్చాను. అక్కడ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోంది.

Sri P. V. R. Gajapathi Raju:—As regards Grammar shool there are some difficulties to answer because it is now sub-judice. They have gone to a court of law on some of the decisions of the Government. So I will not be in a position to answer, Hon. Member may desist from raising the issue because it is in court at the moment. Once it is over, we can discuss about it.

శ్రీ పి. సుందరయ్య:— కోర్టులో ఉన్నంత మాత్రంచేత sub-judice కాదు. కోర్టును నేను ఛాలెంజి చేయడం లేదు.

Sri P. V. G.Gajapathi Raju:—It is difficult for me to commit an answer. You must excuse me for not answering the point because it is now in court. If you do not mind it, I have no objection to his speaking about it.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— అది దృష్టిలో పెట్టుకుని చెప్పాలి అంటున్నారు.

శ్రీ పి. సుందరయ్య:— వారి డిపార్టుమెంటు సలహా ప్రకారం ఎంత వరకు చెప్పవచ్చునో చెప్పండి; లేకపోతే మానివేయండి. డి. పి. ఐ. అక్కడ ఉపాధ్యాయులను అన్యాయంగా, అక్రమంగా తొలగించారని వారిని reinstate చేయాలని గట్టిగా చెప్పినా reinstate చేయకుండా ఆ ప్రిన్సిపాల్ త్రోసివేయడం జరుగుతూవచ్చింది. ప్రభుత్వం అనేక పర్యాయాలు గ్రాంటును ఆపుచేయడానికి పూనుకున్నారు. ఎప్పటికప్పుడు పిటిషన్లు వస్తూంటే 1962 జూన్ ఆఖరు వరకు గ్రాంట్లు శాంక్షన్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి ఇటువంటి హక్కు ఉందా, లేదా అనే విషయమై హైకోర్టులో question చేయవచ్చును. హక్కు లేకపోతే ప్రభుత్వం వేరే చట్టం తీసుకురావచ్చును. అది వేరే విషయం. అసలు ఉపాధ్యాయులను అన్యాయంగా తొలగించారని వారిని reinstate చేయాలని డి. పి. ఐ., మంత్రివర్గం చెప్పిన తరువాత దానిని నిరాకరించి హైస్కూలు అధికారులు ప్రభుత్వానికి ఏమి హక్కు ఉందని కోర్టుకు వెళ్ల గలిగే పరిస్థితి ఉంటే ప్రభుత్వం ఎందుకు చట్టం తీసుకురాదు? అవసరమైన అధికారాలు ప్రభుత్వం తీసుకొని విద్యా విధానం నడవడానికి ప్రభుత్వం చట్టం తీసుకురావచ్చును. మెథడిస్టు హైస్కూలులో 1000, 1500 మంది బాలబాలికలు చదువుతూంటారు. ఈ రీతిగా వ్యవహారాలు జరుగుతూంటే ప్రభుత్వం తనకు అధికారాలు లేవని కూర్చోడం సరియైనది కాదు. దానిని ప్రభుత్వం చూడవలసి ఉంటుంది. ఆ హెడ్మాస్టరు మీద అనేకమైన ఆరోపణ లున్నాయి. డి పి.ఐ. రిపోర్టు చేసారు. టీచర్సుకు సంబంధించిన Teachers' Co-operative Society డబ్బును దుర్వినియోగం చేసారనే నేరంమీద మెమో పెడితే ఆ మెమో పెట్టినాడనే కారణంపై ఆ ఉపాధ్యాయుని తొలగించిన తరువాత, పబ్లిక్ ఆడిట్ అయిన తరువాత. ఆ రిపోర్టు డి.పి.ఐ. కి వెళ్ళిన తరువాత ఇపుడు ఎందుకు చర్య తీసుకోరో నాకు అర్థంకావడం లేదు. కోర్టుకు వెళ్లారు కాబట్టి చిక్కులు వస్తున్నాయి కాబట్టి $1\frac{1}{2}$ సంవత్సరాలు పైగా ఉద్యోగాలు లేకుండా చస్తూంటే విద్యావిధానం ఏరీతిగా అభివృద్ధి చేయడానికి సాధ్యం అవుతుందో మంత్రిగారు ఆలోచించాలి. ఇటువంటి ఉదాహరణలు చాలా చెప్పగలను. హైస్కూల్సును కాని హయ్యర్ సెకండరీ స్కూల్సును కాని అవసరం వచ్చినపుడు తన చేతిలోనికి తీసుకుని, ఏ విద్యావిధానం అమలు జరుప దలచుకుంటే దానిని అమలు జరుపడానికి వీలుగా, ఏ జీతాలు ఇవ్వదలచుకుంటే ఆ జీతాలు టీచర్లకు అందేట్లు అధికారాలు తీసుకుని ఏ management అయినా సవ్యంగా చేయకపోతే, పూర్తిగా చేతిలోనికి తీసుకునే అధికారాలతో ప్రభుత్వం ఉండాలి. ఆరకంగా చట్టాలు లేకపోతే చట్టాలు తీసుకురావచ్చును; శాసనసభ

బలపరుస్తుంది. ప్రభుత్వం ఇచ్చే డబ్బు అక్కడ Heads దుర్వినియోగ పరుస్తూంటే మాకు అధికారం లేదని కూర్చోడం బాగాలేదు. విశ్వవిద్యాలయ విద్యావిధానానికి వస్తాను. మంత్రిగారు అందుకు సంవత్సరం సంవత్సరం కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. మంత్రిగారు, వారి డిపార్టుమెంటు దయతో అందచేసిన లెక్కలను బట్టి చూచినట్లయితే, 1955-56 లో యూనివర్శిటీవి, డిపార్టుమెంటువి అన్నీ కలిపితే, general education చూస్తే, మొత్తం కాలేజీలలో 43,650 మంది బాలబాలికలు చదువుతున్నారని తెలుస్తున్నది. 1960-61 లో వారి సంఖ్య 45,200 వరకు పెరిగిందని చెప్పారు. ఎంత పెరిగింది అంటే, అయిదు సంవత్సరాల క్రితం 100 ఉంటే ఇపుడు 103 అయిందన్నమాట. 3 % పెరిగిందన్నమాట. విశ్వవిద్యాలయ విద్యలో ఈ గొప్ప అభివృద్ధి మంత్రిగారికి సంతృప్తికరంగా ఉందో లేదో ఒక పర్యాయం ఆలోచించాలని కోరుతున్నాను. బాలికల విషయంలో అపుడు 350 మంది వుంటే ఇపుడు 6000 వరకు ఉన్నారని అంచనా ఉంది. కొంత ఎక్కువ పెరిగినందుకు సంతోషం. కాని 45 వేల మందిలో 6 వేలు మాత్రమే స్త్రీలు చదువుతూంటే ఎంతవరకు సంతృప్తికరంగా చూడండి. Professional and technological courses లో 1955-56 లో 5866 మంది వుంటే ఇపుడు 10,500, అంటే దాదాపు రెట్టింపు అయితే మంత్రిగారు సంతోషపడవచ్చును. మొత్తం ఆర్థిక విధానానికి సరిపోకపోయినా కొంత అభివృద్ధి ఉంది కాని general education లో చూస్తే అభివృద్ధి లేదని చెప్పవలసిన పరిస్థితి ఉంది. కోట్లు ఖర్చు చేస్తున్నాం అంటున్నారు. దేశాన్ని ముందుకు నడపడానికి ఉన్నత విద్య కావాలని అంటున్నాం. జాతీయ ఐక్యత, జాతీయ చైతన్యం, జాతీయ సంస్కృతి, జాతీయ జాగృతి — ఇవన్నీ కావాలంటున్నాము. అయితే విశ్వవిద్యాలయాల్లో చదవడానికి మాత్రం ఎక్కడికక్కడే హద్దులు పెట్టుకుని, ఉద్యోగాలు లేనివారు ఎక్కువమంది అవుతారనుకుని, థర్డ్ క్లాస్ బి. ఏ. లు ఎందుకు, ఫస్ట్ క్లాస్ ఎమ్. ఏ. లు కావాలనే పద్ధతిలో చదువుకునే అవకాశాలు లేకుండా పోతున్నాయి. విశ్వవిద్యాలయాల సమస్య వచ్చేసరికల్లా autonomous అంటూంటారు. భాషాంతరీకరణ సర్వ స్వతంత్రమైన సంస్థలు అని అనుకోవాలనుకుంటాను. మరొకరు చెబితే వినేవి కావు, తమకు తోస్తే చేయడం లేకపోతే లేదు! అయితే ఆచరణలో ఆ రకంగా వ్యవహరించడంలేదనుకోండి. చేయదలచుకుంటే మంత్రిగారు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులతో గట్టిగా చెబితే తప్పకుండా చేస్తారు. ఒకవేళ చేయడానికి వీలు లేకపోతే విశ్వవిద్యాలయ చట్టాన్ని మార్చాలి కాని అవి సర్వస్వతంత్ర సంస్థలు, వారి యిష్టం వచ్చినట్లు నిర్ణయించుకోవాలనే పాత కాలపు బూజుపట్టిన విధానంలో నడపాలంటే మన జాతీయ సంస్కృతిని ఐక్యతను జాగృతిని శక్తి సామర్థ్యాలను పెంపొందించుకొనడానికి విశ్వవిద్యాలయాలు ప్రాతిపదిక కాకుండా అంకుశంగా తయారవుతాయని ఖచ్చితంగా చెప్పగలను. ముగ్గురు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు నాలుగవ విశ్వవిద్యాలయం పనికిరాదని అన్నారు. మూడింటికే డబ్బు లేకపోతే నాలుగవది ఎందుకు? వాస్తవం ఏమిటి? విశాఖపట్నం విశ్వవిద్యాలయానికి గుంటూరు, కృష్ణా జిల్లాలనుంచి ఎక్కువమంది పోకపోతే నడవడం కష్టం కాబట్టి ఇక్కడ వున్నవారు అక్కడ ఖర్చుపెట్టుకుంటే

తప్ప విశ్వవిద్యాలయం నడవదని చెప్పి కృష్ణా, గుంటూరు జిల్లాలకు వేరే అవసరం లేదన్నారు. ఎంత సంకుచిత వైఖరి! డబ్బు కావలిస్తే ప్రభుత్వానికి అడగాలి, డబ్బు తెచ్చుకోవాలి. కళాశాలల్లో అందరికీ స్థానాలు దొరకడంలేదు, చాలామంది చదువుకోవాలి అనుకుంటున్నారు, వారికి కరస్పాన్‌డెన్సు కోర్సులు పెట్టి చదువుకునే అవకాశం కల్పించాలి. అలా పెట్టకపోయినా ప్రయివేటుగా పరీక్షలకు కూర్చునే అవకాశం ఇవ్వాలంటే వారు చాలా చర్చించి చేసిన నిర్ణయము ఏమిటంటే అది సాధ్యం కాదన్నారు. నాలుగు సంవత్సరాలైన తరువాత ఈ రోజున కేంద్ర ప్రభుత్వం కాలేజీలలో స్థానాలు ఇవ్వడం సాధ్యం కాబట్టి కరస్పాన్‌డెన్సు కోర్సు పెట్టాలంటే ఆలోచిస్తున్నాం అన్నారు. ఇక్కడ హైదరాబాదులో మొదటినుంచి ఈవెనింగ్ కళాశాలలుంటే ఆంధ్ర ప్రాంతంలోకూడా ఏర్పరచాలంటే ఎన్నో చిక్కులున్నాయని, objections ఉన్నాయని, అవాంతరాలున్నాయని అంటారు. అవన్నీ విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులకే తెలియాలితప్ప సామాన్య జ్ఞానం కలిగినవారికి అర్థం కావు. అతీతజ్ఞానం కలిగినవారికి అడ్డంకులు కనబడతాయిగాని యితరులకు స్పష్టంగా కనబడేటట్లు లేవు. ఒకప్రక్కన హైస్కూల్సులోను కళాశాలలలోను తగినన్ని స్థానాలు యివ్వలేకపోయినారు. స్వయంకృషిచేసి చదివి పరీక్షలలో కూర్చుండడానికి అవకాశం యివ్వమంటే కరస్పాన్‌డెన్సుకోర్సు పెట్టమంటే వీలులేదన్నారు. ఉదయంపూటగాని సాయంకాలంగాని కోర్సులు పెట్టాలంటే మొండిచేయిని యూనివర్శిటీ చూపుతూ ఉంటే వాటికి సర్వ స్వతంత్ర అధికారాలున్నవి, ఏమీ జోక్యం చేసుకోలేము అనే వాదనను మంత్రిగారు చేస్తే చేయవచ్చు, కాని వారు కోరిన మంచి ఆశయములు అమలులోకి రావడం కల్ల. వారి ఆశయాలను సాధించాలంటే విశ్వవిద్యాలయాలను చక్కని ధోరణిలో పెట్టకపోతేమాత్రం సాధ్యంకాదు. ఇంక విశ్వవిద్యాలయాల గురించి చెప్పారు. ఏ భాషలో చదువు చెప్పాలి. జాతీయ ఉద్యమం రోజులలో విశ్వవిద్యాలయాలలో చదువు చెప్పాలనుకున్నాం. స్వరాజ్యం వచ్చినతరువాత డాక్టరు రాధాకృష్ణగారిలాంటి విద్యావేత్త కూడా మాతృభాషలో చదువు చెప్పాలని చెప్పారు. కాంగ్రెసు తీర్మానాలు, యూనివర్శిటీ ఎడ్యుకేషన్ కమీషను రిపోర్టులు ఉన్నాయి. కాని మంచిదేనని మంత్రులు ఒక నమస్కారబాణం వదులుతారు. ఎప్పటికైనా మాతృభాష తప్పదనీ, ముందే మనం ప్రారంభిస్తే విద్యార్థులు నాశనం అయిపోతారని తెలుగులో చెప్పడం సాధ్యంకాదని, తెలుగులో నేర్చుకోడం కష్టమనీ అందుచేత ఇంగ్లీషే సాగించాలనీ, ఇంగ్లీషు అయిపోయినతరువాత హిందీ తీసుకొనిరావాలని. యిలాంటి ఉపన్యాసములను చేస్తూ వచ్చారు. దురదృష్టవశాత్తు మన విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు, సెనేటు మెంబర్లు ఉన్నదానికి అలవాటు పడిపోయి క్రొత్తపోకడలతో ఆలోచించకుండా విద్యార్థులకు మాతృభాషలో బోధించడం కష్టం, ఇంకొక 30 సంవత్సరాల తరువాత బోధిస్తాం అనడం భావ్యం కాదు. ప్రభుత్వం దానిగురించి ఉపన్యాసాలు చెప్పడం జరుగుతున్నది. మీకు తెలుసును శాసనసభ్యులు ఏమైనాసరే ఆంధ్రదేశంలోమాత్రం మొదటిపర్యాయం తెలుగులో చెప్పమని చెప్పారు. ఆఖరుకు నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌లో విద్యావేత్తలంతా

కూర్పుని రాజకీయదృష్టితో కాదు, ప్రాంతీయదృష్టితో కాదు, భాషాదృష్టితో కూడా కాదు, అకడమిక్‌గా చూచినప్పటికీకూడా విద్యార్థులు బాగుపడాలంటే విద్యార్థుల స్థాయి పడిపోకుండా ముందుకు రావాలంటే వారి వారి మాతృభాష లలో ఎంత త్వరగా యూనివర్శిటీలో విద్యాబోధనకు పూనుకుంటే అంత త్వరగా సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. Integrated Council యొక్క Sub-Committee పూర్తిగా విద్యావేత్తలు, వైస్ ఛాన్స్‌లర్స్‌తో కూడుకున్నది. ఆ విధముగా సూచన చేశారు. శాసనసభలో కమ్యూనిస్టులు చెప్పడమే కాదు. జాతీయవాదులు, కాంగ్రెసువాదులు చెప్పడమేకాదు. పెద్దవిద్యావేత్తలు ఉపాధ్యక్షులు శ్రీ జాకీర్ హుస్సేన్‌గారు అధ్యక్షులుగాఉన్న డాక్టర్ రాధా కృష్ణన్‌గారు, విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు అనేకమంది సాధ్యమైనంత త్వరగా మాతృభాషలో విశ్వవిద్యాలయాలలో విద్యాబోధనకు పూనుకుంటే విద్యాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం దానిగురించి చర్యతీసు కుంటుందా లేక విశ్వవిద్యాలయాలు సర్వ స్వతంత్రమైనవి గనుక జోక్యం చేసుకోమని అంటారా. తరువాత మార్కింగ్ సిస్టం కంటె గ్రేడింగ్ పద్ధతి మంచిది అని చెప్పారు. కేవలం విద్యవిషయం చూస్తే మంచిదికావచ్చు. కాని దురదృష్టవశాత్తు గ్రేడు 'బి' వచ్చినవారు 60 మంది ఉంటే వారందరు మెడికల్ కాలేజీలో చదవదలుచుకుంటే వారందరికీ సీట్లు యివ్వగలిగిననాడు గ్రేడింగు పద్ధతి వల్ల నష్టంలేదు. కాని 20 స్థానాలకు వంద దరఖాస్తులు వచ్చినప్పుడు ఏ పద్ధతిపైన సెలెక్టుచేస్తారు? ఇంటర్ వ్యూ పద్ధతిపైన చేస్తారా? ఇంటర్ వ్యూపద్ధతిలో వారికి కావలసిన అభ్యర్థులకు స్థానాలు యివ్వవచ్చు. తెలంగాణా రీజినల్ కమిటీ పుణ్యమా అని తెలంగాణాతో ఇంటర్ వ్యూ పద్ధతిని రద్దుచేశారు. ఆంధ్ర ప్రాంతంలో ప్రొఫెషనల్ కాలేజీలలో రద్దుచేశారు. ఇప్పుడు మార్కులపద్ధతి లేకుండా గ్రేడ్సుపద్ధతి ప్రారంభిస్తే గ్రేడులు ఉన్నవారందరిని సెలెక్టుచేస్తారా? లేక ఇంటర్ వ్యూపద్ధతిలో దొడ్డిదారిన వారికి కావలసినవారిని తీస్తారా అని అడగవలసి ఉంటుంది. అందుచేత గ్రేడ్సుపద్ధతి మంచిదికాదు. మన ఉపాధ్యా యుల వేతనాల సమస్యల గురించి అనేక పర్యాయములు చెప్పారు. విశ్వవిద్యా లయాల ఉపాధ్యాయులకు U. G. C. జీతాలు ఇవ్వడానికి ఏర్పాటు చేశామని అన్నారు. కాని జరుగుతూఉన్నది అదికాదు. అనేక privately managed colleges లో U.G.C. చెప్పినప్రకారం జీతం ఇచ్చినట్లు రసీదులు ఉంటాయి. ఇచ్చేది పాతకాలం వేతనాలు యిస్తున్నారు. ఇది బహిరంగ రహస్యం. సెకండరీ స్కూల్సులో ప్రాథమిక పాఠశాలల్లో టీచర్సు హయ్యర్‌గ్రేడు, సెకండరీగ్రేడు, గ్రాడ్యుయేటు గ్రేడ్సు ఉన్నాయి. జీతాలు చాలవని వారంతా గోలచేసినప్పటికీ యింతకన్న యివ్వడానికి డబ్బులేదంటారు. కనీసం సెంట్రల్ గవర్నమెంటు యిస్తున్నటువంటి వేతనాలవైనా యివ్వండి ఈసంవత్సరం కాకపోయినా మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలోనైనా పూర్తిచేస్తాం, సంవత్సరం సంవత్సరం ఎక్కువ చేస్తాం. కేంద్ర ప్రభుత్వంచేత నడపబడే స్కూల్సులో ఉపాధ్యాయులకు యిస్తున్న జీతాలను యిస్తామని స్పష్టంగా ప్రకటించాలి. ఈ లోపల జీతాలలోని anomalies తీసివేయాలి. మిగిలిన అన్ని డిపార్టుమెంటులలో ప్రమోషన్సు

ఉన్నాయిగాని సెంకండరీగ్రేడు టీచర్సుకీ, హాయ్యరుగ్రేడు టీచర్సుకి ఎందుకో ప్రొమోషను లేదు ? గత 5 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ ప్రతినిధులు, మేము ప్రభుత్వానికి పదే పదే చెప్పినాము. జీతాలు పెంచడం ఒకటి దానితోపాటు హాయ్యరు గ్రేడు, సెకెండరీ గ్రేడు టీచర్సు పోస్టులలో మూడవ వంతు సెలెక్షన్ గ్రేడుపెట్టి ప్రొమోషను యిస్తే సంతృప్తి పడతారు. ఆలోచిస్తాం, చేస్తాం అని ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వచ్చారు. దానిగురించి మంత్రిగారు చూడాలని కోరుతున్నాను. విద్యా విధానంలో ఏరీతిగా మార్పుచేయాలి, ఈ రోజు ఉన్న పరిస్థితి ఏమిటని మంత్రిగారి దృష్టికి తేవడానికి ప్రయత్నించేశాను. అధికార పార్టీతోనే విద్యా సంస్థలన్నీ విశ్వ విద్యాలయాలు, సక్రమంగా నడుస్తాయని ప్రభుత్వం ఖర్చుపెట్టే డబ్బు సరిగా వినియోగం అవుతుందని మాకు నమ్మకం లేదు. వారికి అధికారం ఉంది, లేదని చెప్పడంలేదు. అధికారంలో ఉన్న పార్టీకదా అని వారి అధికారాన్ని సాధించ దలచుకుంటే అది జాతీయ ఐక్యతకు గాని జాతీయ సంస్కృతికిగాని, జాతీయ జాగృతికిగాని దారితీస్తుందని అనుకోవడం లేదు. అందుచేత వివిధ స్థాయిలలో వివిధ పార్టీలయొక్క ప్రతినిధులను కమిటీలలో వేసి సెనేటు, సిండికేటు దగ్గర నుంచి గ్రామాలలో పంచాయతీ సమితుల వరకు కమిటీలలో అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఉండేటట్లు వేసి check up చేసినప్పుడే సవ్యముగా జరుగుతుందిగాని లేకుంటే జరుగదు. వారికి యిష్టంవచ్చిన వారికి పదవులు ఉద్యోగాలు యివ్వడానికి ఉపయోగపడుతుంది. మంత్రిగారు చెబుతూ వ్యవసాయంమీద ఖర్చు పెడితే ఎంత ఉపయోగమో విద్యమీద పెట్టుబడిపెట్టడం అంతకన్న ఎక్కువ ఉపయోగకరమన్నారు. నేను అంగీకరిస్తున్నాను. కాని యీ రోజు అన్నీ కూడా స్వలాభంకోసం ఉపయోగించటానికి తయారవుతున్నట్లే విద్యా విధానంలో ఉన్నవారు కూడా ఎక్కువ లాభం సంపాదించు కోడానికి అన్ని పద్ధతులూ అవలంభించుతారు. ప్రభుత్వం యొక్క డబ్బు ఉపయోగించుతారనే సంగతి కొంచెం కటువుగా ఉన్నప్పటికీ చెప్పక తప్పదు. దానిని అదుపులో పెట్టాలంటే అన్ని పార్టీలవారిని కమిటీలో వేయాలి. ముఖ్యంగా విశ్వ విద్యాలయాలలో సెనేటులో ఒకరిద్దరు ప్రతిపక్ష సభ్యులకు స్థానంయిచ్చి ఆరు నెలల కొక పర్యాయం సమావేశం కావడం కాకుండా రోజు రోజు పరిపాలన చేసే సిండికేటులో ప్రతి పక్షాలకు తగిన స్థానం యివ్వడానికి ప్రభుత్వం పూనుకుంటేనే అది సాధ్యమవుతుంది. ప్రతి పక్షమువారు ఎన్నికల ద్వారా రావడము కష్టము. Nomination చేసే అధికారము ప్రభుత్వము తీసుకొన్నది ప్రతి పక్షమువారిని కూడ వుంచినప్పుడే విశ్వ విద్యాలయాల పరిపాలన సక్రమముగా జరగడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్నీ మంత్రిగారు సాకల్యముగా ఆలోచించాలని కోరుతున్నాను. Consultative Committees పెట్టి అందరితోను సంప్రతిస్తానని మంత్రిగారు చెపుతూవచ్చారు. ఆ ఉద్దేశ్యం ఎప్పటికి కార్యరూపను దాలుస్తుందో తెలియదు. ఇతర మంత్రులు అంగీకరించడము లేదనిచెప్పి సాధ్యముకాదని అనుకొన్నారో ఏమో తెలియదు. కాబట్టి వారి మంచి ఆలోచనలను, ఆశయాలను

శాసన సభముందు మాటలుచెప్పినంత మాత్రమున చాలదు. ఆచరణలో పెట్టాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri P. Anthony Reddy (Ananthapur): Mr. Deputy Speaker, Sir, I support the Demand moved by the hon. Minister for Education. I really feel that in the field of education progress in our State has been quite satisfactory. Of course, our friends Mr. Tenneti Viswanatham and some others are smiling and probably they do not agree with my statement. I am going to give some facts. I do not really agree with the sweeping statement made by the Leader of the Opposition. I take objection especially to the statement that Roman Catholic Schools in his constituency are very badly managed. If he means that Roman Catholics are anti-communist and therefore their management is not good, I have no objection. But if we take the statement of the department and the popularity of the schools run by them throughout the State, I think I have to take objection to his statement. In my own district, Sir, we have started a few schools managed by Roman Catholics; the teaching is better; the discipline is better and the teachers are paid regularly their full salary. I know at least 50 per cent of the teachers working in the Roman Catholic schools in Krishna district, and I think the Leader of the Opposition Sri P. Sundarayya comes from that district; I have been moving with them for the last seven years and have come in personal contact with at least 50 per cent of these teachers who are working in these schools. None of these people complained to me that their pay was not properly paid, nor was it paid less; the only complaint was that descipline was strict. I do not think it is due to bad management; rather it is due to good management.

Sir, the Leader of the Opposition was telling us that the progress is not quite satisfactory. I cannot give statistics for the whole State; but I can give statistics for my own district. About ten years back, our district had about 45 to 50 high schools including middle school. Now we have 200 schools both middle and high schools. Is this not progress ?

As regards elementary education, Sir, I give a few facts for the last two years about Koderu Samithi of which I have first class knowledge. When that block was taken over by the Samithi, there were only 85 schools with about 5,000 enrolement and 96 teachers. Today, after three years there are about 96 elementary schools and 171 teachers and the enrolment has gone up to 8,000; there has been an increase of about 60% in enrolment and 80% increase in the number of teachers. Is this not progress ? We have made a lot of progress and our progress is mainly quantitative. If the Leader of the Opposition has said that there was only quantitative progress and no qualitative progress I would have no complaint or quarrel with him. Our progress quantitatively has been quite good and no body can question that because facts and figures tell us about it. But if he had compalined that there was no qualitative progress in education, probably I would have agreed with him. There is reason for that, and we are short of finances Even if there are finances, we lack the teaching equipment for our schools and lastly we cannot have enough number of teachers. With all the goodwill of the Government, we are not able to surmount all these difficulties and the qualitative expansion is not up to the mark.

Then, Sir, the introduction of free compulsory education is a great advance made by the Government. The number of polytechnic schools and the engineering colleges that the Government have started, are really matters of progress. Besides, our Government has been the pioneer in this State for having started two Polytechnics for girls and according to the Government these girls who are trained can be employed both by the Government and in the private sector. In this connection, I would like to make a suggestion that in these polytechnics the girls should be taught a vocation which can be pursued in their own homes and supplement their income. If such subjects are introduced and taught in these polytechnics, I think it *will* be a great help to the middle-class and poor families and the Government have recently introduced pension and provident fund scheme for elementary school teachers. Is it not advancement in our State ? It is. We would have wished that along with this, the Government would also introduce some sort of compulsory insurance scheme, and it would have been quite happier. I am sure in due course the Government will introduce compulsory insurance scheme also for all teachers in this State.

Then, the Government have also implemented the U.G.C. Scales of pay. The Leader of the Opposition has said that they are not implemented. They are being implemented. However, there are a few defects in the implementation of the U.G.C. scales of pay. For instance, in Andhra State we have got Grade II Lecturers and U.G.C. scales are not granted to these Grade Lecturers. Unfortunately their scale is less than that of tutors and demonstrators. Even in the State of Mysore their scale ranges from Rs. 150-300 ; in our State, they are given only Rs. 150-200; thus, after fives years their prospects are barred if they do not qualify themselves by acquiring a post-graduate degree ; till their retirement they have to move only to Rs. 200. I would request the hon. Minister to reconsider this and see if their scale of pay can be increased a little further.

I would like to say a few words about the syllabli that we are having. I feel, and I think many of the educationists also feel, that our syllabli are overcrowded and there is very little room for initiative or originality or for sense of research on the part of the teacher ; and when we have got overcrowded syllabli our pupils usually manage to get a pass somehow or other ; besides there are cheap notes which make the pupils not to read the text books at all and simply mug up the few questions and answers that are published in the cheap notes and vomit them in the examinations. Our standards are falling to a low level and even the very intelligent boys do not take any initiative to go to the original authors as though they can try to improve themselves independently. Our Government should find some method or other by which they can ban the publication of these cheap notes. Some of these notes contain innumerable printers' devilsand their printing is also abominable ; the boys who read such books in the nights generally lose their sights and that is why most of our boys are using glasses now-a-days. Sir, I do not want to pursue further. However, I wish that our Minister takes note of some of these suggestions I have made and I think that he will implement them in due course.

श्री रामचन्द्रराव देशपाडे (नारायणखेड) —अध्यक्ष महोदय। आज हमारे सामने शिक्षण विषयक आय-व्यय का विवरण पेश है। इस समय मैं आपके द्वारा कुछ आवश्यक सूचनाऐं और त्रुटियां सभा के सामने रखना योग्य समझता हू, ताकि हम उसके प्रकाश मे यह विचार कर सके कि हमे आगे क्या करना है और कैसे करना है।

अभी अभी कम्युनिस्ट पक्ष की ओर से विश्व विद्यालयो के सबंध मे कुछ बाते कही गई। मै भी इस सबंध मे कुछ बाते समाननीय मन्त्री जी के ज्ञान मे लाना चाहता हू। यह कहते हुऐ कि विश्व विद्यालय स्वयंशासी सस्थाऐ है इन पर सरकार का कोअी कंट्रोल नही है या उनसे कोअी सबन्ध नही है सरकार इनपर किसी प्रकार का कंट्रोल नही करती। किन्तु यह बात समझ मे आने वाली नही है। उदाहरण के तौर पर यह बतलाना चाहता हू कि विश्व विद्यालयो के परिक्षा फलो मे किस प्रकार की धान्दलिया चलती है। और यह कितनी बुरी बात है कि सरकार यह कहकर कि वे स्वयं शासी सस्थाऐ है कुछ नही करती। मै आपको बतलाऊ कि १९६२ मे जो एम बी बी एस को जो परीक्षा हुअी उसके परीक्षा फल मे यह बतलाया गया कि १० विद्यार्थी परीक्षा मे अनुत्तीर्ण हुऐ है। किन्तु यह कितने खेद और आश्चर्य की बात है कि उन ही विद्यार्थियो के घरो पर बाद मे यह नोटिस भेजा जाता है कि आप परीक्षा मे उत्तीर्ण होगये है। यह सोचने की बात है कि क्या विश्व विद्यालयो के परीक्षा फलो मे अैसा होसकता है और विशेषकर अैसी सूरत मे जब कि यह भी नही बताया गया कि उन विद्यार्थियो के परीक्षा फल रोक दिये गये है। इसके बाद जब अैसे विद्यार्थियो के सबन्ध मे जो केवल एक ही विषय मे केवल एक दो तीन या ज्यादा पान्च मार्क्स से अनुत्तीर्ण हुऐ थे और जिनको परीक्षा मे अनुत्तीर्ण करदिया गया था उत्तीर्ण करने के लिये प्रतिनिधित्व किया जाता है तो यह कहा जाता है कि एक गलती तो पहले हो होचुकी है अब दूसरी गलती करना उचित नही है। यह विचार करने की बात है कि एम बी बी. एस की परीक्षा मे विश्व विद्यालय मे इस प्रकार की धान्दलिया चलती है। मै यह कहने पर विवश हू कि विश्व विद्यालय मे परीक्षा फल निकालने का ढंग ठीक नही है या यह कि कुछ और कनसीडरेशन्स है जिनके आधार पर परीक्षा फल निकाले जाते है। मै कहूंगा कि सरकार को इस बात पर ध्यान देकर उसको कंट्रोल करना चाहिये।

मै कुछ और बातो की ओर ध्यान आकर्षित करना चाहता हू। प्रतिपक्ष की ओर से जब कोअी बात कही जाती है तो कहा जाता है कि हमारे पास बहुत सी योजनाऐं है जिन पर अधिक खर्च करने की आवश्यकता है और फिर यह कहते हुऐ नये नये कर लगाये जाते है। लेकिन मै विधान सभा के सामने आडिट रिपोर्ट १९६२ के आधार पर यह कहना चाहता हू कि हमारे शिक्षण के बजेट मे किस प्रकार की धान्दलिया चलती है और यदि उन्हे रोका जाये तो हमारे पास कितना कर एकट्ठा होसकता है। उदाहरण के तौर पर यह बात सभा के सामने रखना चाहता हू। इस आडिट रिपोर्ट के पृष्ठ ३० पर पेरा १८ मे यह बतलाया गया है कि भूतपूर्व हैदराबाद सरकार के बुद्ध जयंती के उपलक्ष मे बीस हजार रुपये के खर्च से एक सार्वजनिक आश्रम १९५८ तक तैयार करने की मंजूरी दी थी। इस रिपोर्ट मे यह बतलाया

गया है कि इस काम पर ८ हजार रुपये खर्च होंगे लैकिन आगस्ट १९६७ तक भी यह सावनियर तैयार नहीं हुआ। और बाद में मालूम हुआ कि मई १९६१ तक भी यह तैयार नहीं किया गया। मैं उदाहरण के तौर पर यह बतला रहा हूं कि किस तरह से यह लीकेजेस हैं। और किस प्रकार हमारा शिक्षण का पैसा अनप्रोडकटिव कामों पर खर्च किया जारहा है। इसी आडिट रिपोर्ट के पृष्ठ २५ पेरा नंबर ७ पर यह बतलाया गया है कि Avoided Expenditure on purchase of Cameras for high schools यह बतलाया गया है कि हमारे विद्यार्थियोंको बतलानेके लिये केमेराज की जरूरत थी। इसका आर्डर प्लेस किया गया लैकिन हमारा सेंट्रल परचेज स्टोर्स यह नहीं समझ सका कि किस प्रकार के केमेरों की जरूरत है। डी. पी. आई के पत्र में यह बतलाया गया था कि (Cemera Kodak fairy powrful lense) लैकिन यह नहीं बतलाया गया था कि ('Fairly powerful lense') किस प्रकार का हो किस स्टेन्डर्ड का हो। इसका परिणाम यह हुआ कि जिस किसी फर्म को आर्डर दिया गया उसने बतलाया कि हमारे पास ३० रुपये से ३०० रुपये तक कीमत के केमेराज हैं आपको किस कीमत का चाहिये। दो वर्ष तक यह तत्र व्योहार चलता रहा। आखिर डिपार्टमेंट ने १७२ रुपये के हिसाब से केमेरे सपलाई करने के लिये आर्डर देदिया। इसके बाद आक्टोबर १९५८ में डी. पी. आई ने क्लेरिफिकेशन दिया कि यह केवल डिमान्स्ट्रेशन के लिये हैं ३० रुपये के केमेरे से भी हमारा काम चल सकता है। लैकिन १७२ रुपये के हिसाब से केमेरे खरीदे गये। इस प्रकार ५४०० रुपये अधिक खर्च किया गया।

इसी प्रकार और सभी चीजें हैं। यदि जगतियाल मल्टीपरपज हाईस्कूल में कामर्स कोर्स के लिये १३ टाइपराइटरस खरीदे गये जब कि वहां कामर्स कोर्स का कोओी विद्यार्थी नहीं था। इस पर साढे नौ हजार रुपये का खर्च किया गया। आज तक भी वह टाइपराइटरर्स वहां पडे हुओ हैं। आडिट रिपोर्ट में यह बतलाया गया ह कि जून १९६१ तक भी वे वैसे ही पडे हुओ थे। उनमे काम नहीं लिया गया। अन्त में मैं एक छोटी सी बात कहना चाहता हूं जो बहुत ही महत्व की है। आज ही की बात है कि हमारे पास उपाध्यक्ष का निर्वाचन हुआ है। को मालूम होगा कि आंध्र प्रदेश में और विशेषत: तेलंगाना प्रान्त में रीआर्गनाईजेशन के बाद कुछ बईलिंगुवल और ट्रईलिंगुवल प्रान्त भी है जैसे कि निजामबाद में मराठी बोलन वाला भाग भी है मेदक और नारायणखेड में तेलगु कंनड और मराठी भी बोली जाती है। इसी प्रकार आदिलाबाद का जिला है। मैं अपने नियेजिकवर्ग के संबन्ध से कहूंगा कि वहां हर लेवल पर प्रतिनिधित्व किया गया। वहां १३५ ग्राम हैं इनमें से १५ ग्रामों में कंनड भाषा बोली जाती ह २२ ग्रामों में मराठी बोली जाती ह। सरकार एक तरफ तो कहती है कि हम कंपलसरी प्राइमरी एजूकेशन की स्कीम लागू कर रहे हैं। लैकिन इस से क्या लाभ हो रहा है। आप इस सिद्धान्त को मानते हैं कि हर बच्चे को अपनी मात्रभाषा में पढने का अधिकार होना चाहिये लैकिन यह बात मेरी समझ में नहीं आती कि वहां के मराठी और कंनड भाषा-भाषी बच्चों को क्यों अपनी मात्रभाषा में शिक्षा प्राप्त करने के अधिकार से वंचित किया

जाता है। इन ३५ ग्रामों में मराठी और कंनड भाषाभाषी अपनी मातृभाषा में शिक्षा पाना चाहते हैं लेकिन सरकार की ओर से इसका कोई प्रबन्ध नहीं। यही नहीं बल्कि उनपर शिक्षण विभाग अधिकारियों द्वारा यह दबाव भी डाला जाता है कि अब तो आंध्र प्रदेश बन चुका है अब तुम्हें मराठी या कंनड में पढने की क्या आवश्यकता है यदि तुम इन भाषाओं में पढोगे तो तुम्हें नौकरियां नहीं मिलेंगे इस लिये तेलगु ही पढो। इस प्रकार अध्यापक भी कहते हैं। मैं यह बात माननीय मंत्रीजी की दृष्टि में लाना जरूरी समझता हूं और यह आशा करता हूं कि अल्प भाषिक लोगों के अधिकार का संरक्षण किया जायेगा।

इसी सबन्ध में मैं एक और बात की ओर मंत्रीजी का ध्यान आकर्षित करना चाहता हूं वह यह कि जहां मराठी पढने वाले हैं वहां कंनड अध्यापक भेजे जाते हैं और जहां कंनड, पढनेवाले हैं वहां उर्दू या कोई और भाषा के अध्यापक भेजे जाते हैं। इस ओर भी ध्यान देकर ठीक प्रबन्ध करना आवश्यक है।

यह भी कहा जाता है कि हमने बहुत से हाईस्कूल बनाये हैं। लेकिन खेद की बात है कि वहां पढाई का ठीक प्रबन्ध नहीं है। नारायणखेड ताल्लुके का हेड क्वारटर वहां के हाईस्कूल में कोई ग्रेजवेट टीचर न होने के कारन हालत यह है कि ४६ मे से केवल २ विद्यार्थी उत्तीर्ण होते हैं। वहां मुसलिम पापुलेशन होने के कारण हिन्दुस्तानी मीडियम तो है लेकिन पढाई की कोई व्यवस्था नहीं है। हमारे पास शिक्षण पर व्यय तो काफी रुपया किया जाता है किन्तु प्रबन्ध ठीक ढंग से न होने के कारण लोगों को लाभ नहीं पहुंचता। मैं आशा करता हूं कि हमारे शिक्षण मंत्रीजी इन तमाम बातों पर विचार करके ठीक प्रबन्ध करेंगे।

आप ने मुझे जो समय दिया उसके लिये मैं आपका आभारी हूं।

శ్రీ జి. వెంగలరావు (ఖమ్మం):— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఇప్పుడు మనం 22 కోట్లు రూపాయలు విద్యాశాఖమీద ఖర్చుపెడుతున్నామంటె, ఇది మన బడ్జెటులో అయిదవభాగము అన్నమాట. ఇంతఖర్చు చేయకున్నప్పటికి కూడా ఈ విద్యా విషయంలో ఇంకా చాలా కొర్కెలు అట్లే ఉండిపోయినాయి. ఇప్పుడే పత్రికలలో చూస్తున్నాము. హైదరాబాదులో, బెజవాడలో, ఇంకా అనేక ప్రాంతాలలో educational institution లో admissions కు అవకాశంలేదని ప్రతిపక్షనాయకులు సుందరయ్యగారు అనేకము చెప్పారు. ఇంకా ఎన్నో ఉన్నాయి. కాని 22 కోట్లు మనం విద్యాశాఖమీద ఖర్చుపెడుతున్నప్పుడు, మనము పన్నులు వేయడానికి ఒప్పుకొనేటటువంటి పరిస్థితిలో లేము. ఒక్కరూపాయి పన్ను వేసినా మనం ఇవ్వడానికి తయారుగాలేము. ఒక విద్యాశాఖలోనే ఈవేళ మనకోర్కెలు తీర్చుకోదలచుకొంటే, ఇంకా 5, 6 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరానికి సరిపోతుందేమో అనుకొంటున్నాము. మనము ఇంకా చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. ఆకలివేసినవాడు ఒకేసారి అంతా తినాలంటె, సాధ్యంకాదు. అదే

విధంగా ఈ అభివృద్ధి క్రమేణా జరగవలసియుంటుంది. ఎంతో అభివృద్ధిని సాధించామని ఈ లెక్కలు చెప్పుతున్నాయి. మొదటి పంచవర్ష ప్రణాళికలో సుమారు 2. 60 లక్షలు ఖర్చుపెడితే, రెండవ ప్రణాళికలో సుమారు 10 కోట్లు ఖర్చు పెట్టాము. మూడవ ప్రణాళికలో సుమారు 22 కోట్లు ఖర్చుపెడుతున్నాము. ఇది అభివృద్ధికాదా అని అడుగుతున్నాను. కనుక మనం అభివృద్ధిని సాధించలేదని చెప్పితేమాత్రం, అది యదార్థం కాదు. తెలంగాణా విద్యావిషయం గురించి కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను. ఇప్పుడు సుందరయ్యగారు చెప్పినట్లు ఇది వెనుకబడి ఉన్నది. కాని అధికారులు మంత్రిగారు ఇక్కడ బ్రహ్మాండమైన అభివృద్ధి extension జరుగుతున్నదని చెప్పుతున్నారు. కాని మన బడ్జెటులో figures ratio ప్రకారం, తెలంగాణాకు ఎంత ఖర్చుపెడుతున్నారని అడుగుతున్నాను. Poly-technics విషయం చెప్పారు. శ్రీకాకుళంలో poly-technic పెట్టిన తరువాత ఆంధ్రప్రాంతములో అన్ని జిల్లాలలోను అన్నిచోట్ల poly-technics వచ్చినాయి. ఒక్కొక్క జిల్లాలో రెండుకూడా ఉన్నాయి. మరి third plan లో ప్రతి జిల్లాకు ఒక poly-technic పెట్టాలనే మన విధానాన్ని ప్రకటించాము. మరి ఈ సంవత్సరం ఎక్కడ పెడుతున్నారని అడుగుతున్నాను. తెలంగాణాలో ఇంకా నాలుగు జిల్లాలకు poly-technics లేవు. ఇకముందైనా ఆ ప్రాంతాలలో పెట్టడానికి ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. High-Schools విషయంలో పరిస్థితి అధ్వాన్నంగా వున్నది. మనకు ఒకవిధానం అలవాటు అయిపోయింది. తెలంగాణాలో ఏదైనా పనికివచ్చేటటువంటి rules ఉంటె, అది కాదని, అక్కడ Andhra Rules పెట్టడం జరుగుతుందిగాని, తెలంగాణాలో ఇదివరకే పనికివచ్చేటటువంటి Rules ఉన్నట్లయితే, అవిమాత్రం పెట్టడానికి ప్రభుత్వము తయారుగాలేదు. తెలంగాణా schools కు, Andhra pattern of staff ఇవ్వమంటే ప్రభుత్వము మాదగ్గర డబ్బులేదని చెప్పుతున్నది. కాని మరి తెలంగాణా pay scales ఎందుకు ఉంచలేదని అడుగుతున్నాను. తెలుగు పండిట్స్ లేకుండా, హిందీ పండిట్స్ లేకుండా, pattern of staff లేకుండా పాఠశాలలు పెడుతున్నారు, ఎంతమంది పాడైపోవాలని ఈ విధంగా చేస్తున్నారు అని అడుగుతున్నాను. ఇంకా తెలంగాణాలో చాలా బాధలు ఉన్నాయి. తెలంగాణాలో taken over high schools, colleges ఉన్నాయి. అవితీసుకొని 4, 5 సంవత్సరములైనప్పటికినీ, ఇంతవరకు ఆ staff ను regularise చేయలేదు. వారికి increments ఇవ్వడంలేదు. మరి 22 కోట్లు ఖర్చుపెడుతున్నారు, కాని, ఇదంత పెద్దపెద్ద ఆఫీసర్లు కొరకు ఖర్చుపెట్టడం జరుగుతున్నదే గాని అసలు విద్యాభివృద్ధికి ఖర్చు పెట్టడంలేదు. Joint Director అని, Deputy Director అని ఈ విధంగా ఈ పెద్ద ఉద్యోగాల పెరిగిపోయినాయి గాని, education కోసం ప్రయత్నం చేయడం సున్న. High schools ను higher secondary schools గా upgrade చేస్తే, ఇప్పటికి ఎవరైన syllabus పంపించారా అని అడుతున్నాను. అంతేకాదు grants release చేయడంలో చాలా జాప్యం జరుగుతున్నది. గవర్నమెంటు release చేసినప్పటికి కూడా రెండు నెలలుగా Director'soffice లోనె ఆ కట్టలు అట్లాగె పడి ఉంటున్నాయి. ఇప్పుడే సుందరయ్యగారు చెప్పి

जाता है। इन ३५ ग्रामों में मराठी और कंनड भाषाभाषी अपनी मातृभाषा में शिक्षा पाना चाहते हैं लेकिन सरकार की ओर से इसका कोई प्रबन्ध नहीं। यही नहीं बल्कि उनपर शिक्षण विभाग अधिकारियों द्वारा यह दबाव भी डाला जाता है कि अब तो आंध्र प्रदेश बन चुका है अब तुम्हें मराठी या कंनड में पढने की क्या आवश्यकता है यदि तुम इन भाषाओं में पढोगे तो तुम्हें नौकरियां नहीं मिलेंगे इस लिये तेलगु ही पढो। इस प्रकार अध्यापक भी कहते हैं। मैं यह बात माननीय मंत्रीजी की दृष्टि में लाना जरूरी समझता हूं और यह आशा करता हूं कि अल्प भाषिक लोगों के अधिकार का संरक्षण किया जायेगा।

इसी सबन्ध में मैं एक और बात की ओर मंत्रीजी का ध्यान आकर्षित करना चाहता हूं वह यह कि जहां मराठी पढने वाले हैं वहां कंनड अध्यापक भेजे जाते हैं और जहां कंनड, पढनेवाले हैं वहां उर्दु या कोई और भाषा के अध्यापक भेजे जाते हैं। इस ओर भी ध्यान देकर ठीक प्रबन्ध करना आवश्यक है।

यह भी कहा जाता है कि हमने बहुत से हाईस्कूल बनाये हैं। लेकिन खेद की बात है कि वहां पढाई का ठीक प्रबन्ध नहीं है। नारायणखेड तालुके का हेड क्वार्टर वहां के हाईस्कूल में कोई ग्रेजवेट टीचर न होने के कारन हालत यह है कि ४६ मे से केवल २ विद्यार्थी उत्तीर्ण होते हैं। वहां मुसलिम पापुलेशन होने के कारण हिन्दुस्तानी मीडियम तो है लेकिन पढाई की कोई व्यवस्था नहीं है। हमारे पास शिक्षण पर व्यय तो काफी रुपया किया जाता है किन्तु प्रबन्ध ठीक ढंग से न होने के कारण लोगों को लाभ नहीं पहुंचता। मैं आशा करता हूं कि हमारे शिक्षण मंत्रीजी इन तमाम बातों पर विचार करके ठीक प्रबन्ध करेंगे।

आप ने मुझे जो समय दिया उसके लिये मैं आपका आभारी हूं।

(శ్రీ) జి. వెంగళరావు (ఖమ్మం):— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఇప్పుడు మనం 22 కోట్లు రూపాయలు విద్యాశాఖమీద ఖర్చుపెడుతున్నామంటె, ఇది మన బడ్జెటులో అయిదవభాగము అన్నమాట. ఇంతఖర్చు చేయకున్నప్పటికి కూడా ఈ విద్యా విషయంలో ఇంకా చాలా కోర్కెలు అట్లే ఉండిపోయినాయి. ఇప్పుడే పత్రికలలో చూస్తున్నాము. హైదరాబాదులో, బెజవాడలో, ఇంకా అనేక ప్రాంతాలలో educational institution లో admissions కు అవకాశంలేదని ప్రతిపక్షనాయకులు సుందరయ్యగారు అనేకము చెప్పారు. ఇంకా ఎన్నో ఉన్నాయి. కాని 22 కోట్లు మనం విద్యాశాఖమీద ఖర్చుపెడుతున్నప్పుడు, మనము పన్నులు వేయడానికి ఒప్పుకోనేటటువంటి పరిస్థితిలో లేము. ఒక్కరూపాయి పన్ను వేసినా మనం ఇవ్వడానికి తయారుగా లేము. ఒక విద్యాశాఖలోనే ఈవేళ మనకోర్కెలు తీర్చుకోదలచుకొంటే, ఇంకా 5, 6 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరానికి సరిపోతుందేమో అనుకొంటున్నాము. మనము ఇంకా చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. అన్నీ చేసినవాడు ఒకేసారి అంతా తీర్చాలంటె, సాధ్యంకాదు. అదే

విధంగా ఈ అభివృద్ధి క్రమేణా జరగవలసియుంటుంది. ఎంతో అభివృద్ధిని సాధించాము అని ఈ లెక్కలు చెప్పుతున్నాయి. మొదటి పంచవర్ష ప్రణాళికలో సుమారు 2. 60 లక్షలు ఖర్చుపెడితే, రెండవ ప్రణాళికలో సుమారు 10 కోట్లు ఖర్చు పెట్టాము. మూడవ ప్రణాళికలో సుమారు 22 కోట్లు ఖర్చుపెడుతున్నాము. ఇది అభివృద్ధికాదా అని అడుగుతున్నాను. కనుక మనం అభివృద్ధిని సాధించలేదని చెప్పితేమాత్రం, అది యదార్థం కాదు. తెలంగాణా విద్యావిషయం గురించి కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను. ఇప్పుడు సుందరయ్యగారు చెప్పినట్లు ఇది వెనుక బడి ఉన్నది. కాని అధికారులు మంత్రిగారు ఇక్కడ బ్రహ్మాండమైన అభివృద్ధి extension జరుగుతున్నదని చెప్పుతున్నారు. కాని మన బడ్జెటులో figures ratio ప్రకారం, తెలంగాణాకు ఎంత ఖర్చుపెడుతున్నారని అడుగుతున్నాను. Poly-technics విషయం చెప్పారు. శ్రీకాకుళంలో poly-technic పెట్టిన తరువాత ఆంధ్రప్రాంతములో అన్ని జిల్లాలలోను అన్నిచోట్ల poly-technics వచ్చినాయి. ఒక్కొక్క జిల్లాలో రెండుకూడా ఉన్నాయి. మరి third plan లో ప్రతి జిల్లాకు ఒక poly-technic పెట్టాలనే మన విధానాన్ని ప్రకటించాము. మరి ఈ సంవత్సరం ఎక్కడ పెడుతున్నారని అడుగుతున్నాను. తెలంగాణాలో ఇంకా నాలుగు జిల్లాలకు poly-technics లేవు. ఇకముందైనా ఆ ప్రాంతాలలో పెట్టడానికి ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. High-Schools విషయంలో పరిస్థితి అధ్వాన్నంగా వున్నది. మనకు ఒకవిధానం అలవాటు అయిపోయింది. తెలంగాణాలో ఏమైనా పనికివచ్చేటటువంటి rules ఉంటె, అది కాదని, అక్కడ Andhra Rules పెట్టడం జరుగుతుందిగాని, తెలంగాణాలో ఇదివరకే పనికివచ్చేటటువంటి Rules ఉన్నట్లయితే, అవిమాత్రం పెట్టడానికి ప్రభుత్వము తయారుగాలేదు. తెలంగాణా schools కు, Andhra pattern of staff ఇవ్వమంటే ప్రభుత్వము మాదగ్గర డబ్బులేదని చెప్పుతున్నది. కాని మరి తెలంగాణా pay scales ఎందుకు ఉంచలేదని అడుగుతున్నాను. తెలుగు పండిట్స్ లేకుండా, హిందీ పండిట్స్ లేకుండా, pattern of staff లేకుండా పాఠశాలలు పెడుతున్నారు, ఎంతమంది పాడైపోవాలని ఈ విధంగా చేస్తున్నారు అని అడుగుతున్నాను. ఇంకా తెలంగాణాలో చాలా బాధలు ఉన్నాయి. తెలంగాణాలో taken over high schools, colleges ఉన్నాయి. అవితీసుకొని 4, 5 సంవత్సములైనప్పటికినీ, ఇంతవరకు ఆ staff ను regularise చేయలేదు. వారికి increments ఇవ్వడంలేదు. మరి 22 కోట్లు ఖర్చుపెడుతున్నారు, కాని, ఇదంత పెద్దపెద్ద ఆఫీసర్లు కొరకు ఖర్చుపెట్టడం జరుగుతున్నదే గాని అసలు విద్యాభివృద్ధికి ఖర్చు పెట్టడంలేదు. Joint Director అని, Deputy Director అని ఈ విధంగా ఈ పెద్ద ఉద్యోగాల పెరిగిపోయినాయి గాని, education కోసం ప్రయత్నం చేయడం సున్న. High schools ను higher secondary schools గా upgrade చేస్తే, ఇప్పటికి ఎవరైన syllabus పంపించారా అని అడుతున్నాను. అంతేకాదు grants release చేయడంలో చాలా జాప్యం జరుగుతున్నది. గవర్నమెంటు release చేసినప్పటికి కూడా రెండు నెలలుగా Director'soffice లోనె ఆ కట్టలు అట్లాగె పడి ఉంటున్నాయి. ఇప్పుడే సుందరయ్యగారు చెప్పి

నట్లుగా, ఉపాధ్యాయులకు చాలా కష్టాలు ఉన్నాయి. వారికి జీతాలు ఎక్కువగా కావాలి. కాని మనం డబ్బు దగ్గరకు వచ్చేటప్పటికి నోరు ఎత్తలేకుండా పోతున్నాము. దీనికి కేటాయింపు 22 కోట్లు అని బడ్జెటులో చూపేటప్పటికీ, మళ్ళీ మంత్రిగారిని ఇంకేదైనా అడగాలంటే నోరు రావడంలేదు. ఈ సంవత్సరం అయిదు కోట్లు పన్నులు వేయాలంటే papersలో ఆందోళన చెప్పనవసరంలేదు. కార్యక్రమాల జాబితా చూస్తే మాత్రం, ఇంకొక 100 కోట్లు కావలసి యుంటుంది, అందుచేత ప్రభుత్వము చేస్తున్నటువంటి కార్యక్రమాలలో మన మంతా సహకరించాలి. ఇప్పుడు ఈ విద్యాశాఖ చాలా సుందరకొడిగా పని చేస్తున్నది. ఆ విధంగా కాకుండా ఈ శాఖ చురుకుతనంతో పని చేసేటట్లు చూడాలని, ఈ 22 కోట్లు సక్రమంగా ఖర్చు అయ్యేటట్లు చూడాలని syllabus సకాలంలో స్కూళ్లకు వచ్చేటట్లు చేయాలని, తెలంగాణా schools అన్నింటికి కూడా ఆంధ్ర pattern of staff వెంటనే ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఇదివరకు Part I మంజూరు అయింది, Part II కు వెంటనే మంజూరు చేయ వలసిందని కోరుతున్నాను. దీనిలో డబ్బు లేదు కాబట్టి తెలంగాణా Region ఉన్నటువంటి డబ్బు ఇవ్వాలనేటటువంటి వాదన మాత్రం సరి అయినటువంటిది కాదు. Telangana Regional Committee ది ఎందుకు ఇవ్వాలి. ఈ బడ్జెట్‌లో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు ఖర్చు పెట్టేటటువంటి మొత్తాలయొక్క ratio చూపించండి అని అడుగుతున్నాను. ఆ figures చూపించకుండా, ఈ బండ అంకెలు చూపి డబ్బు ఇవ్వకుంటె మేము తయారుగాలేము. తెలంగాణా కొరకు ఎంత ఖర్చు పెడుతున్నారో ఆ లెక్కలు చూపించి రుజువు చేయండి అని అడుగుతున్నాను. ఇదేరకంగా గనుక schools నడిపిస్తే, అవి ఇంకా అధ్వాన్న పరిస్థితిలో వెళ్లడానికి అవకాశం ఉన్నది. అందుచేత ఈ కార్యక్రమంలో మంత్రిగారు personal interest తీసుకోకపోతె అయ్యేపని కాదని, కనుక వారు personal interest తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ దామోదరరెడ్డి (పాద్‌నగర్) :— అధ్యక్షా, నేను విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. భాషారాష్ట్రాలు ఏర్పడిన తరువాత ఈ medium of education ఏదైతే ఉన్నదో అది ఆయా రాష్ట్రముయొక్క భాషలో జరగాలనే ఒక నిర్ణయానికి వచ్చాము. అదేవిధముగా మన ఆంధ్ర రాష్ట్రములో తెలుగు medium లో ఈ విధానం జరుగుతున్నది మంచిదే. కాని, ఈ భాషారాష్ట్రాలు ఏర్పడిన తరువాత. ఒకవైపుఏమో ప్రాంతీయ భాషలోనే విద్యాబోధన జరగాలని చెప్పుతూ, ఇంకొకవైపు ఎవరైతే అటువంటి విధానాన్ని ఇక్కడ కూర్చొని చేస్తున్నామో, అటువంటి మనమే, మన పిల్లలను English medium schools లో join చేస్తున్నాము. అంటే దీంట్లో ఏదో ఒక defect ఉన్నదన్నమాట. ఇప్పుడు తెలుగులో బోధించే విధానం సక్రమంగా లేదని, ఇంతకుముందు ఉన్న పాత పద్ధతే బాగా ఉన్నదనేటటువంటి నిర్ణయానికే వస్తున్నామన్నమాట. English schools పైన చాలా pressure ఉంటున్నది. వాటిలో seats కొరకు నానా

అవస్థలు పడుతున్నారు. దానికి ఎన్నో recommendations, తీసుకొని లంచాలు కూడా ఇవ్వవలసి వస్తున్నది. ఇంకా donations ఇచ్చికూడా వాళ్ల పిల్లలను ఆ schools లో join చేస్తున్నారు. కాని దేశంలో ఉన్న మొత్తం జనానికి ఏమో, వాళ్ల పిల్లలకు తెలుగు medium లో అవకాశం కలిగిస్తున్నాము. కనుక దీంట్లో ఉన్నటువంటి defect గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఎప్పుడైతే ఈ విధానం సక్రమంగా లేదో అప్పుడు తప్పకుండా దీనినిగురించి ఆలోచన చేయవలసియుంటుంది. దీనికొరకు ఒక కమిటీ వేసి ఆలోచనచేసి English medium బాగున్నదనుకుంటే తాలూకా లెవెల్‌లో English medium Schools ఏర్పాటుచేస్తే సామాన్యజనానికి అందుబాటులో ఉంటాయి. మన రాష్ట్ర భాషలు మంచిపద్ధతిలో వచ్చేవరకు తాలూకా లెవెల్‌లో English medium Schools ఏర్పాటుచేయాలి.

సిలబస్ విషయంలో ప్రభుత్వానికి ఒక adamant policy లేదు ; క్షణ క్షణం మారుస్తున్నారు. ఈ సంవత్సరం సిలబస్‌లో కొన్ని పుస్తకాలు పెట్టుతారు. వచ్చేసంవత్సరం అవి బాగుండలేదని యింకెవరో గ్రంథకర్త వ్రాసిన పుస్తకాలు రికమెండ్ చేస్తారు. దీనివల్ల ప్రతిసంవత్సరం పుస్తకాలు కొంటూనే ఉండాలి. 10 సంవత్సరాలకు ఒకసారి సిలబస్ మారిస్తే బాగుంటుంది. ఒక కుటుంబంలో చదువుకునే పిల్లలు ఉంటున్నప్పుడు ఒకరికి కొన్న పుస్తకాలు, తరువాత సంవత్సరం ఆ కుటుంబంలోనే యింకొక పిల్లవానికి పనికివస్తాయి. లేనిచో ఏ సంవత్సరాని కాసంవత్సరం పైక్లాసుకుపోయే పిల్లవానికి, అతనికంటె క్రిందిక్లాసులోకి వచ్చేవానికి కూడా పుస్తకాలు కొంటూఉండాలి. అందువల్ల adamant గా 10 సంవత్సరాలకు ఒకే సిలబస్ ఉండాలంటే మంచిదిగా వుంటుంది. దానివల్ల ఇంకొకలాభం కూడ ఉంటుంది. ఒక కుటుంబంలో ఒక పిల్లవాడు 6 వ క్లాసుకుపోయి, చిన్నకుర్రవాడు 5 వ తరగతికి వస్తే అతడికి 6 వ తరగతి పిల్లవాడు ట్యూటరుగా పాఠాలు చెప్పటానికి అవకాశం ఉంటుంది. దానివల్ల ఆ కుటుంబానికి ఎంతో లాభం అవుతుంది. ఇప్పుడు ప్రతిసంవత్సరం సిలబస్ మార్చుటవల్ల చాల ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల సిలబస్‌గురించి స్పష్టంగా ఒక పాలసీకావాలి. Textbooks nationalisation గురించి ఉన్నది. చౌకధరలకు లక్షల పుస్తకాలు లభిస్తున్నాయని చెప్పారు. మంచిదే కాని ఈసంవత్సరం నాల్గవ తరగతి text book మార్చినారు. 8 వ తరగతి text book మార్చినారు. అయితే లక్షలు ఖర్చుపెట్టి నేషనలైజ్‌చేసి, గవర్నమెంటు ముద్రణాలయంలో ప్రింట్‌చేసి మళ్ళీ ప్రతి సంవత్సరం మారుస్తూంటే ప్రైవేటువారికి యిస్తుంటే మంచిదికాదు.

నిర్బంధ ప్రాథమిక విద్య వచ్చినతరువాత బీద పిల్లలకు మద్యాహ్న భోజన వసతికల్పించాము, రెండు స్కీములు ఉన్నవని అన్నారు. గ్రామాలలో ఇప్పుడు Blockwise గా 1 వెయ్యి మొదలు 1100/– ల వరకు mid-day meals క్రింద విద్యాశాఖ నుంచి డబ్బు వస్తోంది. కనీసం ఒక Block లోని 10 గ్రామాలలో

ఈపద్ధతి అవలంబించమని చెప్పారు. కనీసం ఒక పాఠశాలలో 20 మంది పిల్లలకు వసతి ఏర్పాటు చేయాలి. ఇది 16 న. పై. ల స్కీము. Proportionate గా సెంట్రల్ గవర్నమెంటు 8 న. పై. లు, రాష్ట్రప్రభుత్వం 4 న. పై. లు యిస్తే గ్రామ పంచాయితీ మేరు పంచాయితి సమితి ఏరు, local contribution కూడ ఉన్నది. ఈ విధంగా 20 పిల్లలకు [illegible] ము పెట్టితే నెలకు రూ. 100/— లు అవుతుంది. 10 గ్రామాలలో పెట్టితే విద్యాశాఖవారు [illegible] డబ్బు ఒక నెలకు సరిపోతుంది. మళ్లీ నెలలో పంచాయితీ సమితి [illegible] ఉండదు. ఒక నెల ప్రారంభించి మరుసటి నెలలో [illegible] అభిప్రాయం ఏర్పడుతుంది. ఇప్పుడు mid-day meals [illegible] ఆపి వేయాలి.

Primary education విధానంలో Missionary schools [illegible] అవటానికి కారణం అక్కడ lady-teachers [illegible]. [illegible] ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో lady teachers ను ఎక్కువ అవకాశం [illegible] సాగుతుంది. మన విద్యావిధానం అభివృద్ధిచెంది [illegible] అంటున్నాము. దానికి ప్రతి Block level లో, [illegible] Junior Industrial Schools పెట్టితే చాల బాగుంటుంది. [illegible] Arts colleges పెట్టుటవలన ప్రయోజనం లేదు. డిగ్రీలు పొందినంత మాత్రాన [illegible] లాభం కలగదు. Technical hands, Doctors, Engineers, Mechanical Supervisors, మొదలైనవారు చాల అవసరం. దానికి [illegible] Junior Industrial Schools తెరిస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం (విశాఖపట్నం):—అధ్యక్షా, [illegible] ముందుగానే మొట్టమొదట నాకు, యూనివర్శిటీస్‌కు యిచ్చే గ్రాంట్సులో చాల వ్యత్యాసం కనిపించింది. ఉస్మానియా యూనివర్శిటీకి 74 లక్షలు, ఆంధ్ర యూనివర్శిటీకి 15 లక్షలు చిల్లర, తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీకి 17 లక్షల చిల్లర ఉన్నది. ఈ మూడు యూనివర్శిటీస్ సమాన ప్రతిపత్తిలో ఉండాలి కాబట్టి ఒకే మోస్తరుగా గ్రాంట్సు యివ్వటానికి మంత్రిగారు యిన్నం చేయాలని ప్రార్థిస్తున్నాను.

యూనివర్శిటీ లెవెల్‌లో ఆడవాళ్ల విద్యకు పెట్టిన ఖర్చుకు, మొగపిల్లల విద్యకు పెట్టిన ఖర్చుకు చాల భేదం కనిపించింది. 85 లక్షలు మొగపిల్లలకు, 6½ లక్షలు ఆడపిల్లలకు ఉన్నది. ప్రతిచోట ఆడపిల్లలు చదువుకొనుటకు చాల ఉత్సాహంగా ఉన్నారు. స్కూలు ఫైనల్ వరకు వచ్చేవారు అంతటితో ఆగిపోవటానికి వీలులేదు. పూర్వపు పద్ధతులు మారిపోయినవి. స్కూలు ఫైనల్ స్టేజి వచ్చేసరికి పెళ్ళిళ్ళు కావు. అందువల్ల తప్పకుండ చదివించవలసి వస్తోంది. మన రాష్ట్రంలో ఆడపిల్లల కాలేజీలు చాల తక్కువగా ఉన్నవి. విశాఖపట్నంలోని గర్ల్సు హైస్కూలును కాలేజిక్రింద మార్చవలెనని కోరుతూ 7 సంవత్సరముల నుండి ప్రభుత్వానికి అభ్యర్థనలు యిచ్చారు.

Sri P. V .G. Raju:—We have started women's college in Vizianagaram and Kakinada. You know it.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ఇంకా హెచ్చుగా కావాలి. ఆడపిల్లలు నూటికి 50 మంది ఉన్నారు. అన్నిచోట్ల చదువుతున్నారు; వారికి కాలేజెస్ కావాలి. విజయనగరంలో కాలేజి ఉంటే చాల సంతోషమే. కాని 17 సంవత్సరముల వయస్సున్న ఆడపిల్లలు తల్లిదండ్రులను వదిలి అటు విజయనగరం వెళ్ళలేరు, ఇటు కాకినాడ వెళ్ళలేరు. Sentimental గా తల్లిదండ్రులు, తమ ఆడపిల్లలను మగవారున్న mixed colleges కు పంపటం చాల కష్టముగా ఉన్నదని complaint చేస్తున్నారు. ఆకారణంచేత ఆడపిల్లలకు కాలేజీలు యింకా హెచ్చు చేయాలని ప్రార్థిస్తున్నాను.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, అంతా సంస్కృతం నేర్చుకోవాలి, అది అన్నింటికి మాతృక అని భారత రిపబ్లిక్ అధ్యక్షులనుంచి చాల ఉపన్యాసాలు చేశారు. కాని ప్రభుత్వంవారు సంస్కృత విద్యకొరకు హెచ్చుగా యత్నం చేయలేదు. ప్రొవిజన్ 47 వేలు ఉన్నవి. అవి మా ఒక్క ప్రాంతంలోనే ఉన్నది. అది చాలదు. ప్రతి జిల్లాలో సంస్కృత విద్యాభివృద్ధికోసం సర్వప్రయత్నాలు చేయాలని ప్రార్థిస్తున్నాను. ఈ సంస్కృత పండితులయొక్క స్టేటస్ తక్కువే. స్కేల్స్ తక్కువే, యూనివర్శిటీలలో, కాలేజీలలో - మామూలుగా ప్రొఫెసర్స్‌కు, లెక్చరర్స్‌కు ఎంత విజ్ఞానం ఉంటుందో, యీ సంస్కృతపండితులకు వాళ్ళసబ్జక్ట్స్‌లో అంతకన్నా హెచ్చు అయిన విద్వత్తు ఉంటుంది. వాళ్లు బి. ఎ; ఎం. ఎ పాస్ కాలేదన్న కారణంచేత; ఇంగ్లీషువిద్య విజ్ఞానం వారికి లేదన్న కారణంచేత— వాళ్ల సబ్జక్ట్స్‌లో వారు చాలా ఉత్తీర్ణులైనప్పటికీ - వారికి స్టేటస్, స్కేల్స్ చాలా తగ్గించి ఇస్తున్నారు. ఈ విషయం ముఖ్యంగా మంత్రిగారు దృష్టిలో ఉంచుకోవాలని, వారికి తగినటువంటి స్టేటస్, స్కేల్స్ హెచ్చుచేయటానికి యత్నం చేయాలని నేను ప్రార్థిస్తున్నాను.

సైనికస్కూలు స్టార్ట్‌చేశారని విన్నాము; చాలా సంతోషమైన వార్త. ఈ సైనికస్కూలు అభివృద్ధి పొందాలని నేను ఆశిస్తున్నాను. విశాఖపట్నం జిల్లాలో గ్రామీణులందరికి పనికివచ్చేందుకు ఒక రూరల్ హాయ్యర్ ఇన్‌స్టిట్యూట్ కోసం గ్రాంటు ఇమ్మనమని రెండు మూడు దఫాలు గవర్నమెంటును నేను అడిగాను. 200 ఎకరాల భూమికూడ సంపాదించాము. ఒక రూరల్ హాయ్యర్ ఇన్‌స్టిట్యూట్‌కు సంవత్సరానికి 5 లక్షల రూపాయలు చొప్పున మూడు సంవత్సరాలు ఇచ్చినట్లయితే, సెంట్రల్ గవర్నమెంటుదగ్గరనుండి 65 లక్షల గ్రాంటు రావటానికి అవకాశం ఉన్నది. రెండు, మూడు, నాలుగు, ఐదు దఫాలు నేను గవర్నమెంటును కోరిఉన్నాను. కాని వారు ఇవ్వలేదు. 22 కోట్లు గవర్నమెంటు బడ్జెట్ మేనేజ్ చేస్తున్న మంత్రిగారు తప్పకుండా 5 లక్షల రూపాయలు సంపాదించి, యీ రూరల్ హాయ్యర్ ఇన్‌స్టిట్యూట్‌కు సహాయం చేయాలని నేను మనవిచేసుకొంటున్నాను. దీనికొరకు సంపాదించిన 200 ఎకరాల స్థలం

పాలేరు రోడులో - ఘాట్ రోడ్ దగ్గర - ఉన్నది. అది చాలా చదునైన మంచి స్థలం. దానిని ఒక పాత కాంగ్రెస్‌వాది దానం చేసిఉన్నాడు. అందుచేత యీ అడ్వాన్టేజ్ తీసుకొని 5 లక్షల రూపాయలుచొప్పున మూడు సంవత్సరాలు ఇవ్వవలసినదని నేను ప్రార్థిస్తున్నాను.

కాలేజీలలో ఎడ్మిషన్స్ విషయంలో ఇంకా పాత పద్ధతులే చాలా ఉన్నాయి. మంత్రిగారు మొట్టమొదట చేసినటువంటి ప్రొనౌన్స్‌మెంట్‌లో కాలేజెస్ అన్నింటిలో ఎడ్మిషన్స్ మెరిట్‌పైన చేస్తామని చెప్పారు. చాలా సంతోషం వేసింది. కాని అది ఫలోన్ముఖంఅయినట్టుగా, ఫలితంలోకి వచ్చినట్లుగా కనుపించదు. మనదేశంలో ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ బాగుపడాలంటే-ముఖ్యంగా ప్రొఫెషనల్ కాలేజెస్‌లో ఎడ్మిషన్స్ మెరిట్‌పైన చేసినట్లయితే బాగుంటుంది. అంతమందిని మెరిట్‌పైన ఎడ్మిషన్స్ ఇవ్వటానికి, ఏవో పాత కారణాలవల్ల ఇబ్బంది అయితే నూటికి 80 మందినైనా మెరిట్‌పైన తీసుకోటానికి సర్వ యత్నాలు చేయవలసిందిగా నేను ప్రార్థిస్తున్నాను. ఇందాక ఒక మిత్రులు చెప్పినట్లు—మనం ఒక దేశంలో ఉన్నామో, అనేక దేశాలలో ఉన్నామో తెలియని మోస్తరుగా యీ మైగ్రేషన్ సర్టిఫికేట్స్‌తో విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్నది. ఒక యూనివర్శిటీ ఏరియానుండి మరొక యూనివర్శిటీ ఏరియాకు విద్యార్థులు రావాలంటే మైగ్రేషన్ సర్టిఫికేట్స్ అవసరమని-ఇంటర్ నేషనల్ టారిఫ్ వాల్స్ మోస్తరుగా ఒక యూనివర్శిటీకి ఒక యూనివర్శిటీకి మధ్య ఎడ్యుకేషనల్ వాల్స్ కడుతున్నారు. ఈ వాల్స్ పడగొట్టటంకోసం సర్వయత్నాలు చేయవలసిందిగా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. వైస్ చాన్సలర్స్ అందరూ విద్వత్‌వేత్తలు. యూనివర్శిటీస్ అటానమస్ బాడీస్. వారు చెప్పినట్లుగా మనం వినాలి అనే భావం సంపూర్ణంగా ఇటువంటి విషయాలలో మాత్రం వదలుకోవాలి. "ఇంటిగ్రేషన్-ఇంటిగ్రేషన్" అని మనం అనుకొంటున్న సమయంలో, ఒకే దేశంలో ఒక కుర్రవాడు ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి వెళ్లి చదువు కోటానికి అవకాశం లేకపోతే అది ఇంటిగ్రేషన్‌కు చాలా ఇబ్బంది అయ్యే ఏర్పాటు అవుతుందని మనవిచేస్తున్నాను. ప్రతివారికి విద్య నేర్చుకోవాలనే ఉత్సాహం ఉన్నటువంటి యీ రోజుల్లో ఎప్పుడైతే మనిషికి (frustration) వస్తుందో అప్పుడు అతడు నేషనల్ ఇంటిగ్రేషన్‌కొరకు పాటుబడకపోవటమే కాకుండా, అతనిలో ఎందుకూ పనికిరాని మనోతత్వం పెంచేటటువంటివాళ్లు అవుతారని మనవిచేస్తున్నాను. మనదేశంలో ఎంత త్వరలో యీ యూనివర్శిటీల మధ్య ఉన్నటువంటి అడ్డంకులు-అడ్డుగోడలు-పోతాయో, అంత త్వరలో మన దేశం బాగుపడుతుంది. కాబట్టి మంత్రిగారు యీ విషయమై సర్వవిధములైన యత్నాలు చేయవలసినదని నేను మనవిచేస్తున్నాను.

ఈ టెక్స్ట్‌బుక్స్ విషయంలో చాలా గల్లంతుగా ఉన్నదని మనవిచేస్తున్నాను. దానికి కూడ పాలిటిక్స్ తీసుకువచ్చేశారు. పుస్తకాలు అచ్చువేయటము చాలా బాగున్నది. అది నేషనలైజ్‌చేశారు; చాలా బాగా ఉన్నది. కాని, పుస్తకాలు అమ్మటానికి జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలు ఎక్కడ

ఏజన్సీనో నాకు బోధపడటం లేదు. ఇది చాలా వికృతమైన ఏర్పాటు. అది ఎంత వేగిరం తప్పిస్తే అంత మంచిది. ఆ వికృతానికితోడు వారికి పుస్తకాల సప్లయికూడ చాలా ఆలస్యంగా జరుగుతున్నది. మాకు పుస్తకాలు అందటం లేదని; అసలు సిలబస్ ఏమిటోకూడ మాకు తెలియదని పత్రికలలో లెటర్స్ టు ది ఎడిటర్ లో ఒకరు వ్రాయటం జరిగింది. టెక్స్ట్‌బుక్స్ విషయమై డిస్ట్రిబ్యూటింగ్ ఏజన్సీస్ అన్నీకూడ నార్మల్ ఛానల్స్‌లోకి వెంటనే రివర్ట్ చేయించవలసిందిగా నేను మనవి చేస్తున్నాను.

యు. జి. సి. గ్రాంట్స్ విషయమై అందరికీ స్టాండర్డయిజ్ చేశామని చెప్పారు. అనేక కాలేజీలు—కాలేజీలు ఇవ్వవలసిన షేర్ 25 పర్సెంట్ ఇవ్వక పోవటమువలన యు. జి. సి. గ్రేడ్స్ అమలులోకి రావటానికి అవకాశం అక్కడ కలగకుండా ఉన్నది. దీని విషయమై గవర్నమెంట్ పునరాలోచించి—ఏ ఎయిడెడ్ కాలేజెస్ అయితే 25 పర్సెంట్ షేర్ ఇవ్వలేవో—వాటి విషయంలో మరొక విధమైన ఏర్పాటు చేయాలి. లేదా అటువంటి కాలేజీలను గవర్నమెంటు తమ అధీనంలోకి తీసుకొని, అక్కడ ఉన్న విద్వత్ కలిగిన ప్రొఫెసర్స్ ఆ కాలేజీ లను వదలి పెట్టకుండా చూడవలసిందని మనవి చేస్తున్నాను. Mismanaged Schools ఉన్నవి. ఇందాక సుందరయ్యగారు ఒక ఉదాహరణ చెప్పారు. అది సబ్‌జ్యూడిస్ అన్నారు. ఒక్క హైదరాబాదులోనే కాకుండా ఇంకా చాలా చోట్ల యీ మిస్‌మేనేజ్డ్ స్కూల్స్ ఉన్నవి. ప్రయివేట్ వ్యక్తులచేత మిస్‌మేనేజ్ చేయబడుతున్న స్కూల్స్‌ను తప్పకుండా గవర్నమెంటు తీసుకోనవలెనని నేను ప్రార్థిస్తున్నాను. అందుకు మనకు పవర్ ఉన్నది. రికగ్నిషన్ విత్‌డ్రా చేసిన వెంటనే మేనేజ్‌మెంటు మనకు వస్తుంది అని 1956 వ సంవత్సరంలో యీ లెజిస్లేచర్ పాస్ చేసిన చట్టంలో మనకు సంపూర్ణమైన అధికారము వున్నది. ఎప్పుడైతే మిస్‌మేనేజ్‌మెంటు జరుగుతోందని గవర్నమెంటు నిశ్చితమైన అభి ప్రాయానికి వస్తుందో, అప్పుడు మిగిలిన ప్రెషర్స్‌వేటికీ లొంగిపోకుండా తప్పకుండా అటువంటి స్కూల్స్ మేనేజ్‌మెంటును గవర్నమెంటు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. బేసిక్ ఎడ్యుకేషన్ విషయమై ఒకటే మనవి.

ఈబేసిక్‌ఎడ్యుకేషన్ లోకొంతవరకు బేసికల్‌గా ఇంటలెక్చువల్ ఎలిమెంట్ హెచ్చు చేసే విధానం ఏదైనా ఏర్పాటు చేయవలసిందని మనవి చేస్తున్నాను. రెండు సంవత్సరాల క్రితం ఒక కమిటీ పర్యటన చేసి కొన్ని అభిప్రాయాలు సేకరించినట్లుంది. దాని ఫలితం ఏమిటో తెలియటం లేదు. బేసిక్‌ఎడ్యుకేషన్‌లో కొంత ఇంటలెక్చువల్ ఎలిమెంటు హెచ్చు అయ్యే మోస్తరుగా అక్కడ ఉన్నటు వంటి విధానం అంతా మార్చవలసిందని నేను మనవి చేస్తున్నాను. విద్య విస్తృతం చేయాలంటే ఎలా అవుతుంది ? ప్రతి కాలేజికి స్ట్రెన్త్ ఇంతే ఉండాలని మీరు (ప్రభుత్వం) నిర్ణయం చేస్తున్నారు. అయితే కాలేజీలు హెచ్చు చేస్తారా అంటే, అందుకు డబ్బు లేదు; ఎక్కువ కాలేజీలు పెట్టటానికి వీలులేదు అంటు న్నారు. అటువంటప్పుడు కుర్రవాళ్లు తప్పకుండా కాలేజీలో చదవాలని, అటెండెన్స్ ఉండాలనే నిబంధనను తప్పకుండా తీసివేయాలి. చాలా మంది

ప్రయివేటు కాలేజీలలో చదువుకొంటున్నారు. రికగ్నయిజ్ అయిన కాలేజీలలో చదువుకొన్న విద్యార్థులకన్నా, రికగ్నయిజ్ కానటువంటి ప్రయివేట్ కాలేజీలలో చదువుకొన్న విద్యార్థులు హెచ్చు మార్కులతో పాస్ అవుతున్నటువంటి మా విశాఖపట్నంలో ఉదాహరణ పూర్వకంగా నేను చూపగలను. ప్రయివేటు కాలేజీలలో చదువుకొనిగాని, ఇంటి దగ్గర చదవుకొనిగాని పరీక్షపాస్ కాలేడు. ప్రపంచానికి పనికిరాడు అనే భావాన్ని మనం మానుకోవాలి. యూనివర్శిటీ వారు, ప్రభుత్వ డిపార్టుమెంటువారు వెస్టెడ్ ఇంటరెస్టెడ్ కాబట్టి మా కాలేజీల్లో వచ్చి, ఏడాది రెండేళ్లు కూర్చుంటే తప్ప అతనికి నిజమైన పరిపూర్ణమైన జ్ఞానం రాదు; వికాసము రాదు అని చెబుతారు. అది మాత్రం నవ్వుటానికి వీల్లేనటు వంటిది. ఆ థియరీ ఎట్లా ఉన్నప్పటికీ—మనకు కొత్తగా కాలేజీలు పెట్టుకోవటానికి డబ్బు లేక పోవటమువల్ల కాలేజీలలో అటెండెన్స్ ఉండాలనేది లేకుండా, విద్యార్థులకు పరీక్షకు కూర్చునే అవకాశం ఇవ్వాలని నేను మనవి చేస్తున్నాను. లేక పోతే, విద్య కావాలన్న వారందరికి విద్య ఇవ్వటం అన్నది కష్టం అవుతుంది. హైస్కూల్స్‌కు, మిడిల్ స్కూల్స్‌కు రికగ్నిషన్ ఇవ్వటంలో కూడ చాలా జాప్యం జరుగుతున్నది. మిడిల్ స్కూల్స్‌ను రికగ్నైజ్ చేయాలని అప్లికేషన్స్ జూన్ నెలలో ప్రభుత్వానికి వస్తాయి. కాని వాటికి రికగ్నిషన్ ఇవ్వటం చాలా ఆలస్యంగా జరుగుతూ ఉంటుంది. డిపార్ట్‌మెంటును యీ విషయములో చురుకు చేయవలెనని మనవి చేస్తున్నాను. మనం యూనివర్శిటీలకు, కాలేజీలకు స్కూల్స్‌కు బిల్డింగ్స్ కట్టటమే కాకుండా మన ఎడ్యుకేషనల్ స్టాండర్డ్స్ హెచ్చు అయ్యేందుకు అవసరమగు చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు స్కూల్ ఫైనల్ పాసైనవాడి ఎడ్యుకేషనల్ స్టాండర్డ్ ఎంత ఉన్నదో మనకు తెలుసు. పూర్వం స్కూల్ ఫైనల్ పాసైన కుర్రవాడి ఎడ్యుకేషనల్ స్టాండర్డ్ ఎంత ఉన్నదో తెలుసు. ఈనాడు స్కూల్ ఫైనల్ విద్యార్థియొక్క స్టాండర్డ్ చాలా తక్కువగా ఉన్నదన్న విషయం యావన్మంది ఒప్పుకొన్నటువంటిది. హైస్కూలు వదలే సమయానికి మన పిల్లలందరికీ ఎడ్యుకేషనల్ స్టాండర్డ్, కేరక్టర్, హెచ్చు అయ్యే విధానాలను ఏర్పాటు చేయాలని నేను మనవి చేస్తున్నాను. భావి భారతదేశం బాగుపడాలంటే—అది యీ విద్యార్థుల యొక్క చేతిలో ఉన్నది. అందుచేత వారి కేరక్టర్ హెచ్చుకావాలి. వారి స్టాండర్డ్స్ హెచ్చు కావాలి. విద్యావిధానంలో, వారికి వేసే సిలబస్సులో, వారికి తాము ఇచ్చే ఉపాధ్యాయ వర్గంలో ఒక నూతనమైన మార్పువస్తేనే తప్ప నూతనమైన భారతదేశాన్ని మంచి పునాదులపై మనం కట్టటానికి అవకాశం ఉండదని నేను మనవి చేస్తున్నాను. నేను చెప్పిన యీ విషయాలను దృష్టిలో ఉంచుకొనవలసినదిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ టి. పాపారావు (నగరి కటకం):—అధ్యక్షా, ఈ రోజు ఎంతో అభివృద్ధి కరంగాను, ఎంతో అనుభవైక వేద్యంగాను, చక్కని పరిస్థితులలో మన విద్యా మంత్రిగారు ప్రవేశపెట్టిన demand ను నేను హృదయ పూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. compulsory education ప్రవేశపెట్టారు.

పిల్లలు ఎక్కువగా ఉన్నారు కాని మాస్టర్లు చాలతక్కువగా ఉండి, ఒక్కొక్క master కు 100 మంది, 120 మంది పిల్లలు కూడ ఉండడం జరుగుతోంది. నా constituency లో బుడితి అనే గ్రామం ఉన్నది. అక్కడ 650 మంది పిల్లలు ఉన్నారు. మాస్టర్లు అయిదుగురు ఉన్నారు. state మొత్తం మీద క్రొత్తగా 1560 మంది మాస్టర్లు ఉంటే వాళ్ళనుకూడ జిల్లాల వారిగా పంపకం చేసినందువల్ల school లో ఉపాధ్యాయులు తక్కువై ప్రాథమిక పాఠశాలలో చక్కగా విధ్యాభివృద్ధి జరగకుండా ఉన్నది. compulsory education పెట్టినప్పుడు school లో పిల్లలునుబట్టి ఉపాధ్యాయులను వేయించవలసిందిగా మీ ద్వారా మనవిచేయుచున్నాను. ఒక యూనివర్శిటిలో చదివే వారికి యింకో యూనివర్శిటిలో అవకాశం లేకుండా ఉన్నది. ఆంధ్ర యూనివర్శిటిలో చదివే వారికి ఉస్మానియా యూనివర్శిటిలో చదవడానికి ఎంతమాత్రం వీలు లేదు అంటున్నారు. మద్రాసు యూనివర్శిటిలో బెనారస్ యూనివర్శిటిలో చదువు కోడానికి అవకాశం ఉంటుందిగాని ఒక రాష్ట్రంలోనే మరొక యూనివర్శిటిలో చదవడానికి అవకాశం లేదంటే ఉత్తరోత్తర మన భావికే భంగకరం. ఐకమత్యం లేకుండా ఉంటుంది కాబట్టి ఏకీభావం కావాలంటే రాష్ట్రం అంతా ఒకటి అనే ఉద్దేశ్యంతో ఒక యూనివర్శిటికి యింకొక యూనివర్శిటికి ఏకత్వం కలుగజేసే బాధ్యత ప్రభుత్వం పైనే ఉంటుంది కాబట్టి విద్యా శాఖ మంత్రిగారు ఈ విషయాన్ని చక్క చేయవలసిందని మీ ద్వారా మనవిచేయుచున్నాను. సాంకేతిక పాఠశాలలు అధికంగా రాష్ట్రంలో పెట్టే policy ప్రవేశపెట్టి నందుకు విద్యా శాఖ మంత్రిగారిని అభినందిస్తున్నాను. ప్రస్తుతం జిల్లాకు ఒక్కొక్కటి చొప్పున పెట్టారు. Three years course పెడుతున్నాం అని శెల విచ్చారు. శ్రీ కాకుళం జిల్లా వంటి వెనుకబడిక జిల్లాలను యింకాఎక్కువగా అభివృద్ధి చేయడంకోసం తగిన ఏర్పాట్లు చేయవలసిందని మనవిచేయుచున్నాను. secondary schools లో Drill mastersగా Lower grade teachers ను, School final పోయిన వాళ్ళను వేస్తున్నారు. వారికి యిదివరకు విజయవాడలో ఒక training పాఠశాల ఉండేది. ఇప్పుడు అది విజయవాడ నుంచి ఎత్తేశారు. మద్రాసులో తప్ప Andhra State మొత్తం మీద ఎక్కడాలేదు. Training లేదన్న ఉద్దేశ్యంతో వారిని తీసివేస్తున్నారు. రెండో ఉద్యోగంలేక వారు బాధ పడతారు కనుక వారికి ఉత్సాహాన్నియిచ్చి Lower grade Drill masters కు training పాఠశాల ఒకటి ఏర్పాటు చేయవలసిందని మీ ద్వారా మనవిచేయుచున్నాను. హైదరాబాద్‌లో ఉన్నట్లు night colleges ప్రతి జిల్లాలో కనీసం జిల్లా headquarters లో ఒకటైన పెట్టినట్లయితే బీద ఉద్యోగులు non-gazetted officers కు రాత్రిపూట చదువుకోడానికి అవకాశం కలుగుతుంది. ఆ విధంగా విద్యా వ్యాప్తి కావడానికి అవకాశం ఉంటుంది. సాధ్యమైనంతవరకు ఆంధ్ర areas లో ప్రతి జిల్లా headquarters లో ఒక్కొక్క night college ని ఏర్పాటు చేయించవలసిందని మీ ద్వారా మనవిచేయున్నాను. girls కు రెండు చోట్ల Polytechic Schools హైదరాబాద్‌లో ఒకటి కాకినాడలో ఒకటి, ఏర్పాటుచేసినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. వారి speech లో ఎంత మంది girls కు ఎచ్చట ఉద్యోగాలు కల్పించబడ్డవి, ఎంత మంది యిప్పుడు

క్రొత్తగా పెట్టిన schools లో facilities అనుభవిస్తున్నారో తెలవిక్వలేదు. వారికి కాలేజీలలోను, High Schools లోను ఎక్కువ అవకాశం కలిగించవలసిందని, తగినంతగా వృత్తి విద్యలకు అవకాశం కలిగించవలసిందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. భావి భారత రాజ్యాంగాన్ని, దిద్దవలసిన పిల్లలు వీళ్ళను. తయారు చేయడంలో పాఠశాలలో ప్రాథమిక దశలగాయితు Secondary teachers వరకు ఎక్కువ బాధ్యత ఉంటుంది. తగినంత బాధ్యతతో క్రమ శిక్షణతో కట్టుబాటుతో పిల్లలను తీర్చి దిద్దేటట్లు విద్యా శాఖను చక్కబెడతారని మన విద్యా శాఖ మంత్రిగారికి విద్యయందు ఎక్కువ శ్రద్ధాసక్తులు గలవని, వారు తప్పక అభివృద్ధి చేయగలరని ఆశిస్తూ ఈ అవకాశం నాకు యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటరావు (పొన్నూర్):—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన విద్యాశాఖ పద్దును బలపరుస్తూ ఈ క్రింది సూచనలు నేను మనవిచేస్తున్నాను. ప్రాథమిక విద్యాభివృద్ధికొరకు 6, 7 సంవత్సరములు, 8 సంవత్సరముల బాల బాలికలందరికి నిర్బంధ విద్య పెట్టాము అని చెపుతున్నారు. ఈ సంవత్సరం 3,300 మంది ఉపాధ్యాయులను నియమించాము. వచ్చే సంవత్సరం ఇంకో 3,500 మందిని నియమిస్తామని అంచనాలు వేయబడ్డాయి. మొత్తంమీద schools లో పిల్లలు నిర్బంధవిద్య కాబట్టి—చాలహెచ్చు మంది వస్తున్నారు. ఉపాధ్యాయులు మాత్రం తగినంత మందిలేరు. దీనికి కారణం విద్యాశాఖవారు వేసిన అంచనాలు తప్పుకావాలి లేదా ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులలో కొంతమంది నిరుద్యోగులైనా అయిఉండాలి. సరైనంతమంది లేనందువల్ల 60 మంది, 70 మంది, 80 మంది విద్యార్థులను ఒక్కొక్క క్లాసులో కుక్కడం జరుగుతోంది. విద్యాశాఖవారు కేవలం అంకెలమీద పనిచేయడం కాకుండా జిల్లాలో ఉండే విద్యాశాఖాధికారి, స్కూళ్ళ ఇనస్పెక్టరు యివన్నీ పరిశీలించే అలవాటు చేయడం మంచిదేమో మంత్రిగారిని పరిశీలించమని మనవిచేస్తున్నాను. మధ్యాహ్న భోజనాలు మొదలైన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు చాల సంతోషం. మాధ్యమిక విద్యలో ఒకటినుంచి మూడు ఫారాలవరకు ఉచితంగా విద్య యివ్వడానికి ప్రభుత్వం సంకల్పించింది. 6 వ ఫారం వరకు యివ్వాలని ప్రభుత్వం అనుకుంటున్నది. ఒకటవ ఫారంలో అనేకమంది విద్యార్థులు పరీక్షకు కూర్చుని ఉత్తీర్ణులై సీట్లు దొరకక అవస్థ పడుతున్నారు. ఎవరిది ఈ బాధ్యత? ఉచితవిద్య యిచ్చినంత మాత్రాన సరిపోదు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికి వసతి చూపించే బాధ్యతకూడ ప్రభుత్వం గుర్తించాలని మనవి చేస్తున్నాను. Secondary Schools విషయంలో జిల్లా పరిషత్‌లకు వచ్చిన నష్టాన్ని అంతా భర్తీ చేస్తున్నది ప్రభుత్వం. అట్లా మునిసిపాలిటీలకు కూడ చేయవచ్చు. మునిసిపాలిటీలకు కొంతవరకు మాత్రమే చేస్తున్నది. ప్రభుత్వం జిల్లా పరిషత్‌లకు, పురపాలక సంఘాలకు Secondary Education బాధ్యత అంతా అప్పచెప్పేటట్లయితే ఈ సమస్య కూడ కొంతవరకు పరిష్కారం అవుతుందనుకుంటాను. ఈ గ్రాంట్సు యివ్వడంలో జిల్లా పరిషత్తులకు ఒకవిధంగాను, మునిసిపాలిటీలకు మరొక పద్ధతిగాను యిస్తూ

ఎందుకు డిస్క్రిమినేట్ చేస్తున్నారో అర్థంకావడంలేదు. దానిని గూర్చి ప్రభుత్వం ఆలోచించవలసి వుంది.

సెకెండరీ విద్యావిధానములో ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు నెగ్లెట్ చేస్తున్నట్లుగా కన్పిస్తున్నది. దానిని సూపర్‌వైజ్ చేయడానికి తగిన సిబ్బందిలేదు. రాష్ట్రానికంతటికీ రిజియనల్ ఇనస్పెక్టర్స్ అనేపేరిట నలుగురయిదుగురిని వేస్తున్నారు. వారికి మామూలు ఉపాధ్యాయుని జీతంకంటె ఎక్కువ యివ్వడంలేదు. 150 రూపాయిల స్కేల్‌లో ఆరేడు జిల్లాలను వారు సూపర్‌వైజ్ చేయమంటున్నారు. జిల్లా విద్యాశాఖాధికారికి గజిటెడ్ రాంక్ ఇచ్చారు. వీరికియివ్వలేదు. దీనివలన వీరు అజమాయిషీ చేస్తున్నప్పుడు క్రిందివారు లొంగి వుండడానికి అవకాశం లేకుండా పోతున్నది. దీనిని గూర్చి శ్రద్ధతీసుకొనవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను. పొన్నూరు నియోజకవర్గములోని సంఘం జాగర్లమూడిలో ఒక స్కూల్ వుంది. గత ఆరేడు సంవత్సరాలుగా ఆ స్కూలులోని హెడ్‌మాస్టర్, తక్కిన సిబ్బంది ఎంతో కలిసికట్టుగా పనిచేస్తూ సెంట్‌పర్‌సెంట్ రిజల్ట్సు వచ్చేట్లుగా చేస్తున్నారు. అంతేగాక, పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో వాచర్స్‌లేకుండా, పిల్లలు కాపీకొట్టకుండా పరీక్షలువ్రాసే పద్ధతిగా వారు నడుపుతున్నారు. ఆ ప్రయోగాన్ని జిల్లా విద్యాశాఖాధికారి, పరిశీలింపజేసి దానిని తక్కిన ప్రాంతాలకు కూడా వర్తింపజేయడానికి వీలుంటుందేమో చూడమని మనవిజేస్తున్నాను. అంతేకాక, యింకా అనేక విధాలుగా వారు రెస్‌పాన్సిబుల్ సిటిజెన్స్ అయేవిధంగా వారిచేత కార్యకలాపాలు నిర్వహింపజేస్తున్నారు. ఇంక, యూనివర్సిటీ ఎడ్యుకేషన్ వుంది. గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కి సంబంధించి మనకు ఒక కోడ్ వుంది. డబ్బు వారికివుంటేనే వారికి గ్రాంటు యిస్తామనే పద్ధతి న్యాయమైనది కాదని మనవిజేస్తున్నాను. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కోడ్‌క్రింద అర్హతకలిగిన ప్రైవేటు మానేజ్‌మెంట్స్‌కుకూడ యీ సహాయాన్ని అందజేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నదని తెలియజేస్తున్నాను. అట్లాగే, గ్రాంట్ ఇన్ ఎయిడ్ కోడ్‌క్రింద బిల్డింగ్ గ్రాంట్స్, సైట్‌గ్రాండ్స్, టీచింగ్ గ్రాంట్స్ యిస్తున్నారు. డబ్బు తక్కువగా వున్నదని టీచింగ్ గ్రాంట్‌ను గనుక ఆపినట్లయితే విద్యావిధానం దెబ్బతింటుందని మనవిజేస్తున్నాను. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కోడ్‌క్రింద ప్రైవేటు మానేజ్‌మెంట్స్‌కు కూడ గ్రాంటు తప్పనిసరిగా యివ్వడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. కాలేజెస్‌కు బిల్డింగ్ గ్రాంటుక్రింద చాలా తక్కువ మొత్తం కేటాయించారు. ఈ సంవత్సరం సైంటిఫిక్ ఫెసిలిటీస్‌కు సంబంధించి ఎక్కువ డబ్బు కేటాయిస్తామన్నారు. క్రిందటి సంవత్సరం దీనిక్రింద ఆరులక్షల నలభై వేల రూపాయిలు మొదటచూపి, తరువాత రివైజ్డ్ బడ్జెట్‌లో 16 వేలు మాత్రమే చూపి ఖర్చు చేయడం జరిగింది. ఈ విధంగా చాలా తక్కువ మొత్తం వీటికొరకు ఖర్చు చేయడం జరుగుతున్నది. ఈ సంవత్సరమైనా దానికొరకు అవసరమైన మొత్తాన్ని కేటాయించవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా స్థానిక విద్యాశాఖాధికారులు ఆయా ప్రాంతాలకు వెళ్లి వారికి నచ్చజెప్పి ఆ గ్రాంటును తెచ్చుకొనడానికి వీలు కలుగజేయాలని మనవిజేస్తూ, విద్యాశాఖామాత్యులు యీ

విషయాలను దృష్టిలో పెట్టుకుని రెడ్ టేపిజాన్ని తొలగించి, సకాలములో యీ మొత్తాలు ఖర్చు అయ్యేవిధంగా చూడవలసిందిగాను గ్రాంట్ యిన్ఎయిడ్ కోడ్ క్రింద ప్రైవేటు మేనేజ్‌మెంట్ కుకూడా యీ గ్రాంట్స్ యిచ్చే ప్రయత్నం చేయ వలసిందిగాను కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బాపనయ్య(నిడుమోలు):—అధ్యక్షా, విద్యాశాఖకు సంబంధించిన పద్దును ప్రవేశపెడుతూ మంత్రిగారు అనేక విషయాలు చెప్పారు. ఈ సమయ ములో మనం ప్రస్తుతం అమలునందున్న విద్యావిధానాన్ని జాగ్రత్తగా పరిశీలించ వలసిన అవసరం ఎంతయినా వున్నది. ఆ విధంగా పరిశీలించినప్పుడు మన విద్యావిధానం ప్రభుత్వ యంత్రాంగంలో గుమాస్తాలను తయారుచేసేదిగా తయారైందనే విషయం తెలుస్తుంది. ఏ యస్.యస్.యల్.సి. పాస్ అయిన తరువాతనో ఏదో ఒక వృత్తిలోగాని, వ్యవసాయంలోగాని ప్రవేశించి జీవనోపాధి చూసుకుంటూ ఆ యా వృత్తులలో అభివృద్ధిలోనికి రావడానికి అనుగుణంగా మాత్రం మన ప్రస్తుత విద్యావిధానంలేదు. ఇక ఎందుకు పనికివస్తున్న దయ్యా అంటే, చదవడానికి, వ్రాయడానికి మాత్రమే యిది తోడ్పడుతున్నది. చదువు పూర్తయిన తరువాత తనను, తన కుటుంబాన్ని పోషించుకొనడానికి కూడా యీ విద్యావిధానం ఉపయోగపడడంలేదు. గ్రామీణ పరిశ్రమలను విద్యావిధానములో యిమిడ్చి వాటి అభివృద్ధికి అనుగుణంగా విద్యావిధానాన్ని తయారుచేస్తే తప్ప మనం దీనిని సరిదిద్దలేము. పంజాబ్ రాష్ట్రములో యీవిధముగానే చిన్న చిన్న పరిశ్రమలను అభివృద్ధిచేస్తూ నిరుద్యోగమును పారదోలుతున్నారు. మనము కూడా అదేవిధముగా చేసుకోవచ్చును. ఆ విధంగా చేస్తేనేగాని మన రాష్ట్రములో నిరుద్యోగసమస్యను మనం పరిష్కరించుకొనలేము. ఇది జాతీయా దాయాన్ని పెంచడానికి కూడా ఎంతోతోడ్పడుతుందని మనవిచేస్తున్నాను. మన ప్రస్తుత విద్యావిధానం మాత్రం ఎందుకూపనికిరాకుండా పోతున్నది. ఈ పరిస్థితిని యింకా పెంచాలా అన్నట్లు బేసిక్ విద్యావిధానాన్ని అమలులోనికి తీసుకువస్తున్నారు. బేసిక్ విద్యావిధానానికి సంబంధించి మన ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ తమ రిపోర్టును సమర్పించింది. అందులోని అంశాలు ఏమిటి? మన పరిస్థితులకు అనుగుణంగా యీ విద్యావిధానాన్ని రూపొందించడానికి వారేసూచనలు చేశారు? నేను అనుకొనడం మాత్రం యీ బేసిక్ విద్యావిధానం వలన ప్రయోజనమేమీ ఉండదని, అందువలన దీనిని తిరిగి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఇంక, హైస్కూల్సు గూర్చి చెబుతాను. కొందరు వ్యక్తులు మేనేజ్‌మెంట్‌కు యిస్తారు. ఒక వ్యక్తికే యిచ్చిన స్కూల్సు అనేకం వున్నాయి. వారు విద్యాభివృద్ధికి ఏ విధంగాను ప్రయత్నించడంలేదు. అంతేకాదు, టీచర్సుకు యిచ్చే జీతంలోనుండి కొంత మినహాయించి యిస్తున్న స్కూల్సు కూడా వున్నాయి. కొన్ని స్కూల్సులో లైబ్రరీస్ లేవు, ప్లేగ్రౌండ్స్ లేవు, సరియైన టీచింగ్ స్టాఫ్ లేదు. ఇటువంటి వాటిని ప్రభుత్వమే తీసుకొని నడపడం చాలా మంచిది. లేక ఇంకేదైనా మంచివనుకునే ఎడ్యుకేషనల్

ఇన్‌స్టిట్యూషన్స్ వుంటే వాటికి యివ్వడంమంచిది తప్ప యీ రకంగానే యింకా నడుపుతూ వుండడంవలన మాత్రం ప్రయోజనం ఏమీ వుండదని మనవిజేస్తున్నాను. అటు టీచర్సు యిబ్బందిపడుతున్నారు. యిటు మన బిడ్డలకుకూడా వుపయోగంగా వుండడంలేదు. అందుచేత ప్రభుత్వం వీటిగూర్చి వెంటనే చర్య తీసుకొనవలసిందిగా కోరుతున్నాను.

యస్. యస్. యల్. సి. కి ఏర్పాటుచేసిన పాఠ్య ప్రణాళికను గమనించండి. విద్యాశాఖ వారు దానిని సరిగా ఆలోచించి పెట్టారో, లేదో నాకు అర్థం కావడం లేదు. సోషల్ స్టడీస్ అనే సబ్జక్టును ఏర్పాటు చేశారు. ఇది జాగ్రఫీ, హిస్టరీతో కూడినది. నాలుగవ ఫారమ్ వరకు యివేమీ చెప్పరు. ఒక్కసారి అన్నీ కలిపి తీసుకురావడంతో అతనికి ఏమీ అర్థంకాని పరిస్థితి ఏర్పడుతున్నది. దీనివలన ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇది సరియైన పద్ధతి కాదని నేననుకుంటున్నాను. ఆంధ్రయూనివర్సిటీకి సంబంధించి యీ పుస్తకాలు ఎక్కడ అచ్చువేస్తున్నారో తెలియదు. ఇంతవరకు పుస్తకాలు రాలేదు. నేను నా బిడ్డకు యింతవరకు పుస్తకాలు కొనలేకపోయినాను. రెండు రూపాయిల పుస్తకం మూడురూపాయిలకుగాని దొరకడంలేదు. ఇవి ఏ విధంగా బ్లాకుమార్కెటులోనికి వస్తున్నాయో అర్థంకావడంలేదు. ప్రాథమిక విద్యకు సంబంధించిన పుస్తకాల గతి కూడా యిదేవిధముగా వుంది. దీనిపై తగు చర్యలు తీసుకొనవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఏ ఇన్‌స్టిట్యూషన్‌లో ఎంతమంది విద్యార్థులున్నారో తెలుసుకుని అక్కడకు పంపితే యీ విధానం కొంతవరకు సరికావచ్చుననుకుంటున్నాను. ఇంక, టెక్నికల్ కాలేజెస్‌లో ప్రవేశాన్ని గూర్చి కాస్త యోచించండి. దీనిలో కొంత అభిప్రాయభేదం వుంటే వుండవచ్చును. ఇప్పుడు అమలులోవున్న పద్ధతి ప్రకారమే యికముందుకూడ జరిగితే బాగుంటుంది. ఎందుకంటే మన సంఘములో యింకా కొన్ని వెనుకబడిన తరగతులున్నాయి. ఇంటిగ్రేషన్ పేర అందరినీ ఒకే కొలత బద్దతో కొలిస్తే యిదివరకు మాదిరిగానే కొందరు ఎప్పుడూ వెనకనే వుండిపోయే ప్రమాదమేర్పడుతుందని మనవిజేస్తూ, యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. అప్పారావు (కైకలూర్) :—గౌరవనీయ విద్యాశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ నేను యీ సందర్భములో కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. విద్యారంగములో మనం గణనీయమైన అభివృద్ధినే సాధించాము. అది నిర్వివాదాంశమైన విషయం. ఇంతకు ముందు శ్రీ ఆంథోనీరెడ్డిగారు చెప్పినట్లుగా క్వాంటిటీ విషయంలో మనం ఏమైనా కొంత వరకు సాధించాముగాని, క్వాలిటీ విషయంలో మనం సాధించవలసింది చాలా వుందని మనవిజేస్తున్నాను. అందులోను, మన మంత్రిగారు చాలా ఉత్సాహవంతులు, కార్యదక్షులు. వారికి, దాదాపుగా 22 కోట్ల ద్రవ్యంతో కూడిన యీ డిమాండుపై యాజమాన్యం లభించడం చాలా ముదావహమైన విషయం. మనం నిర్బంధ ప్రాథమిక విద్యా విధానమును కూడా అమలుజరుపు కుంటున్నాము. మధ్యాహ్న భోజన సదుపాయమును కలుగజేసు కుంటున్నాము. రాజ్యాంగములో

రూపొందించుకున్న విధముగా మనం నిర్ణయించుకున్న టార్ గెట్స్ అచీవ్ చేయడానికి మనం కృషి చేస్తున్నాం. 6-11 వయస్సుగల బాలబాలికలను 1-5 తరగతులలో లక్షా యిరవై ఐదువేల మందిని చేర్చవలయుననే మన టార్ జెట్ ను దాటి, గత సంవత్సరం లక్షా ఆరవై రెండు వేలమంది వరకు మనం చేర్చుకో గలిగాము. ఇది చాలా సంతోషకరమైన విషయం. 80 మిడిల్ స్కూల్సు టార్ జెట్ గా వుంటే, 267 వరకు స్థాపించుకున్నాము. అలాగే అప్ గ్రేడింగ్ కు సంబంధించి 70 హైస్కూల్సును హయ్యర్ సెకండరీ స్కూల్సుగా చేసుకున్నాం. 167 మిడిల్ స్కూల్సును హైస్కూల్సుగా కన్వర్ట్ చేసుకున్నాం. ఆంధ్ర ప్రాంతములో ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ ను ఏర్పాటు చేసుకున్నాం. ఇదే గాక, యింకా అనేక స్థాయిలలో మనం అర్థ్ మెటికల్ ప్రపోర్షన్ లోగాక, జామెట్రికల్ ప్రపోర్షన్ లో అభివృద్ధిని సాధించుకుంటూ పోతున్నాము. అయితే నేను ప్రధానంగా బాధపడే విషయమొకటున్నది. ప్రమాణాలు పడిపోతున్నాయి. సర్వీస్ కమిషన్ రిపోర్టుగాని, యింకే రిపోర్టులు చూసినా యీ విషయం బాగా తెలుస్తుంది. ఇది చాలా విచారకరమైన విషయం. ఈనాడు స్కూల్సు ఫైనల్ చదివిన విద్యార్థులు, క్షమించాలి, ఇంకా పై తరగతులు కాలేజి కోర్సులు పూర్తి చేసినవారు ఉద్యోగాలకు పెట్టుకుంటున్న అప్లికేషన్స్ చూస్తే చాలా బాధకలుగు తుంది. అయితే అన్ని కేసులూ అలాగే వున్నాయని నేను అనడంలేదు. హెచ్చుభాగం ఆ విధంగా వుంది. ఫుల్ స్టాప్ లు ఎక్కడ పెట్టవలయునో, కామాలు ఎక్కడ పెట్టవలయునో తెలియని పరిస్థితి కూడ వుంది. అసలు యీ ప్రొసెస్ లోనే ఎక్కడో తప్పు వున్నది. కేవలం విద్యార్థులను అనడానికి వీలులేదు. ఉపాధ్యాయులను అడిగితే నలభై, యాభై మందిని ఒక క్లాసులో పెడతారు. అందువలన పూర్వంమాదిరిగా చెప్పడానికి సావకాశం లేదు అంటుంటారు. అంతేగాక, డిసిప్లిన్ లోపం అని కూడ ఉపాధ్యాయులంటారు. ఉపాధ్యాయులు చెప్పడంలేదని విద్యార్థులు అంటారు. ఇటువంటి సందిగ్ధ పరిస్థితిలో మనం ఉన్నాం. నేను అప్పుడప్పుడు చూస్తుంటాను. మూడు, నాలుగు ఫారములకు ఏర్పాటు చేసిన పాఠ్య గ్రంథాలలో భర్తృహరి సుభాషితంలోని పద్యాలు, మేము చదువు కునేప్పుడు ఇంటర్ మీడియట్, బి. ఏ. లలో వుండే పద్యాలు, సంస్కృత పద భూయిష్టమైన పద్యాలు చూస్తున్నాం. పూర్వం పై తరగతులలో ద్రాక్షాపాక మునకు సంబంధించిన పాఠ్యగ్రంథా లుండేవి. ఈనాడు నారికేళపాకమునకు సంబంధించిన పాఠ్యగ్రంథాలు పెట్టుకుంటున్నాం. అప్పజెపుతారు, కాని ప్రతిప దార్థం, తాత్పర్యం వ్రాసేటప్పటికి కష్టంగా వుంటున్నది. అయినప్పటికి రిజల్ట్సు చూస్తుంటే మాత్రం గణనీయముగానే వుంటున్నాయి. ఎక్కడో తప్పు వుంది. సిలబసులోనే కొంత లోపం వుందేమో. పరీక్షా విధానంలో కూడా కొంత లోపం వుందనుకుంటాను. బిట్ కొశ్చన్స్ పెట్టుకుంటున్నాం, దీనివలన లెక్కల పేపర్లలోవలెనే తక్కినవాటిలో కూడ పది శాతానికి పది శాతం లేక తొమ్మిది న్నర, తొమ్మిది మార్కులు వేయవలసివస్తున్నది. అదీగాక, యీమధ్య మరికొంత సవరణ జరిగింది. సంవత్సరం పొడుగునా పెట్టిన క్లాసు పరీక్షలలో వచ్చిన మార్కులను కూడా కలపడం జరుగుతున్నది. యస్. యస్. యల్. సి. కి వచ్చే

ప్పటికి మాత్రం యీ మార్కులు చూడడంలేదు. ఈవిధంగా మొదటినుండీ ఒక పద్ధతిలో వచ్చి, యస్. యస్. యల్. సి. కి వచ్చేప్పటికి ఒక్కసారి ఆ పద్ధతిని మార్చడం జరుగుతున్నది. ఒక్క మార్కు తేడాతో కొన్ని వేలమంది తప్పుతున్నారు. ఆ విధంగా వచ్చినప్పుడు క్రింది తరగతులలో క్లాసు మార్కులు కూడా కలిపి పాస్ చేస్తున్నాం. ఈ విధానాన్ని గూర్చి మనం మరొకసారి పరిశీలనగా ఆలోచించవలసి వుంది.

ఈనాడు ఎలిమెంటరీ స్కూల్సులో లెట్రిన్స్ సదుపాయం కలిగించవలసి వుంది. హైస్కూల్సులో ఏర్పాటు చేసుకుంటున్నాం. అవి మన బాల బాలికలకు చాలా అవసరం. మంచినీరు త్రాగడానికి అనువైన షెడ్స్ మన ఎలిమెంటరీ స్కూల్సులోనూ, హైస్కూల్సులోనూ ఏర్పాటు చేయవలసి వుంది. ఈనాడు మన స్కూల్సులో లేబరెటరీ ఎక్విప్‌మెంట్ చాలా తక్కువగా వున్నది. అలాగే సంస్కృత పాఠశాల లున్నాయి. ఆ పాఠశాలలకు కావలసిన సదుపాయము లేవీ లేవు. జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు ఏర్పడ్డాయి. వారి సాధక బాధకాలు వారికి వున్నాయి. ఏది ఏమైనప్పటికి హైస్కూల్సులోనైనా కానిని బెంచీలు, కుర్చీలు, లేబరేటరీ ఎక్విప్‌మెంట్ వుండడం అవసరం. టీచర్సు వయః పరిమితిని పెంచినందుకు మంత్రిగారికి అభినందనలు. అలాగే హెడ్‌మాస్టర్స్ విషయం కూడా వుంది. పూర్వపువారికి యిప్పటివారికి తేడా వుండవచ్చును. ఇప్పటి హెడ్‌మాస్టర్స్‌లో పాత కొత్తల కలయిక వుంది. 55 సంవత్సరాల తరువాత వారిని రిటైర్ అవమంటున్నాం. పానెల్ ఆఫ్ హెడ్‌మాస్టర్స్ కొంత వరకు అడ్డు రావచ్చును. అయినప్పటికి నేను మనవి జేసేది — వారిని మనం సూపరాన్యుయేషన్ చేసే సమయములో రిటైర్ అయే టైము పెంచమని వారు కోరతారు. పది సంవత్సరాల సమయములోనైనా హెడ్‌మాస్టర్స్ అవడానికి సరిపోదు. అందులో మనకున్న టీచర్సు స్వరాజ్య సంపాదనకు ముందునుండీ వున్నవారు, వారికి బ్రిటిష్ హిస్టరీగాని, ఇండియన్ హిస్టరీగాని బాగా తెలుసు. సిలబస్ వారికి బాగా తెలుసు. ఇప్పుడు మనం విద్యావిధానములో అనేక మార్పులు తేవలయుననుకుంటున్నాం. ఇందుకు వారి అనుభవం మనకు తోడ్పడ వచ్చును. స్కూలు అసిస్టెంట్సు, బి. ఇడి. టీచర్సు, హెడ్‌మాస్టర్స్ విషయంలో కూడ యిది పాటిస్తే బాగుంటుందని నేను మనవిజేస్తున్నాను. ఇంకా చాలా విషయాలు చెప్పవలయుననుకున్నాను గాని, సమయం తక్కువగా వుండడంవలన అధ్యక్షులకు ధన్యవాదాలు అర్పిస్తూ యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

श्री नागनाथ राव (जुक्कल) :— आदरणीय अध्यक्ष महोदय। आज पूज्य शिक्षण मंत्रीजी ने जो शिक्षण बजेट सभा के सामने पेश किया है मैं उसका अनुमोदन करता हूं। और इस सीमित समय में अपने कुछ विचार प्रकट करने को कोशिश करूंगा।

यह विचार करने को बात है कि हम कालेजेस और हाईस्कूल्स पर तो अधिक ध्यान देते हैं लेकिन प्रैमरी एजूकेशन जो हमारे शिक्षा का फाऊंडेशन है उस पर कोसी ध्यान

नहीं देते। इसका परिणाम यह हो रहा है कि हमारे पूर्व की शिक्षा में और आज की शिक्षा में काफी अन्तर होगया है। इसका कारण यह है कि हमारे प्रमरी स्कुल्स के अध्यापकों का स्केल बहुत ही कम है। मैं यह बात अपने अनुभव से कह रहा हूं। महाराष्ट्र और करनाटक के टीचर्स का स्केल देखने के बाद जब हम आंध्र के टीचर्स का स्केल देखते है तो पता चलता है कि यहां के टीचर्स का स्केल बहुत ही कम है। इस पगार में अध्यापक को पेट भर खाना और तन भर कपडा नहीं प्राप्त हो सकता उसकी आर्थिक परिस्थिति ठीक नहीं रहती सुबह से शामतक स्कूल में पढाने के बाद जब वह अपने घर पहुंचता है तो उसको पेट भर खाना नहीं मिलता उसको अपना पेट भरने के लिये परेशान होना पडता है। प्रेमरी एजूकेशन जो हमारे देश की उन्नती की नीव है वही इसके कारण खराब हो रही है। और हम आगे के लिये अच्छे विद्यार्थी नहीं बना सकते। मैं माननीय मंत्रीजी से प्रार्थना करूंगा कि वे प्रैमरी स्कूल्स के टीचर्स के स्केल में काफी इजाफा करें। तब ही हमारे अध्यापकों की परिस्थिति ठीक हो सकती है और विद्यार्थी भी अच्छे से अच्छे बन सकते हैं।

दूसरी बात यह है कि मेरा मदनूर ताल्लुका बहुत ही बेकवर्ड है। यह महाराष्ट्र से आया हुआ भाग है। इसमें एक हाईस्कूल है और एक हाईस्कूल बन रहा है। एक स्कूल ९ वीं क्लास तक है। वहां यही तीन बडे स्कूल हैं। मैं सरकार पर कोई आक्षेप नहीं कर रहा हूं लेकिन यह बात सरकार की दृष्टि में लाना चाहता हूं कि वहां टीचर्स का बराबर प्रबन्ध नहीं है। अभी मैं ने सुना है कि वहां दो टीचर्स ट्रान्सफर होकर जा रहे हैं लेकिन मैं समझता हूं कि इनमें से एक साहब तो रूखसत लेकर वापस चले गये और दूसरे साहब जा रहे हैं। सरकार को जो कठनाई है मैं उसको महसूस करता हूं लेकिन यह जरूर कहूंगा कि इस इलाके की जरूरतों को पूरा करना जरूरी है क्योंकि यह महाराष्ट्र से आया हुआ इलाका है। वहां के लोगों को संतुष्ट रखना सरकार का कर्तव्य है क्योंकि उन लोगों में यह भावना न पैदा हो कि हम लोग आंध्र प्रदेश में आ जाने के कारण हमको यह तकलीफ हो रही है। इस लिये सरकार को उनकी खुशहाली की ओर विशेष ध्यान देना चाहिये।

मुझे अपने विचार प्रकट करने का जो अवसर दिया गया है उसके लिये अध्यक्ष महोदय का आभार मानते हुअे मैं अपनी जगह लेता हूं।

شری صلاح الدین اویسی (پتھر گٹی) : مسٹر اسپیکر سر - تعلیم کے تعلق سے آج جو ڈیمانڈ پیش کیا گیا ہے اس کے دیکھنے کے بعد معلوم یہ ہوتا ہے کہ تعلیم کا مسئلہ جو ایک بنیادی مسئلہ ہے جس مسئلہ کے حل پر قوموں کی ترقی و عروج کا انحصار ہے اوس کو کس ڈھنگ سے حل کرنے کی کوشش کی جا رہی ہے۔ جہاں تک نظر پڑتی ہے ہماری تعلیمی حالت ایسی ہے اور خاص طور پر شہر حیدر آباد کی تعلیمی ترقی پر نظر ڈالنے کے بعد کہنا پڑتا ہے کہ اس طرف کما حقہ توجہ نہیں کی جا رہی ہے۔ ایک طرف تو اشیاء مایحتاج کی قیمتوں میں اضافہ ہو گیا ہے اور دوسری طرف

ہم دیکھتے ہیں کہ حکومت کی پالیسی یہ ہے کہ کسی نہ کسی طرح پچھلے نقوش کو مٹائے ۔ خوشحالی کے جس قدر نقوش تھے ، مٹائے گئے ۔ آپ دیکھ رہے ہیں کہ جاگیردار اور نظام کے زمانے کے نقوش کو تو مٹایا گیا لیکن آج بھی وہی چیزیں بر قرار ہیں مثلاً جاگیردار کالج کا نام تو ختم کیا گیا لیکن مدرسہ عالیہ جو موجود ہے اس میں فیسوں کا اس قدر اضافہ ہے کہ ان کی ادائی عوام کے بس سے خارج ہے ۔ وہاں اے ۔ کلاس اور فرسٹ گریڈ کے اساتذہ ہیں ۔ وہاں کے تعلیمی اخراجات عوام کے لئے نا قابل برداشت ہیں جو لڑکے مدرسوں میں داخل ہوتے ہیں وہاں کے نصابی کتب اتنے زیادہ ہیں اور ان کی قیمتیں اتنی گراں ہیں کہ ان کا بار برداشت کرنا غریبوں کے لئے مشکل ہے ۔ نہ صرف یہ بلکہ ہر سال نصاب میں تبدیلی کی جاتی ہے ۔ جس کی وجہ سے غریب طلباء جو پورانی کتابیں خرید کر اپنا کام چلا سکتے تھے ، تبدیل کورس کی وجہ سے پرانی کتابیں نہیں خرید سکتے مجبوراً نئی کتابیں خریدنی پڑتی ہیں جو غریبوں کے لئے مشکل ہے نیز ہر سال کتابوں کے اسباق میں بھی تبدیلیاں کی جاتی ہیں ۔

دوسری چیز جو ہمارے سامنے آتی ہے ، وہ اردو کے تعلق سے ہے ۔ شہر حیدر آباد میں اردو کے کئی مدارس ہیں ۔ اقلیتوں کے تعلق سے بڑی بڑی باتیں کہی جاتی ہیں لیکن عمل کے تعلق سے دیکھا جائے تو یہ ہے کہ کلثوم پورہ اور گوشہ محل کے اسکولوں سے اردو ذریعہ تعلیم کی کلاسوں کو برخاست کیا گیا ہے ۔ حکومت اپنی اس پالیسی کا اظہار کرتی ہے کہ جہاں ۱۰ یا ۱۰ سے زائد طلباء علاقائی زبان میں تعلیم حاصل کرنا چاہیں گے ان کو اس کا موقع دیا جائیگا اور ان کے لئے اردو کی کلاسیں قائم کی جائیں گی ۔ ہوتا یہ ہے کہ بوقت واحد تو ۱۰ طالب علم جمع نہیں ہوجاتے بلکہ پانچ طلباء آتے ہیں اور پھر پانچ آتے ہیں پھر پانچ آتے ہیں اس طرح ۱۰ طلباء کی تعداد مکمل ہو سکتی ہے ۔ ظاہر ہے کہ بوقت واحد ۱۰ طلباء کس طرح جمع ہو سکتے ہیں ۔ نتیجہ یہ ہے کہ پندرہ سے کم تعداد داخلے کے لئے آتی ہے تو ان کو مسترد کردیا جاتا ہے ۔ اردو کلاسوں اور اردو ذریعہ تعلیم کے تعلق سے یہ سلوک کیا جا رہا ہے ۔ اس طرح فیسوں کا الٹ پھیر ہے ۔ جب کبھی اردو کا سوال آتا ہے تو اردو کے تعلق سے بڑی بڑی تقریریں کی جاتی ہیں اور اخبارات میں بڑے بڑے تائیدی مضامین ہمارے سامنے آتے ہیں لیکن عملاً ہم دیکھتے ہیں ساری کارروائیاں انگریزی یا تلنگی میں تو کی جاتی ہیں لیکن بد قسمتی سے نہیں کی جاتی ہیں تو اردو میں — خود اسمبلی کی کارروائیوں کے تعلق سے ہم دیکھتے ہیں کہ تقریباً سارے کاغذات انگریزی اور تلنگی میں آتے ہیں اردو میں نہیں آتے حالانکہ اردو کو علاقائی زبان قرار دیا گیا ہے ۔

تیسری طرف ہم دیکھتے ہیں کہ طلباء کو جو امداد دی جاتی ہے اس میں اضافہ نہیں کیا گیا - غور کیا جائے تو معلوم ہوگا کہ جو امداد طلباء کو دی جاتی ہے اس میں کوئی اضافہ نہیں ہوا -

عثمانیہ یونیورسٹی میں پہلے امتحانات کے جوابات اردو میں دینے کی اجازت تھی - لیکن اب اس سہولت کو ختم کردیا گیا ہے - عثمانیہ یونیورسٹی سے مربوط ایک ایسا دارالترجمہ تھا جو ساری دنیا میں اپنے آپ کو روشناس کراچکا تھا لیکن وہ بھی آج کسمپرسی کے عالم میں ہے اور زبان حال سے ماضی کی المناک داستان سنا رہا ہے -

نصابی کتابوں میں ایسے اسباق شامل کئے گئے ہیں جن سے اقلیت کے جذبات مجروح ہوتے ہیں - چنانچہ اس بارے میں اقلیتوں کی جانب سے احتجاجی قراردادیں پیش کی گئیں - بعض کتابوں میں پیغمبر اسلام کی تصویر شائع کی گئی جس پر احتجاج کے بعد حکومت نے امتناع عائد کیا - لیکن یہ سلسلہ کب تک جاری رہے گا - کب تک احتجاج کیا جاتا رہے اور کب تک امتناع عائد کئے جاتے رہینگے کہا جاتا ہے کہ یہ ایک غیر مذہبی حکومت ہے لیکن کورس کی کتابوں اور ان کے اسباق میں دیکھیں تو معلوم ہوگا کہ وہاں کیا ہو رہا ہے - مطلب یہ ہے کہ ہم اس طرح کرنا چاہتے ہیں - اس طرح نہیں تو اور طریقہ سے کرسکتے ہیں - لیکن میں کہونگا کہ اس قسم کے طرز عمل جمہوریت کے منافی ہیں - نتیجتاً اخلاقی حالات بگڑ رہے ہیں لوگوں کے کردار پر اثر پڑ رہا ہے - اب ان خرابیوں کو ملک نے محسوس کرلیا ہے - ایسی صورت میں طلباء کی اخلاقی حالت کو درست کرنے کے لئے ضرورت اس امر کی ہے کہ انہیں مذہبی تعلیم سے روشناس کرایا جائے اور ہر مذہب کے پیرو کو اس کی مذہبی تعلیم دی جائے اس طرح مذہبی تعلیم کو ہمارے یہاں پھر رائج کیا جائے جبکہ اکثر حکومتیں آج اس نہج پر سوچ رہی ہیں کہ تعلیم کے ایسے طریقے اختیار کئے جائیں جن سے طلباء کے اخلاق و کردار اچھے ہوں - چونکہ وقت ختم ہوگیا ہے (The bell was rang) اس لئے شکریہ کے ساتھ میں اپنی تقریر ختم کرتا ہوں -

శ్రీ ఎస్. జగన్నాథం:—(నరసన్నపేట):—అధ్యక్షా ఎడ్యుకేషన్ డిమాండుకు మొత్తం బడ్జెటుతో యించుమించు 1/5 వంతుమాత్రమే ఖర్చు పెట్టడం జరుగుతోంది. మొదటి ప్లాను కాలంలో 2 కోట్ల రూపాయలు చిల్లర ఖర్చు పెడితే రెండవ ప్లాను కాలంలో సంవత్సరానికి 10 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. మూడవ ప్లానులో మొదటి ప్లాను కంటె యించుమించు పది రెట్లు పెరిగినట్లు కనబడుతోంది. Quantitative గా అంత డబ్బు ఖర్చు పెట్టడం జరిగితే జరిగి ఉండవచ్చు కాని qualitative గా మాత్రం పదిరెట్లు

